




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:06 సంచిక :27 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 06 - అక్టోంబర్ - 2025


## మోదీ, రేవంత్.. 'బడే భాయ్, చోటా భాయ్'



- తెలంగాణను మోసం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శ
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి చూపారని ఆరోపణ
- తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని స్పష్టం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ 'బడే భాయ్, చోటా భాయ్' అని, తెలంగాణ ప్రజలను మోసం చేయడంలో వారిద్దరిదీ ఒకే తీరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకరిది మోసపు చరిత్ర అయితే, మరొకరిది మిగతా..2లో

## బీసీ రిజర్వేషన్ల జీవోపై నేడు సుప్రీంకోర్టులో విచారణ



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై రేపు సుప్రీంకోర్టులో విచారణ.

సుప్రీంకోర్టు విచారణకు ముందు, రిజర్వేషన్లను కాపాడుకునేందుకు లీగల్ వ్యూహంపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రులతో కీలక చర్చలు జరిపారు.

రాష్ట్రంలో తాజా బీసీ రిజర్వేషన్ల పరిస్థితులను మంత్రులు, పీసీసీ చీఫ్ ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించారు.

కోర్టు నిర్ణయం ఎలా ఉంటుందనే విషయంపై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో విచారణ.. సీఎంతో మంత్రులు కీలక భేటీ

: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో ఏం జరగబోతున్నదనే ఉత్కంఠ నెలకొంది. ఈ పిటిషన్ రేపు సుప్రీంకోర్టులో విచారణకు రాబోతున్న వేళ మిగతా..2లో

# జూబ్లీహిల్స్ రచ్చ..

# బీసీలకా? అజాహరుద్దీన్‌కా?

## ఎమ్మెల్సీ చిక్కుల వేళ కాంగ్రెస్ టికెట్ ఫైట్ ఢిల్లీకి చేరిక

- గత అభ్యర్థి అజాహరుద్దీన్ ఎమ్మెల్సీ పదవిపై ఉన్న చిక్కులతో, తిరిగి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో ఉండాలని ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నారు.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ అభ్యర్థికి అవకాశం ఇచ్చి, అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీగా పంపాలని మొదట భావించారు.
- బీఆర్ఎస్, బీజేపీలు తమ అభ్యర్థులను ప్రకటించడం, మైనంపల్లి హనుమంతరావు కొత్తగా రేసులోకి రావడంతో ఢిల్లీ హైకమాండ్‌పై ఒత్తిడి పెరిగింది.
- ఎమ్మెల్సీ సమస్యల నేపథ్యంలో, అజాహరుద్దీన్ మద్దతుదారుల ఒత్తిడి కారణంగా అభ్యర్థిపై తుది నిర్ణయం కోసం పార్టీలో ఉత్కంఠ నెలకొంది.

2లో



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కొత్త ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను తమ అభ్యర్థిగా బీఆర్ఎస్ ప్రకటించింది. అటు బీజేపీ అభ్యర్థి ఖరారు కోసం కమిటీ ఏర్పాటు చేసింది. ప్రముఖ సినీ నటి బీజేపీ నుంచి బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. ఈ సమయంలోనే మిగతా..2లో

## బీహార్ నుంచే అన్నీ మొదలు నవంబర్ 22లోగా ఎన్నికల ముగింపు

### : ఈవీఎం బ్యాలెట్‌పై రంగుల ఫొటోలు, పటిష్ట నిఘా

- ఈవీఎం బ్యాలెట్‌పై అభ్యర్థుల ఫొటోలు ఇకపై రంగుల్లో ఉంటాయి. అలాగే, సీరియల్ నంబర్ ఫాంట్ పెద్దదిగా మారుతుంది. ఈ మార్పులు మొదట బీహార్ నుంచే అమలు చేస్తారు.
- ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుంది. ఓటర్ల సంఖ్య 1,200 మించకుండా చూస్తారు.
- ఓటర్లు మొబైల్ ఫోన్‌లను బూత్ బయటే ఉంచాలి. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పై కఠినమైన నిఘా ఉంచుతారు.
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ నవంబర్ 22 లోగా పూర్తి చేయబడుతుంది.
- బీహార్ నుంచే అన్నీ మొదలు- 22లోగా అంతా ముగిస్తాం: సీఈసీ కీలక ప్రకటన



2లో

ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది.. బీహార్. నవంబర్/డిసెంబర్ లో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన కసరత్తును కొనసాగిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. ఇప్పటికే ఓటర్ల తుది జాబితాను కూడా విడుదల చేసింది.

## డిజిటల్ ప్రపంచంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనార్



డిజిటల్ ప్రపంచం ఓ మాయాజాలం... ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ, అంతే స్థాయిలో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి... ముఖ్యంగా మహిళలు ఆన్‌లైన్ వేదికలపై వ్యక్తిగత ఫోటోలు, సున్నితమైన సమాచారాన్ని పంచుకునే విషయం లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర నూతన మిగతా..2లో

## ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా చంద్రబాబు గారూ?: జగన్

టీడీపీ పాలనలో కల్తీ మద్యం ఏరులై పారుతోందన్న జగన్

అన్నమయ్య జిల్లా ఘటనతో టీడీపీ నేతల దందా బట్టబయలైందని వ్యాఖ్యలు

ప్రభుత్వ మద్యం దుకాణాలు తీసేసి సిండికేట్లకు అప్పగించారని ఆరోపణ


ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని ఆరోపణ

ములకలచెరువు కేసులో అసలు సూత్రధారులను కాపాడుతున్నారని విమర్శ



ఆంధ్రప్రదేశ్‌లో అధికార టీడీపీ నేతృత్వంలో వ్యవస్థీ కృతంగా నకిలీ మద్యం దందా జరుగుతోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యం సిండికేట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని, ప్రభుత్వ ఖజానాకు భారీగా మిగతా..2లో

## ఖలిస్థానీ ఉగ్రవాదంపై కెనడా ఉక్కుపాదం.. తొలిసారి నిజాలు ఒప్పుకున్న ప్రభుత్వం!



తమ దేశంలో ఖలిస్థానీ సంస్థలకు నిధులు అందుతున్నాయని అంగీకరించిన కెనడా

సేవా సంస్థల నుంచి ఉగ్ర కార్యకలాపాలకు నిధుల మళ్లింపు

ఖలిస్థానీ ఉగ్రవాదాన్ని హమాస్, హెజ్‌బొల్లాలతో పోల్చిన కెనడా నివేదిక

ఖలిస్థానీ వేర్పాటువాద సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయన్న వాస్తవాన్ని కెనడా ప్రభుత్వం తొలిసారి అధికారికంగా అంగీకరించింది. ఈ మేరకు దేశంలోని మనీలాండరింగ్, ఉగ్రవాద ఫండింగ్‌పై విడుదల చేసిన ఒక కీలక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంది.

## చలాన్ల విషయంలో కఠినంగా మారనున్న రూల్స్.. నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు




కేంద్ర రవాణా శాఖ ముసాయిదా ప్రకటన విడుదల

చలాన్లు కట్టకుండా వదిలేస్తే లైసెన్స్ రద్దవుతుంది జాగ్రత్త

45 రోజులు దాటితే వెహికల్ సీజ్

ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనం నడుపుతున్నారా.. మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్ పడినా పట్టించుకోవడంలేదా.. అయితే, మీరు అప్రమత్తం కావాల్సిన సమయం వచ్చేసింది. పెండింగ్ చలాన్లు ఎన్ని ఉన్నా పోలీసులు ఆపినప్పుడు కడదాంలే అనుకుంటే ఇకపై కుదరదు.

# తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధికి సీఎం చంద్రబాబు సమీక్ష

### : శబరిమల నమూనా అధ్యయనం చేయాలని పవన్ కల్యాణ్ కీలక ప్రతిపాదన

- తిరుమల తరహాలో శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల ఆలయ సౌకర్యాలను అధ్యయనం చేయాలని ప్రతిపాదించారు.
- ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు దేవాదాయ, అటవీ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
- ఆలయాన్ని తిరుమల మాదిరిగా అభివృద్ధి చేసేందుకు త్వరలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.



2లో

రాష్ట్రంలో అత్యంత ప్రాచుర్యం పొందిన పుణ్యక్షేత్రాలలో తిరుమల తర్వాత శ్రీశైలం మల్లికార్జున స్వామి క్షేత్రం నిలుస్తుంది. శ్రీవారి దర్శనం మాదిరిగానే, మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా మిగతా..2లో

## తెలుగు రాష్ట్రాలకు మరో మూడు రోజులు భారీ వర్షాలు



హైదరాబాద్, ఉత్తరాంధ్ర జిల్లాలకు తాజా హెచ్చరిక, అరేబియా సముద్రంలో 'శక్తి' తుఫాన్ అలర్ట్

తెలుగు రాష్ట్రాల్లో (ఉత్తరాంధ్ర, తెలంగాణ) రానున్న మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.

నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి సహా పలు జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ అయింది.

అరేబియా సముద్రంలో 'శక్తి' తుఫాన్ కారణంగా తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి.

2లో

తెలుగు రాష్ట్రాలకు మళ్లీ భారీ వర్షాల పై అలర్ట్ జారీ అయింది. ఏపీలోని ఉత్తరాంధ్ర జిల్లాల్లో వరుసగా కురిసిన వర్షాలతో నదులు పొంగి ప్రవహించాయి. తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ లో ఈ రోజు భారీ వర్షం కురిసింది. రానున్న మూడు రోజుల్లోనూ

## పత్తి రైతులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్



- రాబోయే వారంలోపే సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తామన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సీసీఐ ప్రతినిధులు, మిల్లర్లతో ఈ నెల 6న మరోసారి సమావేశమవుతామని వెల్లడి
- రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించమన్న మంత్రి తుమ్మల

తెలంగాణ పత్తి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాబోయే వారంలోనే సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా పత్తి కొనుగోళ్లను ప్రారం భించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.

## ఖలిస్థానీ ఉగ్రవాదంపై కెనడా ఉక్కుపాదం..
## తొలిసారి నిజాలు ఒప్పుకున్న ప్రభుత్వం!

మొదటి పేజి తరువాయి

సేవా సంస్థల ముసుగులో జరుగుతున్న ఈ నిధుల మళ్లింపుపై కెనడా ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. కెనడా ఆర్థిక శాఖ ఇటీవల విడుదల చేసిన "అసెస్‌మెంట్ ఆఫ్ మనీలాండరింగ్, టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్ ఇన్ కెనడా 2025" నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ సిక్ యూత్ ఫెడరేషన్ వంటి ఖలిస్థానీ వేర్పాటువాద గ్రూపులతో పాటు హమాస్, హెజ్‌బొల్లా వంటి సంస్థలు కూడా కెనడాలోని వ్యక్తులు, సంస్థల నుంచి ఆర్థిక సహాయం పొందుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ఖలిస్థానీ ఉగ్రవాదం నుంచి పొంచి ఉన్న ముప్పును ఈ నివేదిక హమాస్, హెజ్‌బొల్లా వంటి సంస్థలతో పోల్చడం గమనార్హం. కెనడాలోని పలు నాన్-ప్రాఫిట్, ఛారిటబుల్ సంస్థలకు వస్తున్న విరాళాలను ఉగ్ర కార్యకలాపాలకు మళ్లిస్తున్నారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. దీనిపై అక్కడి ఓ స్థానిక రేడియో స్టేషన్ అధిపతి మణీందర్, ప్రధాని మార్క్ కార్నీతో పాటు పలువురు నాయకులకు గతంలోనే లేఖ రాసి ఫిర్యాదు చేశారు. సేవా సంస్థల ముసుగులో ఉగ్రవాద స్లీపర్ సెల్స్ పనిచేస్తున్నాయనే అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తూ, బబ్బర్ ఖల్సా ఉగ్రవాది తల్వీందర్ సింగ్ పర్మర్ కుమారుడు నురిందర్ సింగ్ పర్మర్ కేసును అధికారులు పరిశీలిస్తున్నారు. నురిందర్ ఒక నాన్-ప్రాఫిట్ సంస్థలో పనిచేస్తూ తన పూర్తి పేరును దాచిపెట్టినట్లు తేలింది. ఈ పరిణామాల నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఉగ్రవాద ఫండింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా భారత్‌తో భద్రతా సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇటీవలే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించడం ఈ దిశగా తీసుకున్న కీలక చర్యగా భావిస్తున్నారు. మొత్తంగా, ఖలిస్థానీ నెట్‌వర్క్‌కు ఆర్థిక మూలాలను దెబ్బతీయడంపై కెనడా ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టినట్లు స్పష్టమవుతోంది.

## చలాన్ల విషయంలో కఠినంగా
## మారనున్న రూల్స్.. నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు

మొదటి పేజి తరువాయి

చలాన్ పడిన 45 రోజుల్లోగా చెల్లించలేదంటే అంతే.. ఐదు చలాన్లకు మించి పెండింగ్ లో ఉంటే లైసెన్స్ రద్దయినట్లు మీ మొబైల్ కు మెసేజ్ వస్తుంది. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ కాకపోవచ్చు కూడా.. మీ వాహనాన్ని ట్రాఫిక్ సిబ్బంది సీజ్ చేసే అవకాశం ఉంది. పెండింగ్ చలాన్ల విషయంలో కేంద్రం కఠిన చర్యలను ప్రతిపాదిస్తూ సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.

కొత్త రూల్స్ ఇవే..

మోటారు వెహికిల్ యాక్టు కింద ఒక వాహనంపై 5 లేదా అంతకంటే ఎక్కువ చలాన్లు జారీ అయితే డ్రైవింగ్ లైసెన్సును సస్పెండ్ చేయొచ్చు. చలాన్ చెల్లించడానికి ప్రస్తుతం ఉన్న 90 రోజుల గడువు 45 రోజులకు తగ్గింపు. ఈ గడువు దాటితే సదరు వాహనాన్ని అమ్మడం కుదరదు. డ్రైవింగ్ లైసెన్సులో మార్పులకు కానీ రెన్యువల్ కు కానీ వీలుండదు.చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. వాహనం ఎవరు నడిపినా రూల్స్ అతిక్రమిస్తే వాహన యజమాని పేరుపైనే చలాన్ జారీ అవుతోంది. ఇకపై, వాహనం నడిపిన వ్యక్తిని బాధ్యుడిగా చేయనున్నారు.

## పత్తి రైతులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి

తన నివాసంలో పత్తి కొనుగోళ్ల అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి, ప్రస్తుతం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కావడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

సీసీఐ, మిల్లర్లతో సమావేశం - ఈ నెల 6న మరోసారి చర్చ

ఈ నెల 6వ తేదీన సీసీఐ సీఎండీ, కాటన్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో మరోసారి సమావేశమవుతానని మంత్రి వెల్లడించారు. జిన్నింగ్ మిల్లులు సీసీఐ టెండర్లలో పాల్గొనకపోవడం వల్ల కొనుగోళ్ల ప్రక్రియలో ఏర్పడిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామని తెలిపారు. సీసీఐ అధికారులు, మిల్లర్లతో సచివాలయంలో రెండు దఫాలు సమావేశం నిర్వహించినట్లు మంత్రి చెప్పారు.

"రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించం"

అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదన్నారు. ఈ నేపథ్యంలో అన్నదాతల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి హెచ్చరించారు. "రాబోయే వారం రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు.

గత సీజన్ విధానాలే కొనసాగింపు - సడలింపులపై చర్చ

గత సంవత్సరం అమలు చేసిన విధానాలను ఈ సీజన్‌లోనూ కొనసాగించాలని మిల్లర్లకు సూచించామని మంత్రి తెలిపారు. లింట్ శాతం, ఎల్-1 స్లాట్ బుకింగ్ ఏరియా మ్యాపింగ్ వంటి అంశాలపై అభ్యంతరాలు వచ్చినా, కొన్ని నిబంధనల్లో సడలింపులు ఇచ్చి, మిగతావన్నీ యథాతథంగా అమలు చేస్తామని సీసీఐ అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాలకు
## మరో మూడు రోజులు భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

రెండు తెలుగు రాష్ట్రాలకు భారీ వర్షాల పైన వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. అరేబియా సముద్రంలో శక్తి తుఫాను పై పలు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ అయ్యాయి. వాతావరణ శాఖ మరోసారి తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన చేసింది. ఉత్తరాంధ్ర జిల్లాలకు మరోసారి వాన గండం పొంచి ఉంది. తెలంగాణలో చాలా ప్రాంతాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచన ఉందని తెలిపింది. కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల భారీ వర్షం పడే అవకాశాలున్నాయని వివరించింది. ఇటీవల దంచికొట్టిన వర్షాలకు నగరం అతలాకుతలమైంది. పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోడ్లు చెరువులను తలపించాయి. తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కాగా, ఆదివారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ నగరం సహా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాలు వర్షాలకు రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. తుఫాన్? నేపథ్యంలో తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలను జారీ చేశారు.

## మోదీ, రేవంత్..
## 'బడే భాయ్, చోటా భాయ్'

మొదటి పేజి తరువాయి



ద్రోహపు చరిత్ర అని, ఈ రెండు పార్టీలు తెలంగాణ పాలిట శత్రువులని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, "కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు కృతజ్ఞత కూడా చూపలేదు. నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీ, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మాట ఏమైంది?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. రూ.350 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200కు, రూ.65 ఉన్న పెట్రోల్‌ను రూ.100కు పెంచింది బీజేపీ కాదా? అని నిలదీశారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించినట్లు డ్రామాలు ఆడి, ఎన్నికలు ముగియగానే మళ్లీ పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. "నమ్మి ఓటేసిన ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి నట్టేట ముంచుతున్నారు. కేసీఆర్ హయాంలో ఎన్నడూ లేనివిధంగా రైతులు నేడు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియాను సకాలంలో అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని దుయ్యబట్టారు. తెలంగాణ రైతులంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్నచూపని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా పరిషత్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలో తెలంగాణకు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ మాత్రమే శ్రీరామరక్ష అని ఆయన స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ రచ్చ.. బీసీలకా? అజాహరుద్దీన్‌కా?

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అభ్యర్థి ఖరారు పైన మంత్రుల కమిటీ ముగ్గురు పేర్లు సూచించింది. అయితే, ఢిల్లీలో మారుతున్న లెక్కల మేరకు అభ్యర్థి ఖరారు వేళ ఊహించని ట్విస్ట్ తెర మీదకు వచ్చింది. జూబ్లీహిల్స్ లో గెలుపు ఇప్పుడు కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఇతర పార్టీల కంటే ముందుగానే ఇక్కడ గెలుపు కోసం ముగ్గురు మంత్రులతో కమిటీ... పలువురు నేతలతో ప్రచారం కోసం ఏర్పాట్లు చేసారు. ఎంఐఎం సహకారం పైన అంతర్గతంగా సమీక్షలు చేస్తున్నారు. అందులో భాగంగా ఈ సీటు నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అజాహరుద్దీన్ తిరిగి పోటీ చేయాలని భావించారు. కాగా.. అజాహరుద్దీన్ ను ఎమ్మెల్సీగా పంపి.. ఇక్కడ నుంచి బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్ ఆలోచనగా తెలుస్తోంది. తాజాగా ముగ్గురు మంత్రులు సైతం నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, కార్పోరేటర్ సీఎన్ రెడ్డి పేర్లు సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. కాగా.. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఇప్పటికే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి.. సీటు కోసం ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ ముమ్మరం చేసారు. ఇక..అజారుద్దీన్ ఎమ్మెల్సీగా ఎంపిక చేయటంతో.. నవీన్ యాదవ్ కు టికెట్ ఖాయమన్న ప్రచారం జరిగింది. తన కొడుకు రాజ్యసభ సభ్యుడైతే ఏంటి.. తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని అంజన్ కుమార్ యాదవ్ చెబుతున్నారు.

ఈ మేరకు ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు సికింద్రాబాదు ఎంపీ అభ్యర్థిగా ప్రయత్నాలు చేసిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పూర్తిగా సీఎం రేవంత్ పైనే ఆశలు పెట్టుకున్నారు. మంత్రుల కమిటీ సైతం రామ్మోహన్ పేరును తమ జాబితాలో సిఫారసు చేసారు. కాగా.. ఇప్పుడు మైనంపల్లి హనుమంతరావు రేసులోకి వచ్చారు. దీంతో.. కాంగ్రెస్ నాయకత్వం అభ్యర్థి ఖరారు విషయంలో తర్జన భర్జన పడుతోంది. పార్టీ రాష్ట్ర నేతలు స్థానిక సంస్థలతో పాటుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పైన వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి పైన ఢిల్లీ కేంద్రంగా కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. ఎంఐఎం అధినేత అసద్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సైతం కాంగ్రెస్ కు అనుకూలం గా ఉన్నాయి. బీఆర్ఎస్ మాగంటి కుటుంబానికే సీటు ఇవ్వటం.. బీజేపీ నుంచి సినీ నటి జయసుధ పేరు రేసులోకి రావటంతో ఢిల్లీ కాంగ్రెస్ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు పార్టీ నేతల సమాచారం. ఇదే సమయంలో ఎమ్మెల్సీ పదవి పైన ఉన్న న్యాయపరమైన చిక్కులతో తాను మండలికి వెళ్లటం సాధ్యమేనా అనే సందేహంతో అజాహరుద్దీన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన మద్దతు దారులు సైతం జూబ్లీహిల్స్ నుంచే పోటీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో.. ఢిల్లీలో నేరుగా పార్టీ అధినాయకత్వం వద్ద అజాహరుద్దీన్ తిరిగి ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీంతో.. ఇప్పుడు కాంగ్రెస్ హైకమాండ్ అభ్యర్థి పైన తుది నిర్ణయం పార్టీలో ఉత్కంఠగా మారింది.

## బీహార్ నుంచే అన్నీ మొదలు నవంబర్ 22లోగా ఎన్నికల ముగింపు

మొదటి పేజి తరువాయి



ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో అధికారంలో ఉన్న జనతాదళ్ (యునైటెడ్)- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఓటర్లపై వరాల జల్లు కురిపిస్తోంది.ఈ పరిస్థితుల్లో అక్కడి ఏర్పాట్లను పూర్తి చేస్తోంది కేంద్ర ఎన్నికల కమిషన్. ఈ ఎన్నికల్లో ఈవీఎం బ్యాలెట్‌పై అభ్యర్థుల ఫోటోలు రంగుల్లో కనిపించనున్నాయి. ఈ మార్పును అమలు చేయనున్న మొదటి రాష్ట్రంగా బిహార్ నిలవబోతోంది. ఈ విషయాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం ఆయన బీహార్ లో పర్యటిస్తోన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పాట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఈవీఎం బ్యాలెట్లపై అభ్యర్థుల ఫోటోలు బ్లాక్ అండ్ వైట్ లో ఉండటం వల్ల వారిని గుర్తించడం ఓటర్లకు కష్టతరమౌతోందని, ఎన్నికల చిహ్నాలు స్పష్టంగా ఉన్నప్పటికీ, ఫోటోల విషయంలో ఈ సమస్య ఎదురవుతోందని అన్నారు. సీరియల్ నంబర్ కూడా పెద్దదిగా ఉండాలని సూచనలు వచ్చాయని, వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మార్పులు చేస్తోన్నామని పేర్కొన్నారు. ఇకపై దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా సీరియల్ నంబర్ ఫాంట్ పెద్దదిగా ఉంటుందని, అభ్యర్థుల ఫోటోలు రంగుల్లో ఉంటాయని అన్నారు. ఈ మార్పులు మొదట బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే అమలులోకి రానున్నాయని, ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. దీంతో పాటు ఏ పోలింగ్ స్టేషన్‌లోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండకూడదని నిర్ణయించుకున్నట్లు జ్ఞానేష్ కుమార్ వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులను గుర్తించడానికి ఐడీ కార్డులు ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. బూత్ స్థాయి సిబ్బందిని గుర్తించడానికి ఓటర్లకు ఈ ఐడీ కార్డులు ఉపయోగపడతాయని అన్నారు. మొబైల్ ఫోన్‌లను బూత్ బయటే జమ చేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియ బిహార్ అంతటా అమలవుతుందని వివరించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ తో కవర్ చేస్తామని జ్ఞానేష్ కుమార్ చెప్పారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 22లోగా పూర్తవుతాయని, ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ గడువులోగా పూర్తయిందని ప్రకటించారు. మొత్తం 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు ఎస్టీలు, 38 ఎస్సీలకు కేటాయించినట్లు వివరించారు. సోషల్ మీడియాపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని సీఈసీ చెప్పారు. దాదాపుగా అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పై తప్పుడు సమాచారం పోస్ట్ కాకుండా గట్టి పర్యవేక్షించాల్సి ఉందని, ఈ దిశగా కొన్ని చర్యలను తీసుకుంటామని వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్, జేడీ (యూ), ఆర్‌జేడీ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, సీపీఐ (ఎం), సీపీఐ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), బహుజన్ సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చలు జరిపామని అన్నారు.

## బీసీ రిజర్వేషన్ల జీవోపై
## నేడు సుప్రీంకోర్టులో విచారణ

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంత్రులు భేటీ కావడం ఆసక్తిగా మారింది. ఇవాళ రేవంత్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ పై చర్చించారు. తాజా పరిణామాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయాన్ని చర్చించారు. సీఎంతో భేటీ తర్వాత ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్?తో భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి భేటీ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, తాజా పరిస్థితులను మీనాక్షికి వివరించారు.

**వాట్ నెక్స్ట్?:**

బీసీ రిజర్వేషన్లను చాలెంజ్ చేస్తూ ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో ఓ పిటిషన్ విచారణలో ఉంది. తాజాగా సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలు కావడం హాట్ టాపిక్ గా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలును కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ఈ విషయంలో లీగల్?గా ఎలా ఫైట్ చేయాలి? కోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు వచ్చే అవకాశం ఉంది? వాటిని ఎలా అధిగమించాలి, ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా ఎలాంటి వాదనలు వినిపించాలి అనే విషయాలను అంశాలను ఇవాళ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు చర్చించినట్లు తెలుస్తోంది. ఒక వేళ రిజర్వేషన్ల అమలుకు కోర్టు నుంచి అనుమతి లభించకపోతే పార్టీ తరపున రిజర్వేషన్లు ఇచ్చేందుకు హస్తం పార్టీ రెడీగా ఉన్న నేపథ్యంలో రేపు సుప్రీంకోర్టు ఏం నిర్ణయం తీసుకోబోతున్నది అనేది సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

## తిరుమల తరహాలో శ్రీశైలం
## అభివృద్ధికి సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి



భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో, శ్రీశైలం ఆలయాన్ని తిరుమల తరహాలో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయాలనే అభిప్రాయం చాలా కాలంగా ఉంది. దీనిపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం, శ్రీశైలం క్షేత్రాన్ని అభివృద్ధి చేయడానికి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కార్యాచరణలో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో దేవాదాయ, అటవీ శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటు దేవాదాయ, అటవీ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల తరహాలోనే అన్ని వసతులతో అభివృద్ధి చేసేలా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనికి కొనసాగింపుగా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక ముఖ్యమైన ప్రతిపాదనను ప్రస్తావించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఉన్న పుణ్యక్షేత్రం కాబట్టి, శబరిమల వంటి అటవీ ప్రాంత దేవాలయాలలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఏర్పాట్లపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని, ఆ అనుభవాలను శ్రీశైలం అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలని ఆయన సూచించారు. ఈ నిర్ణయంతో, శ్రీశైలం క్షేత్రం రూపురేఖలు త్వరలో మారనున్నాయి.

## డిజిటల్ ప్రపంచంలో మహిళలు
## అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనార్

మొదటి పేజి తరువాయి

పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో పొంచి ఉన్న ముప్పు గురించి వివరిస్తూ, మహిళలు మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని ఆయన కీలక సూచనలు చేశారు. నగరంలో జరుగుతున్న జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జిటో) కనెక్ట్ 2025 కార్యక్రమంలో భాగంగా ఆయన మహిళా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఇటీవలే నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, ఈ వేదికగా మహిళల భద్రతకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఆదివారం తన 'ఎక్స్' ఖాతాలో ఈ విషయంపై ఆయన పోస్ట్ చేశారు. "చాలామంది మహిళలు తమ ప్రైవేట్ ఫోటోలను, వ్యక్తిగత విషయాలను ఆన్‌లైన్‌లో పంచుకుంటున్నారు. కానీ వాటిని దుండగులు సులభంగా దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. నకిలీ గుర్తింపులతో పరిచయం చేసుకొని, నమ్మించి మోసం చేసే వారి సంఖ్య పెరిగిపోతోంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోసపోయారని గ్రహించిన తర్వాత కూడా కొందరు వారితో సంభాషణలు కొనసాగిస్తున్నారని, ఇది మరింత ప్రమాదకరమని సజ్జనార్ స్పష్టం చేశారు. అలాంటి చర్యలు బ్లాక్‌మెయిలింగ్‌కు ఆస్కారం కల్పిస్తాయని తెలిపారు. "ఆన్‌లైన్‌లో ఎవరినైనా గుడ్డిగా నమ్మవద్దు. ఏదైనా సమాచారం పంచుకునే ముందు ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలి. డిజిటల్ ప్రపంచాన్ని అందరికీ సురక్షితంగా మార్చేందుకు మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో సజ్జనార్ మహిళల శక్తిసామర్థ్యాలను కొనియాడారు. హైదరాబాద్ పోలీస్ విభాగంలో తన బృందంలో దాదాపు 50 శాతం మంది మహిళా ఐపీఎస్ అధికారులే ఉండటం గర్వకారణంగా ఉందని అన్నారు. "వారు ఒకవైపు ఇంటి బాధ్యతలను, మరోవైపు కఠినమైన వృత్తిపరమైన విధులను ఎంతో అంకితభావం, క్రమశిక్షణతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. నేటి భారతదేశానికి మహిళలు ప్రతిఘటన, నాయకత్వం, ఆవిష్కరణలకు నిజమైన ప్రతీకలు. వారు మొత్తం ప్రపంచానికే స్ఫూర్తి, బలం" అని ఆయన ప్రశంసించారు. అక్టోబర్ 3న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించిన ఈ జిటో కనెక్ట్ 2025 ప్రదర్శన మూడు రోజుల పాటు సాగనుంది. ఇందులో 600కు పైగా స్టాళ్లు, ఆరు భారీ అరీనాలు ఏర్పాటు చేశారు. బిల్డ్ మార్ట్, బిజినెస్ బే, ప్రాపర్టీ పెవిలియన్ వంటి విభాగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బాబా రాందేవ్, కమలేశ్ పటేల్ (దాదాజీ), సినీ నటుడు బొమన్ ఇరానీ, క్రికెటర్ సూర్య కుమార్ యాదవ్, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ వంటి పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## ఇలా ప్రజల ఆరోగ్యంతో
## చెలగాటం న్యాయమేనా చంద్రబాబు గారూ?

మొదటి పేజి తరువాయి

గండి కొడుతున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టీడీపీ నేతలు నిర్వహిస్తున్న కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీ పట్టుబడటమే రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలకు నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలను ఒక వ్యూహం ప్రకారం రద్దు చేసి, ఆ స్థానంలో టీడీపీ నేతల సిండికేట్లకు అప్పగించారని ఆరోపించారు. "మద్యం దుకాణాలు, బెల్టు షాపులు, అక్రమ పర్మిట్ రూమ్‌లు అన్నీ టీడీపీ నేతలవే. వారే నకిలీ మద్యం తయారు చేసి, వారి దుకాణాల ద్వారా అమ్మి, అక్రమ సంపాదనను పంచుకుంటున్నారు" అని జగన్ విమర్శించారు. మద్యం అమ్మకాలపై కాగ్ నివేదికలను ప్రస్తావిస్తూ జగన్ గణాంకాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం అమ్మకాల ద్వారా రూ. 6,782.21 కోట్ల ఎక్సైజ్ ఆదాయం రాగా, 2025-26లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా అమ్మకాలు పెంచినా కేవలం రూ. 6,992.77 కోట్లు మాత్రమే వచ్చిందని తెలిపారు. ఇది కేవలం 3.10 శాతం పెరుగుదల మాత్రమేనని, సహజంగా రావాల్సిన 10 శాతం వృద్ధి కూడా లేకపోవడం వెనుక భారీ దోపిడీ దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయమంతా సిండికేట్ల రూపంలో టీడీపీ నేతల జేబుల్లోకి వెళుతోందని ఆయన పేర్కొన్నారు. ములకలచెరువు ఘటనలో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న జిల్లా స్థాయి టీడీపీ ఇన్‌ఛార్జిని కాపాడేందుకు, విదేశాల్లో ఉన్న వ్యక్తిపై నెపం నెట్టి కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలతోనే రాత్రికి రాత్రే కేసును మార్చేశారని, ఈ దందాకు ప్రభుత్వ పూర్తి సహకారం ఉందని ఆరోపించారు. సొంత ఆదాయం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం

# కూకట్పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ ప్రభంజనం ఆరంభం!



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వారం రోజుల క్రితం జరిగిన భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి అధిక ఓట్లతో విజయం సాధించారు. ఆయన ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి, కూకట్పల్లి ఎమ్మెల్యే అండదండలు కలిగిన భిక్షపతి పై ఘన విజయం సాధించడం ద్వారా స్థానిక రాజకీయాల్లో కొత్త ఊపు తెచ్చారు. గత నెల 28 వ తేదీన జరిగిన ఎన్నికల అనంతరం, శనివారం భరత్ నగర్ కాలనీలో జరిగిన అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి ప్రజలు చెడును వదిలి మంచి వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం గత పది సంవత్సరాలుగా చూడని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చూస్తుందని అన్నారు. రైతులు, కర్షకులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, విద్యార్థులు అందరికీ సామాజిక న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, పలు రంగాల ముఖ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తిరుమలగిరి శాస్త్రీ నగర్‌లో నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని ఆధ్వర్యంలో దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ అమ్మ దుర్గాదేవి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థిస్తున్నాను, సమాజంలో శాంతి, ఐక్యత నెలకొని అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పవిత్ర గ్రంథాల ప్రాశస్త్యాన్ని నేటి తరాలు తెలుసుకోవాలి

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పవిత్ర గ్రంథాల ప్రాశస్త్యాన్ని, మహనీయుల జీవిత చరిత్రలను నేటి తరాలు తెలుసుకోవడం అత్యంత అవసరమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. సీరత్–ఉన్–నబీ (మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర) పై బొల్లారం మసీదు కమిటీ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేయడానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి, భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అలాగే ఆయన విద్యార్థులకు భరోసా ఇస్తూ, ఉన్నత చదువులు కొనసాగించడానికి, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ఏ విధమైన సహాయం అవసరమైనా నేను ముందుంటానని చెప్పారు. మసీదు కమిటీ నిర్వహించిన ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమానికి శ్రీగణేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో కూడా ఇలాంటి విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు తాను ముందుండుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మసీదు కమిటీ సభ్యులు ఇక్బాల్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, సంకి రవీందర్, బద్రి యాదవ్, శేఖర్ ముదిరాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాను

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** దసరా పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి మహిళా సోదరీమణులు తుకారాం గేట్‌లోని ఎమ్మెల్యే శ్రీ గణేష్ నివాసాన్ని ఆదివారం మర్యాదపూర్వకంగా సందర్శించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ మహిళా సోదరీమణుల ఆత్మీయతకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను, భవిష్యత్తులో కూడా వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి అందరి మన్ననలు పొందుతానని అన్నారు. ఎమ్మెల్యేని కలిసిన మహిళలు ఆయన ప్రజాసేవా తత్పరతను ప్రశంసిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు.

# ప్రకృతి విపత్తు పై రాజకీయం చేయడం సిగ్గుచేటు

## హరీష్ రావు పర్యటనపట్ల షబ్బీర్ విమర్శ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలు ప్రకృతి వైపరీత్యంతో కకావికాలం చెందితే బాధిత కుటుంబాలను పరామర్శించడానికి మీకు నెలరోజుల తర్వాత తీరిందా, లేదా స్థానిక ఎన్నికల లబ్ధి కోసమా? బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో వర్షాలు వడగళ్ల వాన వల్ల ఎన్నోసార్లు పంట నష్టం జరిగినా ఏ ఒక్కసారి కూడా రైతులను ఆదుకోలేదు, అయినా ఇక్కడి ప్రజలపై ప్రేమతో రాలేదు స్థానిక ఎన్నికల్లో పరువు కాపాడుకోవడానికి హరీష్ రావు పర్యటిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హరీష్ రావు పర్యటన పై విమర్శించారు. ఆదివారం హరీష్ రావు బాధితులను పరామర్శించడానికి వచ్చిన సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో కకావికాలం చెందిన బాధిత కుటుంబ సమస్యలు నుండి తేరుకొని బాధితులను పరామర్శించడానికి నెల రోజులు పట్టిందని, ప్రజల నివాసాలు నీళ్లతో కొట్టుకు పోయి హహకారాలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎటుపోయారని ఆయన ప్రశ్నించారు. వర్షాల్లో ప్రమాదమని తెలిసి కూడా ముఖ్యమంత్రి హెలిపాడ్ లో ముంపు ప్రాంతాలు చూడడానికి వచ్చారని, అయితే వాతావరణం అనుకూలించక ప్రజలను పరామర్శించలేకపోయారు. తిరిగి రెండు రోజుల్లో వచ్చి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించి వారి కుటుంబాలకు తక్షణ సహాయం కింద 11 వేల రూపాయల చొప్పున చనిపోయిన వారి కుటుంబాలకు నాలుగు లక్షలు అందించారని ఆయన గుర్తు చేశారు. అంతేగాక నాలుగు గంటలలో రోడ్లను మరమ్మతు చేసి రాకపోకలను పునరుద్ధరించారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి అధికారులను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వారు ఇచ్చిన నివేదికను కేంద్రానికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి చేయాల్సిందంతా చేస్తున్నారని, అయితే కేంద్రం నుండి ఇప్పటివరకు ఏలాంటి సహాయం అందలేదని విమర్శించారు. అయినా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయే రోజులు వచ్చాయని, వారి హయాంలో దోపిడి తప్ప రైతులకు, ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు రుణమాఫీ చేయలేదు, రేషన్ కార్డులు ఇవ్వలేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 65 వేల ఉద్యోగాలు ఇచ్చాం పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తున్నాం హౌసింగ్ కార్పొరేషన్ ఎత్తివేసి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని పదేళ్లలో నియోజకవర్గానికి 100 బెడ్ రూమ్ లు ఇవ్వలేదు అదే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లను అందిస్తుంది తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రైతు భరోసా అందించాం ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయలు రైతు రుణ మాఫీ చేసాం పేదలకు సన్న బియ్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు



500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి ప్రజాపాలన అందిస్తున్నాం మీ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో మహిళ సంఘాలను పటిష్టం చేస్తున్నామని అన్నారు. మీది మాటల ప్రభుత్వం మాది చేతల ప్రభుత్వం బయట కేంద్రం పై మాట్లాడతారు. లోపటి నుండి బిజెపికి సహాయం అందిస్తుంటారు నిన్నటి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కూడా కేంద్రానికి సహాయపడ్డారు, వారి ప్రతి బిల్లుకు పరోక్షంగా ప్రత్యక్షంగా మద్దతు తెలిపారు. ప్రజలందరికీ ఈ విషయం తెలిసే మిమ్మల్ని ఓడించారు రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు అవుతుందని ఆయన అన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఆత్మీయ సమ్మేళనం







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కిషన్ గంజ్ లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. నేటి తరం ఆర్యవైశ్యులు ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీలకతీతంగా సంఘ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "మహిషాసుర రాక్షసుని అమ్మవారు సంహరించినందుకే దసరా పండుగను ధర్మం అధర్మంపై గెలుపు సూచికగా జరుపుకుంటాం. రాబోయే దసరా వరకు అందరిలోని దుర్గుణాలు తొలగిపోవాలని, సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్య వైశ్యులు ఏ రాజకీయ పార్టీలలో ఉన్నప్పటికీ ముఖ్య లక్ష్యం ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధి కావాలని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే, తెలంగాణ రాష్ట్రంలోనే నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ముందుండే సేవలు అందిస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తన "డిక్షనరీలో రెండే రెండు పదాలకు మాత్రమే స్థానం ఉందని %-% ఒకటి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, రెండోది ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం" అని తెలిపారు. ప్రభుత్వ సంబంధం లేకపోయినా, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఆర్యవైశ్య సంఘానికి అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా,



కోశాధికారి గాలి నాగరాజు గుప్తా, ప్రోగ్రాం కన్వీనర్లు వీరమల్లి రమేష్ గుప్తా, పబ్బరాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

# ఓల్డ్ బోయినపల్లి హాల్ పార్క్‌లో 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ పరిధిలోని హాల్ పార్క్‌లో 15 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ శాఖ ఏఈ ఆశతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం, పిల్లలకు ఆటపాటల వాతావరణం అందించడం నా లక్ష్యం అని తెలిపారు. హాల్ పార్క్‌లో చిన్నారుల కోసం కొత్త జూలాలు, ఆట ఎక్విప్మెంట్‌లు, పురుష%-%మహిళా బాత్‌రూమ్‌ల మరమ్మతులు, కొత్త సీసీ కెమెరాలు అమర్చడం వంటి పనులు త్వరలో పూర్తివుతాయిని అన్నారు. అదనంగా, బస్సు షెల్టర్‌లో లైట్లను అమర్చే పనులను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, మైపాల్ రెడ్డి, రాజేశ్వర్, రాంబాబు, బాబన్న, రాజ్ కుమార్, కాళిదాస్, కనకదాస్, షర్ఫుసోఫీ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లిలో నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయిన్‌పల్లిలో టింకు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రుల ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. తొమ్మిది రోజుల పాటు పూజలతో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతను దర్శించుకుని, అమ్మవారికి హారతి సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం కవిత మాట్లాడుతూ బోయిన్‌పల్లిలో టింకు గౌడ్ ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించిన ఈ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను, జంట నగరాల ప్రజలందరికీ అమ్మవారి ఆశీర్వాదాలు లభించాలని కోరుకుంటున్నానని అన్నారు. జాగృతి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, సమాజ అభివృద్ధి కోసం కృషి కొనసాగించాలని కవిత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కవితతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు.

# రూరల్ ఎమ్మెల్యేను పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఎన్‌డీసీసీ బ్యాంకు అధ్యక్షుడు రమేష్ రెడ్డి తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మృతిపట్ల వారు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మృతిపట్ల వారు సానుభూతి తెలియజేశారు. ఆదివారం నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో తాటి కిషన్ కు సన్మానం

## అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా

## చీకటిని పారద్రోలి వెలుగు ప్రసాదించేదే గురువు

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**అక్షర విజేత గజ్వేల్:** విద్యార్థుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించే గురువులను సన్మానించడం సంతోషకరమని అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ ఉపాధ్యాయులు, రచయిత అయిన తాటి కిషన్ ను ఘనంగా సన్మానించి సీతారాముల ఫోటో అందజేశారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవి, రచయిత, వాగ్గేయకారుడు శ్రీ తాటి కిషన్ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ 15కావ్యాలను రచించారు. ఈయన రచనలు సమాజంలో అన్ని కొనాలను స్పృశిస్తాయన్నారు. గత 35 సంవత్సరాలుగా రచనలు కొనసాగించడం అభినందనీయం అన్నారు. సమాజంలో దిగజారుతున్న మానవ బంధాల పట్ల ఎన్నో రచనలు ప్రపంచానికి అందించారన్నారు. మానవ అభివృద్ధి అంతా గురు పరంపరలో కొనసాగుతుందన్నారు.గురువు అనగా చీకటిని పారద్రోలి వెలుగును ప్రసాధించే వ్యక్తి అన్నారు. నేర్పితే గురుతత్త్వం, నేర్చుకుంటే శిష్యత్వం అన్నారు. ఈ పక్రియ జీవులలో కొనసాగు నిరంతర ప్రవాహం అన్నారు. గతము వర్థ మానానికి గురువు అన్నారు. నిజానికి మానవ పరిణామ వికాసమంత గురు పరంపరలో కొనసాగుతూ వస్తుందన్నారు.

# అమలులో లేని ఎన్నికల నిబంధనలు





ఎన్నికల నిబంధనలు పాటించని మంచాల మండల కార్యదర్శులు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలంలో ఎన్నికల కోడ్ కి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నట్లు మంచాల మండలంలోని వివిధ గ్రామాలలో కనిపిస్తున్న ఈ శిలాఫలకలే అధికారుల తీరుకి అద్దం పడుతున్నాయి. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ప్రభుత్వ ఎమ్మెల్యేలు పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శంకుస్థాపన చేసిన శిలాఫలకాలను కనిపించకుండా ఉంచాల్సి ఉండగా చాలా గ్రామాలలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా అలాగే వదిలేశారు. గ్రామాలలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీని మంచాల మండలంలో దాదాపు అన్ని గ్రామాలను పైపై చర్యలతో చేతులు దులిపేసుకున్నారని అర్థమవుతుంది. మండలంలోని మంచాల, చిత్తాపూర్, తాళ్లపల్లి గూడ, లింగంపల్లి, జాపాల, ఎల్లమ్మ తండ, బోడకొండ, సత్తి తండా, ఆంబోతు తండ, లోయపల్లి గ్రామాలలో అధికారులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. అధికారుల తీరు విడ్డూరంగా ఉందని ఓటర్లు అంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిబంధనలు పాటించేలా ఆదేశాలు జారీ చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మందుల ఈదయ్య సేవలు మరువలేనివి



ఏలూరి శ్రీనివాసరావు





**అక్షర విజేత ఖమ్మం:-** రామ్ లీలా ఫంక్షన్ హాల్ ఖమ్మం నందు బీసీ సంక్షేమ శాఖ మరియు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ మందుల ఈదయ్య ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవం టిహెచ్డబ్ల్యూఎస్ ఫోరం కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు టి జి ఈ జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ సంకల్పం బలంగా ఉంటే మనకు ఏది అడ్డు రాదు అని, ఏదైనా సాధించవచ్చు అని ఈదయ్య ను చూస్తే అర్థమవుతుందని, ఈదయ్య విద్యార్థి సంఘ నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, వార్డెన్ గా, డివిజనల్ అధికారిగా,విద్యార్థులకు విశేషమైన సేవలు అందించారని, ఉద్యోగ సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ, నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని, వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ గుడికందుల జ్యోతి మాట్లాడుతూ ఈదయ్య జిల్లా బిసి సంక్షేమ శాఖలో ఏ సమస్య వచ్చినా తన భుజస్కందాలపై వేసుకొని ఆ సమస్యను పరిష్కరించే వరకు నిద్రపోయేవారు కాదని, నాకు ప్రతి విషయంలో చేదోడు వాదోడుగా నిలిచారని, అలాంటి వ్యక్తి ఈరోజు పదవి విరమణ చేయటం బాధగా ఉంది అని చెప్పారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈదయ్య 35 సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో వేలాదిమంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దారని, ఉద్యోగ సంఘం కార్యకలాపాల్లో చాలా చురుకుగా పాల్గొనే వారిని, అలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని నేటితరం ఉద్యోగ సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని, ఉద్యోగ పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు. తదనంతరం ఈదయ్య దంపతులు ఒకరికొకరు పూలదండలు మార్చుకున్నారు, వచ్చిన అతిథులు వీరికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, టిజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, టీఎన్జీవోస్ ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి, రఘునాథ పాలెం అధ్యక్షులు వీరయ్య, టి పి టి ఎఫ్ విజయ్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి విజయ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు నరసయ్య, గ్రేసమ్మ, ఏవో చంద్రశేఖర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి వెంకటరమణ, మాజీ అధ్యక్షులు కోటి లింగయ్య,కంభం తిరుపతిరావు,సీతారాములు, జడ్. రాందాస్, సుదర్శన్, యాస వెంకటేశ్వర్లు, కుమార్, జయరాజు, జి వెంకటేశ్వర్లు, శంకర్రావు, సురేందర్, వెంకటరెడ్డి, సిహెచ్ లక్ష్మయ్య, జి బిక్షపతి, పరకాల అజయ్, పిచ్చి రెడ్డి, రాంబాబు క్రాంతి రణదేవ్ మట్టి గురుమూర్తి, నరేష్, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారులు, పూర్వ విద్యార్థులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్య పరచడంలో నిజామాబాద్ పోలీస్ కళా బృందం కృషి చేస్తోంది

## పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ సిబ్బంది ఒక కళాబృందంగా ఏర్పడి ప్రతీ పల్లెలో తీవ్రతరమైన సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, మహిళల రక్షణ, మూఢనమ్మకాల పై అవగాహన కల్పిస్తూ, ప్రజలను కొంత మంది స్వార్ధ పరులు వారి యొక్క బలహీనతను సొమ్ము చేసు కుంటునారన్న సమాచారం మేరకు ప్రజల మనస్సులో ఇంకా పటిష్ట%శీ%గా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపట్టిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ వ్యవస్థ ఒక పేరు" పోలీసు కళా బృందం " ఇందులో భాగంగా ప్రజల జీవితాలలో వెలుగు నింపుటకు స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టిందని, ఈ స్వచ్ఛంద పోలీసు వ్యవస్థ వీరు ప్రతీ పల్లె పల్లెలు తిరిగి రాత్రి అనక, పగలు అనక ప్రజలకు పాటల రూపంలో, అలాగే నాటక రూపాలలో పీడిత ప్రజలను చైతన్య పరుస్తూ వారి బయందోళనలను పారద్రోలివారి జీవితాలలో వెలుగు నింపడంతో నిజామాబాద్ పోలీస్ కళా బృందం సభ్యులు అహర్నిషలు కృషి చేస్తున్నారని పరుస్తోందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గల గ్రామాలకు పోలీస్ కళాబృందం వెళ్లి ప్రజలను చైతన్య పర్చడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. పోలీసు కళాబృందం కొత్త చట్టాలపై అవగాహణ, మార్చ్ నుండి సెప్టెంబర్ వరకు 117 అవగాహణ కార్యక్రమాలను నిర్వహించిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. పలెల్లల్లో, పట్టణాల్లో సాగుతున్న ఈ కార్యక్రమాల్లో కళా బృందం పాటల నాటకాల రూపంలో ప్రజలను అలరిస్తూనే, మోసపూరిత మానసిక దోపిడి నుంచి వారిని కాపాడే చక్కటి సందేశాన్నిస్తోందని అన్నారు. ఈ పోలీస్ కళాబృందం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సమాజంలో తప్పులు,నేరాలు జరుగకుండా ముందస్తుగా ప్రజలలో పాటలు, నాటకాల రూపంలో చైతన్యం కలిగించడం, ఇందులో ప్రధానంగా పోలీస్ కళాబృందం చైతన్య పరుస్తున్న అంశాలను తెలిపారు. కల్తీ కల్లు వద్దు జీవితం ముద్దు, కల్తీ కల్లువలన అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన: ముఖ్యంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మేటు పెట్టు కోకపోవడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం. అతి వేగంగా వెల్లడం, మద్యం సేవించి వాహానం నడపటం, రాంగ్ రూట్లో వెల్లడం,ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబందనలు ప్రతీ ఒక్కరు పాటించాలని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతీ ఒక్కరి ప్రధాన కర్తవ్యం, మహిళల రక్షణ కోసం ప్రస్తుతం కొత్త చట్టాలపై మహిళలకు అవగాహణ, వారి రక్షణే ప్రధాన ధ్యేయమని అన్నారు. మహిళలు ఏవైనా అసౌకర్యానికి గురైనప్పుడు షీ టీమ్ నెంబర్ 87126-59795 లేదా డయల్ 100 కు కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలని, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు సిఐఈఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేయించుకోవచ్చని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ సేవల కోసం డయల్ 100 ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల పై హెచ్చరిక సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండండి. ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం నేరం చట్టపరమైన శిక్షకు లోనవుతారని, యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు దారుల్లో వెల్లకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. ప్రతీ గ్రామంలో సి.సి కెమెరాల ఏర్పాటు వాటి సంరక్షణ, చైన్ స్నాచర్ల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు వాటిపై పాటలతో, నాటకాలతో, మాటలతో ప్రజలకు అర్ధం అయ్యే విధంగా అవగాహేణ కల్పించడం జరుగుతుంది. నిజామాబాద్ పోలీస్ కళా బృందం వారు మార్చ్ 2025 నుండి సెప్టెంబర్ 2025 వరకు 117 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కళా బృందానికి రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) శ్రీనివాస్ ఇంచార్జీగా ఉంటూ. ఎ.ఆర్.ఎస్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు శేఖర్, విక్రమ్, మహిళా హెూమ్ గార్డు సీత, అవుట్ సోర్స్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కళాబృందానికి అన్ని గ్రామాలలో ప్రదర్శన సమయంలో మంచి స్పందన వస్తుందని, ప్రజల లో చైతన్యం తీసుకొని రావడం మాత్రమే మా ప్రధాన కర్తవ్యం అని ప్రధానంగా సామాజిక అంశాలు, చట్టాలు, హక్కులపై చాలా మందికి అవగాహేన కల్పించడం జరిగిందని, నూతన పద్ధతులతో ప్రజలలోకి వెలుతున్నారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ కళాబృందం పర్యటనల వలన ప్రతీ గ్రామాలలో ఎంతో మార్పు రావడం జరుగుతుంది. ఆన్లైన్ మోసాల గురించి కూడా ప్రజలను చైతన్యం చేయడం జరిగింది. సైబర్ నేరగాండ్ల బారీన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సిపి తెలియచేశారు.

# జాతిని సంఘటితం చేసే కార్యం కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది

## ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జీ



**అక్షర విజేత: చిగురుమామిడి :** డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ ఆత్మ విశ్వాసంతో,దూరదృష్టితో ఆర్.ఎస్.ఎస్. అనే దారిదీపంతో మన జాతి ఆత్మను మేల్కొలిపి, జాతిని సంఘటిత (ఐక్యత) పరిచే శాశ్వత కార్యాన్ని ముందు ఉంచారని,1925 లో ప్రారంభించబడిన ఆర్.ఎస్.ఎస్ జాతి ఐక్యతే లక్ష్యంగా,సమాజ,దేశ సేవ కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తూ ముందు కొనసాగుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జీ అన్నారు.ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తిమ్మాపూర్ ఖండ ఆధ్వర్యంలో రామకృష్ణ కాలనీ పురవీధులగుండ పథ సంచాలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య వక్త గా హాజరైన భానుచందర్ జీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఆర్.ఎస్.ఎస్. హిందూ సమాజ సంఘటన కార్యానికి శ్రీకారం చుట్టిందన్నారు.ప్రతి రోజు ఒక గంట శాఖ కార్యం ద్వారా సమాజహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలలనుంచి తయారు కావాలని సంకల్పంతో ఆర్.ఎస్.ఎస్ ఇన్నేళ్లుగా పనిచేస్తుందన్నారు.దేశమంతట దేశహితం గురించే ఆలోచించే వ్యక్తులతో వ్యవస్థ నిర్మాణమైతే అదే ఈ దేశానికి శ్రీరామరక్ష అవుతుందని,అలాంటి పనే ఆర్ఎస్ఎస్ చేసిందన్నారు. ఆర్ఎస్ఎస్ ధృడమైన జాతీయ భావాల నిర్మాణం కారణంగా నేడు ఏళ్ల తరబడి ఉండిపోయిన కాశ్మీర్ సమస్య,రామ జన్మభూమి మందిర నిర్మాణ సమస్య,తీవ్రవాద సమస్యలు,దేశ వ్యతిరేఖ కార్యకలాపాలు ఇలా ఎన్నింటికో పరిష్కారం చూపబడిందన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచంలో అగ్రగామి దేశంగా చూడటమే ఆర్.ఎస్.ఎస్.లక్ష్యన్నారు . దీనినే ప్రతిరోజు పరమ్ వైభవన్ నేతు మేతత్ స్వరాష్ట్రమ్(సంస్కృతం లో రాష్ట్రము అంటే జాతి) అంటూ స్వయంసేవకులు శాఖల్లో జరిగే ప్రార్థన లో గుర్తు చేసుకుంటారని తెలిపారు.హిందూరాష్ట్ర పరమవైభవాన్ని సాధించటం సంఘలక్ష్యమన్నారు.ప్రతి మనిషి కూడు,గూడు,గుడ్డ,విద్య,ఆరోగ్యం,సంస్కారం కలిగి ఉండటం పరమ వైభవ స్థితి అని,ఈ క్రమంలో వ్యక్తిని వికసింపజేసే దిశలో సంఘం నిరంతరం ఆలోచిస్తుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ ఆర్మీ మాజీ సైనికులు శ్రీధర్ జీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సద్భావన ప్రముఖ్, కొండేటి బాలరాజ్, జిల్లా కార్యవహా గుత్తికొండ రాజశేఖర్,జిల్లా శరీరక్ ప్రముఖ్ కాముటం వినీత్, జిల్లా సేవా ప్రముక్ సంపత్, తెలంగాణ ప్రాంత సామజిక సమరసత సహ కార్యకరిని పుల్లూరి రామారావు, ఖండ కర్యవహ ఆవుల కుమార్,ఖండ కార్యకరిని,ఉపమండల ప్రముఖ్ లు, చిగురుమామిడి, గన్నేరువరం,తిమ్మాపూర్ మండలాల స్వయం సేవక్ లు పాల్గున్నారు



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరి

## రాజ్య సభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య.



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి కోలా జనార్దన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన అఖిలపక్ష అన్ని కులాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పంచాయతీ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీహరి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మల్కా కొమురయ్య, మధు, ఎంపీ వద్ది రాజు, మాజీ ఎంపీ వీ.హన్మంత్ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జైపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు శంబిపూర్ క్రిష్ణ పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు, ప్రజలు క్రిష్ణ కి శాలువా కప్పి సన్మానం చేసి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు ఆరోగ్యసమృద్ధి, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా ప్రతినిధులు, వివిధ కాలనీల సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పలు వివిధ కాలనీ సభ్యులు తదితరులు నాయకులు పాల్గొన్నారు

# చెట్టుకు ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం బైపాస్ రోడ్డు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని బైపాస్ రోడ్డు సమీపంలో గడ్డం గణేష్ (36)అనే యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గణేష్ నగరంలోని ఉస్మానియా ఆస్పత్రి ప్రైవేటు ఉద్యోగ పనిచేశాడు, స్వస్థలం మంచాల మండల కేంద్రం కాగా, తన సమీప బంధు ఇంట్లోనే ఉంటున్నాడు మృతుడు గత కొద్దికాలంగా అనారోగ్యానికి గురయ్యాడని అందువల్లనే ఆత్మహత్య చేసుకున్నాడు ఏమో అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# మానవత్వం చాటుకున్న సోదరులు దొరికిన బంగారు గొలుసును పోలీసులకు అప్పగింత



**అక్షర విజేత, దుండిగల్ :-** సామాజిక బాధ్యతతో మానవత్వం చాటుకున్న ఇద్దరు సోదరులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిమైసమ్మ వద్ద ఆదివారం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరే గడిలో నివసించే కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ సోదరులు సరదాగా గండిమైసమ్మ సమీపంలోని పిస్తా హౌస్ వద్ద చాయ్ తాగేందుకు వెళ్లారు. ఆ సమయంలో వారికి నేలపై పడివున్న రెండున్నర తులాల బంగారు గొలుసు దొరికింది.తక్షణమే వారు ఈ విషయాన్ని గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ కి తెలియజేశారు. అనంతరం సుధాకర్, నవీన్ కుమార్, అనిల్ కుమార్ కలిసి దొరికిన బంగారు గొలుసును దుండిగల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డికి అప్పగించారు.తదుపరి పోలీసులు గొలుసు పోగొట్టుకున్న వారిని పిలిపించి ఆ గొలుసును వారికి అందజేశారు. దొరికిన ఆభరణాన్ని స్వార్థం లేకుండా పోలీసులకు అప్పగించిన సోదరులను పోలీసు అధికారులు అభినందించారు.మానవత్వం మరియు నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన కుంటాల నవీన్ కుమార్, అనిల్ కుమార్ సోదరులు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు మానవ దృక్పథంతో దొరకిన సొమ్మును పోలీసులకు అప్పగించి మానవత్వం చాటుకున్న వారిని పోలీసులు అభినందించారు

# నిరుపేద కళా కారునికి చేయూతనిద్దాయి

## కన్నెగంటి వెంకటయ్య.



**అక్షర విజేత ఖమ్మం:-** పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు గోవింద్ పల్లిపాడు వద్ద జరిగిన యాక్సిడెంట్ లో అదృష్ట వశాత్తుప్రాణాపాయంతప్పింది.ఎడమ మోచేయి రెండు ముక్కలు గా విరిగి ఒక ముక్క లోపల గుచ్చుకుని తీవ్రంగారక్తస్రావమయ్యి అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఎవరో బాటసారి దయతలచి అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాడు. ప్రస్తుతం ఆరోగ్య పాతహాస్పటల్ లో శస్త్ర చికిత్స జరిగింది. తనకు తన గళమే జీవనాధారం కళనే నమ్ముకొనిబతుకునెళ్ళస్తున్నాడు.మంచానికి పరిమితమైన తల్లి నీ తనే చూసు కోవాలి.ఈ దుర్భర పరిస్థితి లో సహృదయుల నుండి ఆర్థిక సహాయం కోరుతున్నాడు. తోచినంత చేయూత నివ్వమని అభ్యర్థి స్తున్నాడు. నా వంతుగా చిరు సాయం చేశాను. మీరూ తనకు తోడ్పడతారని ఆశిస్తూ.మోదుగు గోవింద్ ఫోన్ పే నంబర్ 9398140994

# అనారోగ్యంతో చనిపోయిన వాడల మహేందర్ కు ఘన నివాళి

## సంతాపం తెలిపిన ప్రముఖ నాయకులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అనారోగ్యం కారణంతో వాడల మహేందర్ చనిపోయిన విషయం తెలుసుకొని పలువురు నాయకులు సంతాపం తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ రాందాస్ పల్లి లో కాంగ్రెస్ యువ నాయకులు వాడల రాజు సోదరుడు వాడల మహేందర్ (42) అనారోగ్య కారణంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఆదివారం ఉదయం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, రాందాస్ పల్లి మాజీ సర్పంచ్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ హనుమంతు సుదర్శన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం మ్యాడంపెల్లి గ్రామానికి చెందిన వూకంటి శ్రీపాల్ రెడ్డి(47) ఆదివారం వ్యవసాయ బావి యొక్క మోటర్ రిపేర్ చేస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి పక్కకే ఉన్న బావిలో పడి మరణించాడు. ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నా శ్రీపాల్ రెడ్డి ఆదివారం ఉదయం 9:30 గంటల సమయంలో గ్రామానికి చెందిన మిర్యాల అవంతి వ్యవసాయ బావి యొక్క మోటర్ రిపేర్ ఉన్నదని ఫోన్ చేసి తెలుపగా మోటార్ ను రిపేర్ చేయు క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి పక్కకే ఉన్న బావిలో పడి మరణించాడని,మృతుని భార్య వూకంటి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపాడు.

# పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం

## అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** చేతులకు అందే విధంగా వేలాడుతున్న విద్యుత్ తీగల తో ప్రమాదం పొంచి ఉందని దీనితో రైతులకు, గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వేలాడుతున్న విద్యుత్ తీగలను విద్యుత్ అధికారులు వెంటనే సరి చేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి, ఎల్లమ్మ తండ గ్రామాలలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతూ ఉన్నాయి. చేతికి తాకే విధంగా విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న స్పందించట్లేదని రైతులు వాపోతున్నారు. చాలా రోజులుగా స్తంభాలు ఒరిగిపోయి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని, ఇదే రోడ్డు కుండా నిత్యం అధికారులంతా ప్రయాణిస్తున్నారని చూసి చూడనట్లే నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా జరగకూడని ప్రమాదం జరిగితే పూడ్చలేని నష్టం వాటితోందని దానికి అధికారులే ప్రధాన బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.

# కృష్ణ నీటి వాటా కై వేలటూర్ గుందిమళ్ళ బ్యారేజ్ నిర్మించాలి

## ఎమ్మెల్సీ కోదండరాంకి మెమోరాండం.



**అక్షర విజేత, చిన్నంబావి :** రాష్ట్రంలో కృష్ణా నది నీటి వాట వినియోగానికై జోగులాంబ బ్యారేజ్ నిర్మించాలని బ్యారేజ్ సాధన సమితి నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాస్,తుమ్మల రవికుమార్, పెరుమాళ్ళ తిరుపతి, అయ్య స్వామి లు కోరారు. ఆదివారం హైదరాబాదులో ఎమ్మెల్సీ కోదండరామ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... కృష్ణ నీటి వాటా కోసం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ బోర్డుపై ఒత్తిడి తేవాలని కోదండరామ్ ను కోరారు. కాలేశ్వరం మాదిరిగా కృష్ణా నదిపై బ్యారేజీ లు నిర్మాణం చేపట్టి తెలంగాణ వాటాగా రావాల్సిన 763 టీఎంసీల వినియోగానికి నూతన బ్యారేజీలలో భాగంగా వెల్టూర్ గుందిమల్ల దగ్గర జోగులాంబ బ్యారేజ్ కం రోడ్ బ్రిడ్జి నిర్మించి వాటా మరియు వరద జలాలు 150 టిఎంసీల నీటిని వాడుకోవచ్చని, అలాగే రోడ్డు రవాణా వ్యవస్థతో అలంపూర్, కొల్లాపూర్ నియోజకవర్గాల అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలియజేశారూ.. ఇట్టి అంశంపై ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ గత మూడేళ్ల క్రితం అట్టి ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని, జోగులాంబ బ్యారేజ్ ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, ఊట్కూరు మాజీ సర్పంచ్ మధ్యల అయ్యస్వామి, బోరెల్లి శ్రీనివాస్, పెరుమాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సినర్జీ ఉత్పత్తులతో ఫామాయిల్ మంచి దిగుబడి

## ఫామాయిల్ రైతులకు సినర్జీ ఒక భరోసా

## భూమి, పంట, తెగుళ్లకు సినర్జీ ఒక పరిష్కారం

## సినర్జీ రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి



**అక్షర విజేత ఖమ్మం:** సినర్జీ ఉత్పత్తుల ద్వారా ఫామాయిల్ రైతులకు మంచి దిగుబడి వస్తోందని, గత 16 సంవత్సరాలుగా ఫామాయిల్ రైతులకు సినర్జీ ఆత్మ విశ్వాసంతో కూడిన ఆర్థిక భరోసా కల్పిస్తూ వస్తుందని సినర్జీ రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సదస్సు జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఫామాయిల్ రైతులు పాల్గొని "సీనర్జీ క్రాప్ ప్రొటెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్" వారి ద్వారా మంచి దిగుబడికి కావలసిన సూచనలు, సలహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి మాట్లాడుతూ... సినర్జీ గ్రూపు స్థాపించి 16 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. దాదాపు 150 రకాల మందులు రైతుకు ఉపయోగపడే విధంగా నాణ్యతకు ఏ మాత్రం తీసిపోకుండా సహకారం అందిస్తుందన్నారు. ఫామాయిల్ పంటకు పురుగు మందులు, తెగుళ్ల మందులు, కలుపు మందులు, సూక్ష్మ పోషక పదార్థాలు, స్థూల పోషక పదార్థాలు, నేలలో వేయుటకు కావలసిన వాటర్ సొల్యూషన్స్ తో పంటకు ఏ తెగులు వచ్చిన మందులు ఉన్నాయని, రైతులకు నమ్మకమైన సర్వీస్ అందిస్తామని తెలిపారు. భూమి ఆరోగ్యంగా ఉండాలంటే భూమిలోపల సూక్ష్మ జీవులు పుష్కలంగా ఉండాలని, అవి ఉండాలంటే సముద్రపు నాచుతో తయారైన సి వీడ్ గ్రాన్యూల్స్ సిన్ జైమ్ వాడాలని, వామ్ టెక్నాలజీతో తయారైన మనిగోల్డ్ వాడాలని తెలిపారు. అదేవిధంగా పంటలు ఆరోగ్యంగా ఉండాలంటే మైక్రో న్యూట్రిఎంట్ వాడే ఆవశ్యకత ఉందని ముఖ్యంగా ఎఫ్ 7, ఎఫ్6, ఎఫ్4 తప్పనిసరిగా పంట కీలక దశలలో వాడాలని నొక్కి చెప్పారు. సినర్జీ కంపెనీ రైతుల సంక్షేమం పరమావధిగా భావించి రైతు సదస్సులలో రైతులకు తెలియజేస్తున్నామని అన్నారు. సినర్జీ క్వాలిటీ కి ప్రాధాన్యతనిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినర్జీ డెవలప్మెంట్ మేనేజర్ కట్ట వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ ఏరియా మేనేజర్ అభిమల్ల నాగేశ్వరరావు, సేల్స్ ఆఫీసర్స్ ఎస్.కె నాగుల్ మీరా, జి. ప్రతాప్, టి. సంతోష్, డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన











**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటించారు. పాలేరు, ఖమ్మం, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కొర్ర రమేష్ నివాసంలో నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై దంపతులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్‌రావు ఫంక్షన్‌హాల్‌లో 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమారుని పంచెకట్టు వేడుక, అలాగే ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో కాంగ్రెస్ నాయకుడు భీమనాధుల అశోక్‌రెడ్డి కుమార్తె ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో కంభంపాటి సురేష్ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఇల్లూరులో ఇటీవల వివాహం చేసుకున్న కోట రామారావు కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. మర్లపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన యువకుడు లక్ష్మా రెడ్డి కుటుంబాన్ని మంత్రి పరామర్శించి సానుభూతిని తెలిపారు. వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి నిర్వహించిన చండీహోమంలో పాల్గొని పూజలు చేశారు. కుంచపర్తి గ్రామంలో కుక్కపల్లి రామకృష్ణ కుమారుడు, కోడలిని ఆశీర్వదించిన మంత్రి, శంభునిగూడెం గ్రామంలో అర్వపల్లి నరసింహారావు కుమారుని రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కార్పొరేటర్, మేయర్, కమిషనర్ దృష్టి సారించాలి







## మామిళ్ళగూడెం మెయిన్ కాల్వకు డ్రైనేజీ కట్టించాలి - వై విక్రమ్.

**అక్షర విజేత ఖమ్మం టౌన్:** ఖమ్మం మామిళ్ళగూడెం పోస్ట్ ఆఫీస్ వద్ద వున్న మెయిన్ కాల్వకు ఇరువైపులా వెంటనే డ్రైనేజీ పనులు నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పలు ప్రజా సమస్యలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ జడ్పీ సెంటర్ నుంచి వైరా రోడ్ మీదుగా మామిళ్ళగూడె పోస్ట్ ఆఫీస్ వద్ద వున్న ఈ మెయిన్ కాల్వ అతి ప్రధానమైనది అని, కానీ ముఖ్యమైన ఈ కాల్వకు ఇరువైపులా డ్రైనేజీ వాల్ లేకపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు ఈ ప్రాంతం జలమయం అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్య పెండింగ్ లో వుందని స్థానిక కార్పొరేటర్ సమస్యలు పరిష్కారం చేయడంలో శ్రద్ధ పెట్టడం లేదు అని ఆరోపించారు. మేయర్, కమిషనర్ కు స్థానిక ప్రజలు పలుసార్లు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే కమిషనర్, మేయర్ ఈ ప్రాంతాన్ని పరిశీలించి తగిన నిధులు కేటాయించి మెయిన్ కాల్వకు సైడ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోనే పాత బిల్డింగ్ లు నిరుపయోగంగా వుండటంతో అసాంఘిక కార్యకలాపాలు నడుస్తున్నాయి అని ఆరోపించారు. చీకటి పడితే మహిళలు ఈ ప్రాంతంలో ప్రయాణం చాలా కష్టంగా ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రజా సమస్యలపై స్థానిక కార్పొరేటర్, మేయర్, కమిషనర్ దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు భుక్యా ఉపేంద్ర, మచ్చా సూర్యం, జె వెంకన్న బాబు, పి వాసు, యాట రాజేష్, నాగేశ్వరరావు, హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, స్క్ షఫీ, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఆక్రమణదారుల ఆకలికి నూరేళ్లు నిండిన నేరెళ్ళ కాలువ !

## భూతద్దం పట్టి వెతికినా కానరాని రూ.15 కోట్ల విలువ గల నేరేళ్ల కాలువ

## 30 అడుగుల వెడల్పు

## కిలో మీటర్ పొడవునా

## 5 సర్వే నెంబర్లలోని 1.84 ఎకరాల కాల్వ భూమి కైంకర్యం !లి

## రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 164 లో 46 సెంట్లు,165 లో 18, 167 లో 48, 171లో 31, 172లో 41 సెంట్లు వెరసి 1.84 ఎకరాల నేరెళ్ల సాగునీటి కాల్వ భూమి ఆవిరి

## దశాబ్ద కాలంగా పూడికతీత పనులకునోచని నేరెళ్ల కాలువ

## పట్టించుకోని పాలకులు

## చోద్యం చూస్తున్న పాలనాధికారులు



**అక్షర విజేత :** పాయకరావుపేట, అనకాపల్లి జిల్లా పేట పట్టణంలో ఎన్నో ఏళ్లగా అన్నదాతలకు ఆసరాగా నిలుస్తూ ఎందరికో అన్నం పెట్టిన పట్టణ నడిబొడ్డున ఉన్న నేరెళ్ల సాగునీటి కాలువకు ఆక్రమణదారుల ఆకలికి నూరేళ్లు నిండిపోయాయి.కొందరి స్వార్థపరుల దాహానికి భూతద్దం పెట్టి వెతికినా కాలవ కానరాని పరిస్థితులు నెలకొన్నాయంటే పట్టణంలో దురాక్రమణ దారుల దురాగతాలు ఎలా ఉన్నాయో ఎవరైనా అర్థం చేసుకోవచ్చు.భూమి ఆనకట్ట నుంచి ఓ పాయగా విడి పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రక్కగా స్మశానం ఆవలి నుంచి పారుగును ఉన్న అరట్లకోట దగ్గర మంగవరం ముఠా చానల్ లో కలిసే జల ప్రవాహిని నేడు కబ్జాదారుల దాటికి తాళలేక ఈ కాలవ కాస్త కాలగర్భంలో కలిసిపోయిందని చెప్పక తప్పదు.ఇక్కడ గల భూమి ఆనకట్ట నుంచి ఒక పాయిగా విడి పట్టణంలోని నేరెళ్ల కాలువ ద్వారా పేట రెవెన్యూ గ్రామంలోని ఆయకట్టుకు ఒకప్పుడు సాగునీరు అందించే ఈ కాలువ పట్టణీకరణ కుంటి సాకుతో కొంతమంది స్వార్థపరులు అందినకాడకు దర్జాగా కబ్జాలకు పాల్పడ్డారన్న విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. 30 అడుగుల వెడల్పు గల ఈ కాల్వ నేడు భూతద్దం పట్టి వెతికినా కానరాని దుస్థితి నెలకొన్నదంటే ఇక్కడ కబ్జాదారుల దర్జా అంటే ఏమిటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు ! ఇంత జరుగుతున్నా సంబంధిత విభాగం అధికారుల అనాసక్త, పాలక పక్షం నేతలు ఆక్రమిత కాల్వపై కన్నెత్తి కూడా చూడలేదన్న నిందారోపణలు పట్టణ వాసుల నుంచి వినిపిస్తున్నాయి. ఇక పట్టణ నడిబొడ్డు నుంచి సాగే ఈ నేరేడు కాలువ కథా కమామిషు వివరాల్లోకి వెళితే,సుమారు 15 కోట్ల రూపాయల విలువ కాగల 5 సర్వే నెంబర్లలోని కిలో మీటర్ పొడవునా 1.84 ఎకరాల విస్తీర్ణం గల కాలవ భూమి ఆక్రమణ దారుల ఆకలికి ఆవిరై పోవడంతో ఏంచేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో పట్టణవాసులు గిలగిలా కొట్టుకుంటున్నారు. రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 164 లో 46 సెంట్లు,165 లో 18, 167 లో 48, 171లో 31, 172లో 41 సెంట్లు వెరసి 1.84 ఎకరాల నేరెళ్ల సాగునీటి కాల్వ పట్టణంలోని కొంతమంది స్వార్థపరులు దాహానికి బలైపోయినట్లుగా పట్టణ వాసుల కథనం బట్టి తెలుస్తోంది. కాలవ ఇరువైపులా దురాక్రమణలకు గురి కావడంతో పట్టణంలో వర్షం వస్తే నీరు వెళ్లే దారి లేక ముంపు పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్న వేదనను పట్టణవాసులు వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దం కాలంగా నేరెళ్ళ కాలువ పూడికతీత పనులకు నోచుకోక వ్యర్థాలతో నిండిన కాల్వ రాను రాను భూమి దరికి చేరడంతో ఈ కాల్వ భూమి ఆద్యంతం ఆక్రమణదారుల పరమైపోయిందన్న వేదనను వ్యక్తం చేస్తున్నారు.పేట రెవెన్యూ గ్రామంలో ఉన్న వ్యవసాయ భూములన్నీ పట్టణీకరణ పేరుతో గృహ సముదాయ నిర్మాణాలు జరిగి పోవడంతో కోట్ల విలువైన నీటిపారుదల శాఖకు చెందిన ఈ కాల్వ భూమిని స్వార్ధపరులు ఏనాడో చేజిక్కించుకోవడంతో వెతికినా కానరాని పరిస్థితి పరిణమించింది.ఈ సాగునీటి కాలువ చెంత ఈసరికే దురాక్రమణ దారులు పొంచిని వుండడంతో నేరెళ్ల కాలువకు నూరేళ్లు నిండినట్లేనన్నది పట్టణ వాసుల వేదనబట్టి తెలుస్తోంది.ఇదే పరిస్థితి కొనసాగితే వర్షం వస్తే పట్టణం నుంచి నీరు బయటకు వెళ్లే దారి లేక ఇక పేట పట్టణ పరిస్థితి ఇంతే సంగతులు చిత్తగించాల్సిందేనని పట్టణవాసులు పెదవి విరుస్తున్నారు.దీనిపై రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికార యంత్రాంగం తక్షణం స్పందించి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించడంతో పాటు కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టాలని పట్టణ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.దీనిపై అధికారపక్ష పాలకులు, పాలనాధికారులు ఎలా స్పందిస్తారో పట్టణ వాసులు వేసి చూడాల్సిందే !

### నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వినయ్ వివరణ

పట్టణంలోని నేరెళ్ల సాగునీటి కాలువ దురాక్రమణల విషయమై స్థానిక నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పొన్నాడ వినయ్ ను మా ప్రతినిధి వివరణ కోరగా దీనికి సంబంధించి రికార్డులన్నీ రెవెన్యూ విభాగం వద్ద ఉంటాయన్నారు.ఈ కాల్వ ప్రస్తుత స్థితిగతులను పరిశీలించిన మీదట దురాక్రమణల విషయమై స్థానిక తహసీల్దార్ కు లేఖ రాయనున్నట్లు తెలిపారు.పట్టణీకరణ కారణంగా గత పదేళ్లగా నేరెళ్ల కాలువ పూడికతీత పనులు చేపట్టకపోవడం వలన కాలువ పూడికతో ఉన్నట్లు తెలిపారు. ఈ కాలువ విస్తీర్ణం స్థితిగతులను సమగ్రంగా పరిశీలించిన మీదట పూడికతీత పనులకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ వినయ్ తెలిపారు.

# ఉద్యమ గుమ్మం ఖమ్మం నుంచి రణ నినాదం









ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితం

చరిత్రలో నిలిచిపోయేలా శత వసంత ముగింపు సభ

దేశ భక్తులుగా చెలామణి అవుతున్న దేశ ద్రోహులు

సిపిఐ శత వసంత సభ ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశంలో వక్తలు

హాజరైన నారాయణ, పువ్వాడ, కూనంనేని, పల్లా, రామకృష్ణ, మూర్తి, చాడ, అజీజ్ తదితరులు.

**అక్షర విజేత ఖమ్మం:** ఉద్యమ గుమ్మం ఖమ్మం నుంచి రణ నినాదంతో పునరుత్తేజంతో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి జరగాలని సిపిఐ జాతీయ నాయకులు పిలుపునిచ్చారు. రానున్న కాలం కమ్యూనిస్టులదేనని కమ్యూనిస్టులు లేని వ్యవస్థ మనజాలదని విస్తరణకు పునరంకితం కావడమే మనముందున్న కర్తవ్యమని వక్తలు పేర్కొన్నారు. సిపిఐ శత వసంతాల ముగింపు సభ డిసెంబర్ 26న జరగనున్న నేపథ్యంలో సన్నాహాక సమావేశం ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్లో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షులు డాఎం కె. నారాయణ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఖమ్మంకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆంధ్రా మహాసభ ద్వారా నైజాం పతనానికి నాంది పలికిన ఖమ్మంలో శత వసంత వేడుకల ముగింపు సభ జరగడం అభినందనీయమన్నారు. పలు చారిత్రిక ఉద్యమాలకు, పోరాటాలకు నిలయమైన ఖమ్మం శ్రామిక జనవాణిని వినిపించడంలో ముందు వరుసలో నిలిచిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ 1925 లోనే దున్నే వానికే భూమి అనే నినాదంతో భూ సమస్యను ఎజెండా మీదకు తెచ్చిందని నారాయణ తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా జరిగిన బహు పోరాటాలకు వేదికగా కమ్యూనిస్టు పార్టీ నిలిచిందన్నారు. బ్రిటిష్కు వ్యతిరేకంగా పోరాడి సంపూర్ణ స్వాతంత్ర్య నినాదాన్ని ఇచ్చిందే కమ్యూనిస్టులని అటువంటి పార్టీ ఇప్పుడు దేశంలోని ప్రజాస్వామ్యక వ్యవస్థల పరిరక్షణకు పునరంకితమవుతుందని ఛండీఘడ్ మహాసభ ఇదే పిలుపునిచ్చిందని నారాయణ గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత సామాజిక చైతన్యం కోసం జరిగిన ఏ పోరాటంతో సంబంధం లేని దేశ ద్రోహులు దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు. బ్రిటిష్ అనుకూలురు దేశంలో అధికారంలో కొనసాగుతుంటే బ్రిటిష్ వ్యతిరేకులు బ్రిటిష్ అనుకూలురపై విపక్షంలో ఉండి పోరాటాలు సాగిస్తున్న ప్రత్యేక పరిస్థితి ఇప్పుడు దేశంలో నెలకొందన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఆక్షేపిస్తున్న గవర్నర్లను చూస్తున్నామని వీళ్ల ప్రజాస్వామ్యక వ్యవస్థలను కాపాడతారా అని నారాయణ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని బిజెపి ధ్వంసం చేస్తుందని ఫెడరల్ స్ఫూర్తికి తిలోదకాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. 12 మందిని చంపితే కానీ నిర్దోషిగా బయటకు రాలేని అమిత్ మావోయిస్టులను తుదముట్టిస్తామని అంటున్నాడని మావోయిస్టులు అంతం కావచ్చు కానీ ఆ సిద్ధాంతం అంతం కాదని నారాయణ తేల్చి చెప్పారు. బ్లాక్మెయిల్ రాజకీయాలతో మోడీ పాలన సాగిస్తున్నారని ఈ దేశంలో ప్రభుత్వ రంగంలో ఒక సంస్థను నెలకొల్ప లేదని ఒక ప్రాజెక్టు నిర్మించ లేదని -వంచనతోనే అధికారంలోకొనసాగుతున్నారన్నారు. డెకాయిట్లకు, దోపిడీదారులకు బెయిల్ వచ్చినా వరవరరావులాంటి వ్యక్తులకు రాకపోవడం శోచనీయమన్నారు. దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో పాటు గ్రామ గ్రామానికి కమ్యూనిస్టు పార్టీ విస్తరణే లక్ష్యంగా -శత వసంత సభను నిర్వహించడం జరుగుతుందని నారాయణ తెలిపారు.

**ఆర్ఎస్ఎస్ అధికార కాంక్ష : పల్లా వెంకటరెడ్డి**

ఆర్ఎస్ఎస్ఈ అధికార కాంక్ష అని వందేళ్ల చరిత్రలో ప్రజల గురించి ఏనాడు పనిచేసిన దాఖలాలు లేవని ఆర్ఎస్ఎస్ అంటే విభజన, - విధ్వంసం మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తెలిపారు. సన్నాహాక సమావేశంలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ "ఉద్యమ గుమ్మం ఖమ్మంలో శత వసంత ముగింపు సభ జరగనుండడం గొప్ప విశేషమని ఆయన అన్నారు. కమ్యూనిస్టులు ఒక సైద్ధాంతిక నిర్మాణంతో రాజకీయ లక్ష్యం కోసం పనిచేస్తున్నారని బలహీన పడవచ్చు కానీ పునరుత్తేజం తథ్యమని వెంకటరెడ్డి తెలిపారు. కమ్యూనిస్టులు -ఉంటేనే ఈ సమాజానికి, ఈ దేశానికి రక్షా అని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న దశలో మరింత ఐక్య ఉద్యమాలు "అవసరమన్నారు. కొంత మంది అలవికాని హామీలు ధన ప్రభావం ఇతరత్రా కారణాలతో ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించి "ఉండవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టులే ఈ దేశానికి రక్ష, రాజకీయ ప్రత్యామ్నాయం అని వెంకట రెడ్డి తెలిపారు. అధ్యక్షత -వహించిన సాంబశివరావు మాట్లాడుతూ త్యాగాల చరిత్రతో కమ్యూనిస్టులు ముందుకు సాగుతుంటే స్వార్ధ చింతనతో ఆర్ఎస్ఎస్ అధికారమే "లక్ష్యంగా పని చేస్తుందన్నారు. కమ్యూనిస్టులు ప్రజలను ఐక్యం చేస్తుంటే ఆర్ఎస్ఎస్ ప్రజలను విచ్ఛిన్నం చేసే దిశగా ముందుకు సాగుతుందన్నారు. గొప్ప మానవతాసిద్ధాంతంకమ్యూనిజమని దీనికి మరణం లేదన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ -నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు టిఎం మూర్తి పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శి సలీం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తదితరులు ప్రసంగించగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆహుతులను వేదిక మీదకి "ఆహ్వానించారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, అజీజీపాషా, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, అక్కినేని వనజ, -ముప్పాల నాగేశ్వరరావు, జల్లి విల్సన్, రావుల వెంకయ్య, ఎస్ కె సాబీర్పాషా ఖమ్మం నగర ప్రముఖులు ఎంఎఫ్ గోపినాథ్, డాక్టర్ పి. గోర్కీ, ఆడాక్టర్ వై.ప్రసాద్, రవి మారుత్, రమణారావు, కేసా వీరన్న, సాంబశివారెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, -ఈటి నర్సింహా, కార్యదర్శి వర్గ సభ్యులు కె.శంకర్, బోస్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మౌలానా, ఏఐటియుసి నాయకులు సీతారామయ్య, బాలరాజు, రాజ్కుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముగింపు సభను పురస్కరించుకుని పలువురు భారీగా -విరాళాలు సమర్పించారు.

## గంజాయి పండించినా అమ్మినా సేవించినా వ్యాపారం చేసినా లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు ఎ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

2025 సంవత్సరంలో ఇప్పటివరకు జిల్లాలో 51 కేసులు నమోదు

95 మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగింది

14.767 కిలోల గంజాయి మరియు 472 గంజాయి మొక్కలు స్వాధీనం

గంజాయి గురించి సమాచారం తెలిసినవారు 8712670551 లేదా డయాల్ 100 కి సమాచారం అందించండి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి తగిన పారితోషకం అందిస్తాం

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాలనే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ గంజాయి పండించే వారిపై,అమ్మేవారి పై వ్యాపారం చేసే రవాణా చేసే లేదా సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు 2025 సంవత్సరంలో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 51 కేసులు నమోదు చేసి 95 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు పేర్కొన్నారు ఈ సంవత్సరం లో ఇప్పటివరకు జిల్లా పోలీస్ శాఖ 14.767 కిలోల డ్రై గంజాయి అంచనా విలువ రూ.3,62,982 మరియు 472 గంజాయి మొక్కలు అంచనా విలువ రూ.47,20,000 స్వాధీనం చేసుకున్నామని డ్రై గంజా మరియు గంజాయి మొక్కల మొత్తం విలువ దాదాపు 50 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు గంజాయి పండించే వ్యక్తులపై ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకం నిలిపివేయాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తున్నామని కూడా ఎస్పీ తెలిపారు గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరా వినియోగం గురించి సమాచారం తెలిసిన వారు 8712670551 లేదా డయాల్ 100 నంబర్కు తెలియజేయాలని సమాచారం అందించిన వారికి తగిన పారితోషకం అందించడం తో పాటు వారి



వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు ప్రజలు ముఖ్యంగా యువత గంజాయి మరియు మాదకద్రవ్యాల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని గమనించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు గంజాయి పండించడం రవాణా చేయడం వ్యాపారం చేయడం లేదా సేవించడం వంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు

## బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష.. మాజీ మంత్రి హరీష్ రావు

**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండలంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఉద్యమకారుడు తానాజీ రావు బీజేపీకి వెళ్లి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరినందుకు వారికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాని తానాజీ రావు తిరిగి సొంత పార్టీకి రావడం చాలా సంతోషంగా ఉందని వారితోపాటు చేరిన 150 మంది మాజీ సర్పంచులు, ఎంపీటీసీలకు బీఆర్ఎస్ తరపున స్వాగతం పలుకుతున్నాని ఎరాష్ట్ర ప్రజలకు స్పష్టత వచ్చేసింది. మల్లొచ్చే ప్రభుత్వం ఏదని ఎవరిని అడిగినా బీఆర్ఎస్ పక్కా అని అంటున్నారు.రెండేళ్లు గడిచిపోయింది, ఉన్నది ఇంకా రెండేళ్లు. మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే మళ్ళీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే. బిజెపి దేశం కోసం ధర్మం కోసం అంటూ డైలాగులు కొట్టింది. మోడీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటారు. కానీ వాస్తవంగా జరిగింది ఏంటి అంటే సబ్కా వికాస్ కాదు ఓ పూర బక్ వాస్ బిజెపి పేద ప్రజల, రైతుల పక్షాన ఉండదు. దళితుల పక్షాన ఉండదు. కేవలం నార్త్ ఇండియా వైపే ఉంటుంది. తెలంగాణ దేశంలో లేదా? ఎందుకు తెలంగాణకు నిధులు ఇవ్వరు అని అడుగుతున్నాను. ఎందుకు బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అంటే.. జాతీయ పార్టీలు తెలంగాణకు అన్ని విధాల అన్యాయాలే చేస్తాయి. నిజామాబాద్ జిల్లా కందకుర్తి దగ్గర గోదావరి నది తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. తెలంగాణ గుండా ప్రవహించి ఆంధ్రాలో కలుస్తుంది. 2027 గోదావరి పుష్కరాలకు ఇదే బిజెపి ఆంధ్రకు 100 కోట్లు ఇచ్చింది. 8 ఎంపీలను గెలిపించిన తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. తెలంగాణలో గోదావరి నది లేదా? ఎందుకు గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వడం లేదు బిజెపి. ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ గెలిచింది కాబట్టి, ప్రాంతీయ పార్టీ కాబట్టి ఢిల్లీ మెడలు వంచింది.. అదే తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచి ఉంటే ఢిల్లీలో బిజెపి మెడలు వంచి నిధులు తీసుకొని వచ్చేది. 157 మెడికల్ కాలేజీలను కేంద్రం ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజ్ తెలంగాణకు ఇవ్వలేదు. 10 ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ ఎదిగింది. కెసిఆర్ 24 గంటల కరెంటు ఇచ్చిండు. రైతుబంధు పథకం తెచ్చిండు. మిషన్ కాకతీయలో చెరువులు బాగు చేసిండు. ఈరోజు ప్రాజెక్టులు కట్టింది కేసీఆర్. పెండింగ్ ప్రాజెక్ట్ లు అన్ని పూర్తి చేసింది కేసీఆర్. పండించిన ప్రతి గింజను కొన్నది కేసీఆర్. 2014లో బిజెపి ఢిల్లీలో వచ్చింది. గోధుమలకు వరికి మద్దతు ధర 2014లో 1400 ఉండే. గోధుమల మద్దతు ధరను 169 రూపాయలు కేంద్రం మొన్న పెంచింది. ఈరోజు గోధుమల మద్దతు ధర 2585 రూపాయలు. వడ్లకు 2369 రూపాలు. 216 రూపాయలు వడ్ల కంటే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చింది. వాళ్ల దగ్గర పండే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చి మన దగ్గర పండే వరికి మద్దతు ధర తగ్గించారు.ఇప్పుడు ఎకరా మీద తెలంగాణ రైతు ఆరేడువేల రూపాయలు నష్టపోతున్నాడు. తెలంగాణ రైతులు ఇలా ఎన్ని కోట్ల రూపాయలు నష్టపోయి ఉంటారు. ఇదేనా బిజెపి చెప్పిన సబ్కా సాత్ సబ్క వికాస్. 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి అధిష్టానానికి ఎదురు మాట్లాడే దమ్ముందా. అదే బీఆర్ఎస్ ఉంటే మన హక్కుగా వచ్చే నిధులను తెలంగాణకు తెచ్చేవాళ్ళు. ఆంధ్రప్రదేశ్ కు స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చినప్పుడు తెలంగాణకు ఎందుకు ఇవ్వరు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా, మెడికల్ కాలేజీలు గుండు సున్నా. నవోదయ విద్యాలయాలు గుండు సున్న. చివరికి వడ్లకు మద్దతు ధర ఇయ్యమంటే మొండి చెయ్యి. బిజెపికి ఓటేసినందుకు ఒక్కొక్క రైతు ఎకరానికి 7000 రూపాయలు నష్టపోతున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలంటే, పరిశ్రమలు పెట్టాలంటే నిధులు ఇయ్యరు. రైల్వే లైన్లకు నిధులు ఇవ్వరు. హైవే కోసం నిధులు ఇవ్వరు. ఐదేళ్ల నుంచి రీజినల్ రింగ్ రోడ్డుకి నిధులు ఇవ్వడం లేదు. ఈరోజు తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రేపు వచ్చేది బీఆర్ఎస్ గవర్నమెంట్ రేపు తెలంగాణకు నిధులు రావాలంటే మన వాటా మనకు రావాలంటే మన ప్రాధాన్యత కోసం ఎంపీలను గెల్పించుకోవాలి. రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పన్నులేసుడు తప్ప కొత్తవి ఇచ్చిందేమీ లేదు. మళ్ళీ భూముల ధరలు పడిపోయాయి. బీర్ల ధరలు, విస్కీ ధరలు పెంచిండు.ఆడోళ్ళకి ఫ్రీ బస్సు అన్నాడు. మొగోళ్లకు డబల్ టికెట్ కొడుతున్నారు. కేసీఆర్ తెచ్చిన పథకాలను బందు పెట్టిండు. న్యూట్రిషన్ కిట్టు బందు. కేసీఆర్ కిట్టు బందు. బతుకమ్మ చీరలు బంద్ అయినాయి. కెసిఆర్ ఉండంగా ఎట్ల ఇచ్చిండు రేవంత్ రెడ్డి ఎందుకు బంద్ చేసిండు.



**రేవంత్ రెడ్డిది కేవలం దోచుకునే ప్రభుత్వం.**

మల్ల ఎటు చూసినా కెసిఆర్ రావాలనే గాలి మొదలైంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ప్యాకేజి తెస్తా ప్యాకేజీ తెస్తా అన్నాడు. రేవంత్ రెడ్డి వచ్చి ప్యాకేజ్ ఇస్తా అన్నాడు. వరదలు వచ్చి రోజులు దాటినా ఒక్క రూపాయి అయినా రేవంత్ రెడ్డి ఇచ్చాడా. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 ఇస్తామన్నారు ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. తొందర్లో కాంగ్రెస్ బాకీ కార్డులు కూడా నియోజకవర్గానికి వస్తాయి. ప్రతి ఇంటికి బాకీ కార్డులను చేర్చాలి. ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద నెలకు 2500 ఇస్తానన్నాడు. 22 నెలలు నిండినై. ఒక్కొక్క మహిళకు 55 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. ఎవరైనా కాంగ్రెస్ వాడు ఊర్లకు వస్తే 55 వేల రూపాయలు ఇచ్చి మాట్లాడండి అని గల్ల పట్టి నిలదీయాలి. 200 పెన్షన్ 2000 చేసింది కేసీఆర్. పెన్షన్ 4000 చేస్తా అన్నాడు రేవంత్ రెడ్డి. అవ్వకిస్తా, తాతకిస్తా, కోడలికిస్తా అన్నాడు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వృద్ధులకు 44వేల రూపాయలు బాకీ పడింది. రైతుబంధు 15000 ఇస్తా అన్నారు. 15000 ఇచ్చిందా కాంగ్రెస్ పార్టీ. పోయిన యాసంగికి 3 ఎకరాలకు ఇచ్చి మిగితా ఎగ్గొట్టిండు. కౌలు రైతుకి ఇస్తా, రైతుకి ఇస్తా అన్నాడు. రైతుకు లేదు కౌల్ రైతుకు లేదు. ఒక సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు. 5000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి అంటే చీఫ్ మినిస్టర్ కాదు కటింగ్ మాస్టర్. పథకాలు కటింగ్ పెడుతాడు. కేసీఆర్ కట్టిన బిల్డింగ్ లకు రిబ్బన్ కత్తిరిస్తారు. ప్రజలకు పాలేందో నీలేవో తెలిసిపోయింది. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది. ఎవరెవరు అధికారులు పోలీసోళ్ళు ఇబ్బంది పెట్టిర్రో వాళ్ళందరి సంగతి చెప్తాం. పోలీసులు, అధికారులు జాగ్రత్తగా ఉండండి. పోయిన 10 ఏళ్లు ఊకున్నాం. ఈసారి అట్లుండదు. ఈసారి అభివృద్ధి చేస్తాం. ఎక్ట్రాలు చేసిన అధికారులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వాళ్లను అరెస్టు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త.. కార్యకర్తలు ధైర్యంగా ముందుకు వెళ్ళండి. వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జిల్లా సీనియర్ నాయకులు జిల్లాలోని వివిధ మండలాల మాజీ జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అక్రమం గా తయారు చేస్తున్న ముందు గుండు సామగ్రి స్వాధీనం



**అక్షరవిజేత పెందుర్తి::** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి పొర్లుపాలెం రెవెన్యూ పరిధిలోని ఆర్.ఆర్.వెంకటాపురం శివారులో మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ సమీపంలో కంపరవారి కల్లాల దగ్గర తన రేకుల షెడ్డు లొ అక్రమంగా మందుగుండు తయారు చేస్తున్న వ్యక్తి ని పెందుర్తి పోలీసులు పట్టుకున్నారు, అనుమతులు లేకుండా ఈ ప్రమాదకర పదార్థాలను తయారు చేస్తున్న వ్యక్తి వివరాలను తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తి కొండ వలస రవికుమార్ (43) పద్మనాభ నగర్ గోపాలపట్నం విశాఖ వాసిగా తెలిసింది,ఈ వ్యక్తి గతంలోను ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన కారణంగా గత సంవత్సరం లొ పెందుర్తి స్టేషన్ లొ కేసు నమోదు కావడంతో జైలుకి వెళ్లి బైలుపై విడుదలై తరువాత కొన్ని రోజులపాటు కారు డ్రైవర్ గా పనిచేసి సంపాదన చాలకపోవడంతొ మరల అవె కార్యకలాపాలు ఐదురోజులనుండి కొనసాగిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకొన్నట్లు పోలీసులు తెలిపారు,ఘటనాస్థలంలొ పోలీసులు చార్కోల్,సురాకారం, సున్నం,పివిసి మందు,గంధకం,గన్ పౌడర్,మతాబులమందు, తారాజువ్వలు,బెల్ట్ బాంబులు, డ్రిల్లింగ్ మిషన్,ప్రెషింగ్ మిషన్, వంటి భారీ మొత్తంలో మందు గుండు ముడి పదార్థాలను, మరియు తయారీ పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు,సిటీ క్లూస్ టీం సహాయంతో నమూనాలను సేకరించి కేసు ఆధారాలను భద్రపరిచారు, అతనిపై ఎక్సప్లోజివ్ సబ్ స్టాన్సెస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరపరిచగా కోర్టు 15 రోజులు రిమాండ్ విధించి నిందితుడిని సెంట్రల్ జైలుకు తరలించారు.

## ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియంషిప్ క్రీడలకు న్యాయ నిర్ణీతగా సాయిబాబు....

**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం సీతారామపురం గ్రామానికి చెందిన సువర్ణం సాయిబాబు (బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ అంపైర్) అస్సాం రాష్ట్రం గౌహతి నగరంలో ఈ నెల 6వ తేది నుండి 19వ తేది వరకు జరగనున్న (ప్రపంచ జూనియర్ సుహందినాట కప్ మరియు ఐ లెవెల్ కప్ గౌహతి) ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు న్యాయనిర్ణేత ఎంపికైనట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ నుండి ఉత్తర్వులు అందాయని.. ఈ ప్రపంచం బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో ప్రపంచ నలుమూలల నుండి సుమారు



46 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నట్లు సమాచారం.ఈ ప్రపంచ క్రీడా పోటీలకు సాయిబాబు ఎంపికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకమ్మచౌదరి, తూర్పుగోదావరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరి బాలసుబ్రమణ్యం మరియు ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ టెక్నికల్ అసోసియేషన్ చైర్మన్ పి. రామకృష్ణయ్య, అధ్యక్షులు సంపతిరావు సూరిబాబు మరియు సెక్రటరి జిలానిబాష సాయిబాబుకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి బాబు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా మన దేశం అస్సామ్ రాష్ట్రం గౌహతి నగరంలో నిర్వహిస్తున్న వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది అని ఈ అవకాశం ఇచ్చిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. మొట్ట మొదటి సారిగా ఇంటర్నేషనల్ (వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్ క్రీడలకు) క్రీడ పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషం అని దీనిని నేను నా భవిష్యత్ అభివృద్ధికి వినియోగించుకోవడానికి ప్రయత్నం చేస్తానని తెలియచేశారు.

## పోయిన బ్యాగ్ అప్పగింత ఎ బాధితుని కళ్లలో ఆనందం



**అక్షరవిజేత పెందుర్తి :** నగదు తొ పాటు పోగొట్టుకున్న బ్యాగ్ ను భద్రం గా బాధితుడికి అప్పగించి బాధితుని కళ్ళలో ఆనందానికి కారణమయ్యారు పెందుర్తి పోలీసులు,శుక్రవారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వేపగుంట ప్రాంతానికి చెందిన దొంతుకూరి వెంకట సత్యనారాయణ మూర్తి(63) తన మోటార్ సైకిల్ పై పాయకరావుపేట నుండి తన ఇంటికి వస్తూ ఉండగా మార్గం మద్యలొ పినగాడి జంక్షన్ వద్ద ఆయన బ్యాగ్ పడిపోయింది,అదె దారిలొ వస్తున్న పెందుర్తి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డి.కె.వి.స్వామి ఆ బ్యాగ్ ను గమనించి అందులొ ఉన్న వివరాలు ఆధారంగా యజమాని చిరునామా కనుగొని ఆ బ్యాగ్ యజమానిని పిలిపించి బ్యాగ్ లొ ఉన్న మూడువేల ఆరువందల రూపాయిలను గృహొపకరణాలను ఆయనకు అందజేశారు,తన బ్యాగ్ పోయిందని బాధపడుతున్న తరుణంలో తన బ్యాగ్ ను తనకు భద్రంగా అప్పగించిన పెందుర్తి పోలీసులకు సత్యనారాయణ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు, ఫ్రెండ్లీ పోలీసింగ్ అన్నపదానికి పెందుర్తి పోలీసులు అర్ధం చెప్పారు,గతంలొ కూడా పలు విషయాలలొ పెందుర్తి పోలీసులు చొరవ చూపి పలువురు బాధితులకు అండగా నిలిచారు, శంకబ్రత బాగ్చీ (ఐపిఎస్) విశాఖ కు పోలీస్ కమిషనర్ గా వచ్చినప్పటినుంచి విశాఖ పోలీసుల్లో మార్పు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని విశాఖ వాసులు పలువురు అభిప్రాయ పడుతున్నారు,సెల్యూట్ పోలీస్ అందామా మరి.

## ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ విలియం కేరికి ఎన్టీసీ చర్చి దైవ జనుల

ఘన సన్మానం

ఇంద్ర కాలనీలోని ఎన్టీసీ చర్చి దైవ జనులు జాన్ క్లావ్ ఆధ్వర్యంలో కేరీకి సంఘం సభ్యుల ఘన సన్మానం



**అక్షర విజేత పాయకరావుపేట :** వీమండల కేంద్రం పాయకరావుపేటలో గల ఇంద్ర కాలనీలోని ఎన్టీసీ చర్చి దైవ జనులు జాన్ క్లావ్ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన పల్లా విలియం కేరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీసీ చర్చిలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆ చర్చి దైవ జనుల సంఘ సభ్యులు రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన పల్లా విలియం కేరికి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విలియం కేరి మాట్లాడుతూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించిందని,ఆమెకు జన్మాంతరం రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడపాటి శ్రీను,అడ్వకేట్ నెలపర్తి నాగేశ్వరరావు,టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎమ్మిలి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర పెద్ద చెరువులో ఈతకు వెళ్లి వంశి అనే వ్యక్తి ప్రమాదవశాస్తూ మృతి



**అక్షరవిజేత, మధిర :** ఎన్ టీ ఆర్ జిల్లా, తునిపాడు గ్రామానికి చెందిన ఇలవరపు సంజీవరావు కుమారుడు, ఇలవరపు వంశి(18) అనే వ్యక్తి వారి గ్రామం పక్కన ఉన్న భగవాన్లపురం గ్రామానికి చెందిన అతని ఫ్రెండ్స్ తో కలిసి సరదాగా మధిర పెద్ద చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాస్తు మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు, మధిర స్లిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు నాలుగు గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని వెలికి తీశారు

# బైట్స్ రెస్టారెంట్,అరేబియన్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైత్రి పురం గాయత్రి నగర్‌లో బైట్స్ రెస్టారెంట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అరేబియన్ రెస్టారెంట్లను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, హెూటల్ యాజమాన్యం, సిబ్బంది పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మూగ జీవి మృతి



**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములతో,పిడుగులతో కురిసిన భారీ వర్షానికి, బండి రాజిరెడ్డి అనే రైతుకు చెందిన బర్రె దూడ మృతి చెందింది. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తీవ్ర ఆవేదనకు వ్యక్తం చేశారు దూడ సుమారు 45 రోజుల వయస్సు ఉంటుందన్నారు తెలిపారు. స్థానిక రైతులు రాజిరెడ్డిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ..

### మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి,అరుణ్ లను అభినందించిన మంత్రి పొంగులేటి..



**అక్షరవిజేత, మధిర :** మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో డాక్టర్ కోటా రాంబాబు ముఖ్య అనుచరుడు కంభంపాటి సురేష్ వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, సమాచార శాఖ మంత్రి పొంగెట్టి శ్రీనివాస్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ లను మంత్రి పొంగలేటి ప్రత్యేకంగా అభినందించారు. ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కు నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిలు చారు గుండ్ల నరసింహమూర్తి , బాణాల శంకరాచారి, కార్యవర్గ సభ్యులు ఎన్ విజయభాస్కర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల సమస్యలు పరిష్కరిస్తా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి








### త్రాగునీటి సమస్య పరిష్కారంతో ప్రజల్లో సంతోషం వెల్లివిరిసింది

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ హయత్ కౌంటీ లో త్రాగునీటి సమస్య పరిష్కారమై ప్రజల్లో ఆనందం నెలకొంది. మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు మహమ్మద్ అక్విల్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,హాజరై కాలనీ వాసులను కలిశారు.కాలనీ అధ్యక్షులు మహమ్మద్ అక్విల్ మాట్లాడుతూఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించడం పట్ల కాలనీ వాసులందరం ఆనందంగా ఉన్నాం" అని తెలిపారు. అలాగే కాలనీలోని సిసి రోడ్ల నిర్మాణం, విద్యుత్ సమస్య, పార్క్ అభివృద్ధి, బస్తీ దవాఖాన స్థాపన, వృద్ధాప్య పెన్షన్ల వంటి అంశాలను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నాయకత్వంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ?350 కోట్లు మంజూరు చేయడం జరిగింది. త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. మీరు సూచించిన సమస్యలన్నీ న్యాయబద్ధమైనవే, వాటిని దశలవారీగా పూర్తి చేస్తాము" అని భరోసా ఇచ్చారు.అలాగే పక్కనే ఉన్న షరీఫ్ నగర్, డ్రీమ్ సిటీ ప్రాంతాల్లో కూడా త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని, వెంటనే హెచ్ డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ రావూఫ్, టేకుల భాస్కర్ రెడ్డి, బొర్రా మాధవరెడ్డి, అలాగే కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ బాసిత్, అబ్దుల్ సత్తార్, జమాల్ హమీద్, అజీమ్ భాయ్, నసీరుద్దీన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ ఉదయ నగర్ లో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం







### శెట్టి రంగారావు ఎన్నికల ఇన్చార్జి.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో రఘునాథ పాలెం మండల కన్వీనర్ వా%శీ%కుడోతు దీపానాయక్ అధ్యక్షతన ఈరోజు జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల సమావేశం జరిగింది ఈ సమావేశానికి మూడు గ్రామాల నుంచి పువ్వాడ నగర్, శివాయిగూడెం, మంచుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ఇంఛార్జి శెట్టి రంగారావు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మనమంతా ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ మూడు గ్రామాల్లో ఎంపీటీసీ మరియు జెడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ..శివాయిగూడెం గ్రామ ఇంఛార్జి సయ్యద్ అల్తాఫ్ , పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ఇంఛార్జి కమతం రామకృష్ణ మరియు కాంపాటి వెంకన్న పాల్గొన్నారు..అదే విధంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నుంచి బి ఆర్ ఎస్ ఉప సర్పంచ్ మరియు వారితో పాటు ఒక 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో శెట్టి రంగారావు , దీప్లా నాయక్ ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు.మంత్రి తుమ్మల అభివృద్ధిని చూసి ఆకర్షితులయ్యి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ షేక్ సిద్దిక్ , రాయల మోహనరావు, రాయల శ్రీనివాసరావు ,జక్కుల స్వాతి,గార్లపాటిముత్తయ్య,గుగులోత్ బాలాజీ, బాబులాల్, బానోత్ దశరథ్, వాంకుడోత్ పెద్ద భాషా, తది తరులు పాల్గొన్నారు.

# వనపర్తి ప్రైవేటు ఆస్పత్రుల దోపిడీ..

### ప్రభుత్వ దావఖానలో వసతులు కరువు

### ల్యాబ్‌లు, ఆస్పత్రుల్లో కానరాని ఫీజుల పట్టిక.

### వనపర్తి ప్రైవేటు ఆస్పత్రులు ధనార్జనే యాజమాన్యాల ధ్యేయం.

### జ్వరంతో వెళితే...పలురకాల రక్తపరీక్షలు అడ్డగోలుగా ఫీజులు వసూలు.

### కొరవడిన వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ






**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణంలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిపోయింది. ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేవారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, చిన్నపాటి రోగానికి కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో ఉన్నప్పటికీ సరైన వసతులు లేకపోవడంతో అధిక శాతం మంది రోగులు ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం పొందేందుకు మొగ్గు చూపుతుంటారు. ఇదే ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులకు కలిసొస్తున్నది. కొంతమంది వైద్య నిపుణులు ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు ఆస్పత్రులను నడుపుతున్నారు. చాలా ప్రైవేట్ ఆస్పత్రిలో అనుమతులు లేకుండానే ఆస్పత్రులు నడుపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శాఖ అనుమతులు లేకుండా జిల్లా కేంద్రంలో పలు ఆస్పత్రులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. జిల్లా కేంద్రం ప్రభుత్వ అనుమతులు ఉండగా, క్లినిక్‌లుగా రిజిస్టర్ చేసుకొని అనుమతి లేకుండా పెద్ద ఆస్పత్రులను నిర్వహిస్తున్నారని సమాచారం ఇటువంటివి పట్టణం జిల్లా కేంద్రాల్లో చాలా వరకు వున్నట్టు తెలిసింది.

**రక్తపరీక్షల పేరుతో దోపిడీ**

జ్వర బాధితులు వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే రక్త పరీక్షల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆస్పత్రులకు అనుబంధంగా ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకోవాలంటే ప్రత్యకంగా అనుమతులు పొందాలి. కానీ చాలా ఆస్పత్రులు ఎటువంటి అనుమతులు లేకుండానే ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారు. సాధారణ జ్వరం అయినప్పటికీ రక్త పరీక్షలతోపాటు అవసరం లేకపోయినా ఆస్పత్రులకు అనుబం?ధంగా ఉండే లేబొరేటరీల్లో స్కానింగ్, ఎక్స్‌రే, ఈసీజీ వంటివి చేయించుకోవాలని ప్రిస్క్రిప్షన్ రాస్తున్నారు. ఈ పరీక్షలకు రూ.వందలు, రూ.వేలల్లో ఫీజులు దండుకుంటున్నారు. ఇక ప్రైవేటు ల్యాబ్‌ల నిర్వాహకులు ప్రభుత్వ ఆస్పత్రులకు సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండానే కలెక్షన్ సెంటర్ల పేరుతో ల్యాబ్‌లను ఏర్పాటు

దగ్గు, జలుబు తప్ప.. ఇతర వ్యాధులతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే రక్త, మూత్ర పరీక్షలు చేయించడం పరిపాటిగా మారింది. వైరల్ జ్వరంతో వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి.. రక్తంలో ప్లేట్‌లెట్స్ (రక్త కణాలు) పడిపోయాయని చెబుతున్నారు. జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రికి వెళితే.. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ఎక్కువగా సోకుతున్నాయంటూ రోగులను భయభ్రాతంతులకు గురి చేసి, ఆయా వైద్య పరీక్షలు చేయించుకునేలా రోగులపై మానసికంగా ఒత్తిడి పెంచుతున్నారు.

**ల్యాబ్‌లు, ఆస్పత్రుల్లో కానరాని ఫీజుల పట్టిక**

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లలో ఏ పరీక్షకు ఎంత ఫీజు తీసుకోవాలన్నది ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాల పట్టికను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలి. కానీ జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్‌లలో ఎక్కడా ఫీజు వివరాల పట్టికలు కనిపించవు. పైగా ఒక్కో రకం వైద్యానికి ఒక్కో ప్యాకేజీని నిర్ణయించి రోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. వ్యక్తి వైరల్ జ్వరంతో బాధపడుతూ వైద్యం కోసం పట్టణంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లారు. రక్తపరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ప్లేట్‌లెట్‌లు బాగా పడిపోయాయంటూ భయాందోళనకు గురిచేసి నాలుగు రోజులు ఇన్‌పేషెంట్‌గా ఆస్పత్రిలో ఉంచి చివరకు వేల వేల బిల్లు చేతిలో పెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి . ఇటువంటి దోపిడీలు ప్రైవేటు ఆస్పత్రుల్లో నిత్యకృత్యంగా మారాయి.

**మల్టీ స్పెషాలిటీ పేరుతో...**

జిల్లాలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవల పేరుతో గ్రామీణుల నుంచి వచ్చే రోగుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. వనపర్తి పట్టణంలో కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో 'సూపర్' రేట్లు వసూలు చేస్తున్నారు. ఇక ప్రైవేటు క్లినిక్‌లు నిర్వహిస్తున్న కొంతమంది వైద్యులతో, ల్యాబ్‌ల నిర్వాహకులు కుమ్మక్కవుతున్నారు. అవసరం లేకపోయినా పలురకాల వైద్య పరీక్షలు చేయించి, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ల్యాబ్ ఫీజుల్లో 20 నుంచి 40 శాతం వరకు ల్యాబ్ నిర్వాహకులు, సంబంధిత వైద్యులకు కమిషన్ రూపంలో పంపుతుంటారు. ప్రైవేటు ఆస్పత్రులు, లేబొరేటరీల నిర్వాహకులు అడ్డగోలుగా రోగులను దోచుకుంటుంటే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**మెడికల్ మాఫియా ప్రలోభాల దందా!**

చక్రం తిప్పుతున్న ఫార్మా కంపెనీలు

ఏజెన్సీల మాయలో కొందరు వైద్యులు

నిబంధనలకు విరుద్ధంగా కంపెనీల పేర్లతో ప్రిస్క్రిప్షన్లు

లక్ష మందులు రాస్తే వేల ఇన్సెంటివ్!

నెలనెలా టార్గెట్లకు ఖరీదైన ఆఫర్లు

ప్రైవేట్ వైద్య రంగంలో మెడికల్ మాఫియా ఆగడాలు శృతి మించుతున్నాయి.

అడిగే వారు లేరని రోగులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నాయి.. స్కీంలు, వన్ ప్లస్ వన్ ఆఫర్లతో కొందరు వైద్యులను ప్రలోభాలకు గురి చేస్తూ ఫార్మా కంపెనీలు, వాటి ఏజెన్సీలు తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నాయి. తమ కంపెనీ మందులను రోగులతో వాడిపిస్తే లక్షల్లో ఇన్సెంటివ్‌లు అందిస్తున్నాయి. ఖరీదైన కార్లు కొనిస్తున్నాయి. విదేశీ టూర్లు, కాన్ఫరెన్స్ ట్రిప్పులతో ఆకర్షిస్తున్నాయి. తాము చెప్పిన మందులనే వైద్యులతో రాయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. సేవా నిరతిని మరిచిన కొందరు వైద్యులు, సదరు కంపెనీలు, ఏజెన్సీల మాయలో పడిపోతున్నారు.

# సిర్పూర్ యు మండలంలో వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు పండిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు

### 10 గంజాయి మొక్కలు స్వాధీనం పోలీస్ స్టేషన్ లో ఇద్దరిపై కేసు నమోదు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు సిర్పూర్ యు మండలం కోహినూర్ కె గ్రామంలో గంజాయి మొక్కలు పండిస్తున్నారని విశ్వసనీయ సమాచారం తో తక్షణమే దాడి నిర్వహించి తనిఖీ చేపట్టగా వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్ తెలిపారు

**వారి వివరాలు:**

1. మేస్రం జుగధిరావు తండ్రి పేరు సీతారాం వయస్సు 48 సంవత్సరాలు నివాసం కోహినూర్ కె గ్రామం సిర్పూర్ యు మండలం గంజాయి మొక్కలు - 6

2. మేస్రం గంగారాం తండ్రి పేరు భీంరావు వయస్సు 65 సంవత్సరాలు నివాసం కోహినూర్ కె గ్రామం సిర్పూర్ యు మండలం గంజాయి మొక్కలు- 4

ఈ ఇద్దరు తమ వ్యవసాయ భూముల్లో అక్రమంగా మొత్తం 10 గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు టాస్క్ ఫోర్స్ బృందం గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని నిందితులను సిర్పూర్ యు పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా పోలీస్ స్టేషన్ లో వీరిపై ఏఎస్ఐ గంగారం కేసు నమోదు చేయడం జరిగింది

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ**

జిల్లా పరిధిలో గంజాయి వంటి మాదకద్రవ్యాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నమని ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తులపై కఠినమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు గంజాయి లేదా మాదకద్రవ్యాలు లాంటి సమాచారం తెలిస్తే వెంటనే 8712670551 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ సిబ్బంది దేవేందర్ సంజీవ్ లు పాల్గొన్నారు

# “భగవద్ధ్వజా(కాషాయధ్వజం) స్ఫూర్తిగా హిందూసంఘటన”






### భరతమాత ఒడిలో ( భారత దేశంలో) పుట్టడం అదృష్టంమైతే- హిందువుగా పుట్టడం మహా అదృష్టం

### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాయికల్ ఖండ పథసంచలన్

**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణ కేంద్రంలో ఆదివారం ‘రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్’ రాయికల్ ఖండ ఆధ్వర్యమున సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా స్వయం సేవకులు పథసంచలన్ నిర్వహించారు.స్వయంసేవకులు రహదారి వెంబడి పథసంచలన్ చేస్తున్నప్పుడు మాతలు, ప్రముఖులు కూడలుల వద్ద నిల్చొని “కాషాయభగవధ్వజం”పై పూల వర్షం కురిపించారు. పథసంచలనం అనంతరం ఆర్.ఎస్.ఎస్ జగిత్యాల జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ సాయికృష్ణ మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టడం అదృష్టంమైతే హిందువుగా పుట్టడం మహా అదృష్టమని హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. సంఘం శతాబ్ది సందర్భంగా ఏడు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందని దానిలో భాగంగా ఈ దసరా ఉత్సవంతో కార్యక్రమాలు మొదలయ్యాయని, శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖండ స్థాయి పథసంచలనం నిర్వహించడం జరిగిందని, 2 వ కార్యక్రమంగా జన జాగరణ కార్యక్రమాన్నినిర్వహిస్తుందని తదుపరి హిందూసమాజంలో మేమందరం హిందువులనే భావన కల్పించేందుకు జనవరిలో హిందూ సమ్మేళనాలు సంఘ్ తలపెట్టిందని, కులాల మధ్య భేదాలను తొలగించేందుకు 2026సం: ఫిబ్రవరిలో సద్భావన సదస్సుల కార్యక్రమం ఆర్ఎస్ఎస్ నిర్వహించబోతుందని, యువశక్తిలో దేశభక్తి నిర్మాణం కోసం యువ సమ్మేళనాలు మేధావులు దేశభక్తిని రగిలించేందుకు ప్రత్యేక సదస్సులు, వచ్చే దసరా పండగ వరకు ప్రతి గ్రామంలో శాఖను ప్రారంభిస్తుందని అన్నారు. సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, సంఘం అందించిన దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అన్ని రంగాల అభివృద్ధి లో ముందుకుపోతుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ధ్యేయమని అన్నారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాల సేవాభావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు “పంచపరివర్తన’ కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 సం: లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మాత, యుగదృష్ట డాక్టర్ కేశవరాం బలిరాం పంత్ హెడ్గేవర్ (డాక్టర్ జీ) ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమాజ సంఘటితానికి కృషి చేస్తారని, మన పిల్లలకు చిన్నతనం నుండే సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ మనం ఆచరింపజేయించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ నగర, వివిధ గ్రామాల నుండి 430 మంది గణవేషధారి స్వయం సేవకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

### మోదీ పథకాలను ప్రజలకు చేరవేయండి.

### బూత్ స్థాయి నుండి విజయ యాత్ర ప్రారంభించాలి!

### జిల్లాలో అన్ని స్థానాల నుంచి బిజెపి పోటీ చేస్తుంది.

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు.





**అక్షర విజేత ఖమ్మం:–** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించి, ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో మండల, జిల్లా నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోంది. ఆ నిధుల విలువను ప్రజలకు తెలియజేయండి” అని పిలుపునిచ్చారు. “రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరేయడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలి” అన్నారు. “వచ్చే ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ ఆధిపత్యం సాధించాలి. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి శ్రమతోనే విజయం సాధ్యమని” తెలిపారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కమిటీలను తక్షణం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. “ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బూత్ వారీగా కార్యకర్తలను సమన్వయం చేయండి. స్థానిక నాయకులే ప్రజల విశ్వాసానికి ప్రతీక కావాలి. పార్టీ అభ్యర్థుల గెలుపు ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ విధానాలను ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుంది” అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హామీలన్నీ విఫలమై ప్రజలను మోసం చేసింది. ఇక ప్రజలు మార్పు కోరుతున్నారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వం కావాలని ప్రతి కార్యకర్త హృదయపూర్వకంగా నమ్ముతూ శ్రమించాలి” అని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రధాని మోదీ ప్రభుత్వమే గ్రామీణ అభివృద్ధి కేంద్రంగా నిలుస్తోంది. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్ మిషన్, పీఎం కిసాన్ వంటి పథకాలు గ్రామీణ భారతాన్ని మారుస్తున్నాయి. ఈ పథకాల ప్రభావం ఖమ్మం జిల్లాలో కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విజయాలను ప్రజలకు వివరించాలి” అన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు బీజేపీ పోటీ చేయనుందని ఆయన ప్రకటించారు. “ఈ సారి ఖమ్మం జిల్లాలో అత్యధిక స్థానాల్లో కాషాయ జెండా ఎగురనుంది. ప్రజలు మార్పు కోరుతున్నారు. గ్రామాల నుంచి ప్రజాభిప్రాయం బీజేపీ వైపు మొగ్గుచూపుతోంది” అని నమ్మకం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇవి రమేష్ కన్వీనర్ గా నిర్వహించిన ఈ సమావేశంలో బీజేపీ నేతలు గంట్యాల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, మందడపు సుబ్బారావు, నున్న రవికుమార్ , పుల్లారావు యాదవ్, డాక్టర్ శీలం పాపారావు నంబూరి రామలింగేశ్వరరావు, వీరెల్లి రాజేష్, వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రెండు గ్రామాలలో రీ సర్వే పనులకు సర్వం సన్నద్ధం

### తహసిల్దార్ ఆర్. నరసింహమూర్తి

### దేవవరం డిఎల్ పురం గ్రామాలలో 4375 ఎకరాలలో రీ సర్వే ప్రక్రియకు సన్నాహాలు

### ఇప్పటికే 18 గ్రామాలలో రీ సర్వే పనులు పూర్తి

### మండల సర్వేయర్ సత్తిబాబు పర్యవేక్షణలో

### 120 రోజుల్లో సర్వే పనుల సాధనకు కృషి

### ఐదు సర్వే బృందాలు క్షేత్రస్థాయి సర్వేకు సమాయత్తం



**అక్షర విజేత పాయకరావుపేట :** రైతుల జిరాయితి భూములకు సంబంధించి కొలతలు, సరిహద్దుల నిర్ధారణకుగాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాత్మకంగా చేపట్టిన మలివిడత భూముల రీ సర్వే పనులు గ్రామాలలో సోమవారం నుంచి ఆరంభం అవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రైతుల జిరాయితీ భూములకు సంబంధించి హద్దులలో నెలకొన్న అసమానతల కారణంగా రైతుల సమస్యలు, సందేహాలను నివృతి చేసేందుకు వీలుగా రీ సర్వే ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే . దీనికి సంబంధించి మండలంలోని దేవవరం, డిఎల్ పురం గ్రామాలలో మండల రీ సర్వే డిటి అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో మండల సర్వేయర్ పొడకట్ల సత్తిబాబు పర్యవేక్షణలో సర్వే బృందాలు రీ సర్వే పనులకు సర్వం సన్నద్ధమవుతున్నట్లు స్థానిక తహసిల్దార్ ఆర్. నరసింహమూర్తి తెలిపారు. మండలంలోని దేవవరం, డిఎల్ పురం గ్రామాలలో 4375 ఎకరాలలో 120 రోజుల్లో రీ సర్వే పనుల పూర్తికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆదివారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. మండల వ్యాప్తంగా 31 రెవెన్యూ గ్రామాలు ఉండగా అందులో ఇప్పటికే 18 గ్రామాలలో రీ సర్వే పనులు పూర్తయినట్లు తెలిపారు.తాజాగా మండల సర్వేయర్ సత్తిబాబు పర్యవేక్షణలో దేవవరం, డిఎల్ పురం గ్రామాల్లో ఐదు సర్వే బృందాలు క్షేత్రస్థాయి సర్వేకు సమాయత్తం అవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సర్వే పనులు 120 రోజుల్లో పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇక గ్రామాల వారీగా భూమి వివరాలకు వస్తే, మండలంలోని దేవవరంలో 349.54 ఎకరాల విస్తీర్ణం ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలిపారు. జిరాయితి భూముల విషయానికొస్తే 307 సర్వే నెంబర్లలో 1733 ఎకరాల విస్తీర్ణం జిరాయితి భూములలో 630 మంది రైతులు ఉన్నారన్నారు.ఇందులో మెట్ట 1030.76 ఎకరాలు కాగా పల్లం 347.45 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లు తెలిపారు. డిఎల్ పురం లో 858.11 ఎకరాల విస్తీర్ణం ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలిపారు. జిరాయితి భూముల విషయానికొస్తే 192 సర్వే నెంబర్లలో 2642.67 ఎకరాల విస్తీర్ణం జిరాయితి భూములలో 1144 మంది రైతులు ఉన్నారన్నారు.ఇందులో మెట్ట 1684.06 ఎకరాలు కాగా పల్లం 40.96 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లు తహసిల్దార్ నరసింహమూర్తి తెలిపారు. ఈ రెండు గ్రామాలలో సాధ్యమైనంత తొందరగా రీ సర్వే ప్రక్రియ పూర్తికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే ప్రక్రియలో భాగంగా భూములకు సరిహద్దుల నిర్ధారణతో పాటు ఖచ్చితమైన సర్వే నెంబర్లను గుర్తిస్తూ రికార్డుల ఆధునీకరణ చేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నరసింహులు మూర్తి విజ్ఞప్తి చేశారు.

## ఉదయం ఫౌండేషన్ కు ఇంటర్నేషనల్ పీస్ అవార్డు



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన పంచతి బాలరాజు గత 3 సంవత్సరాల నుండి జగిత్యాల జిల్లాలోని పలు గ్రామాల్లో నివసించే దాదాపు 60 నిరుపేద కుటుంబాలకు ఉదయం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాడు. వాట్సాప్ మద్యమంలో గ్రూప్ లో ఉన్న సభ్యులు తమ పెళ్లిరోజుల్లో లేదా పిల్లల పుట్టిన రోజుల్లో ఉదయం ఫౌండేషన్ కు వివిధ రకాలలో సహాయం అందజేస్తారు. ఆలా వచ్చిన డబ్బుని కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు, హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పేదవారికి రక్తదానం,ఆర్థిక సహాయం, చదువుకోడానికి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఉదయం ఫౌండేషన్ ద్వారా సహాయం చేస్తున్నా బాలరాజు సేవా కార్యక్రమాలను గుర్తించి ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కే.చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ పీస్ అవార్డు అందజేశారు. ఉదయం ఫౌండేషన్ వ్యవస్థపకులు బాలరాజు మాట్లాడుతూ ఫౌండేషన్ కి సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా తెలిపారు.

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరైచిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణరావు




**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని నాగవీధిలో పసునూటి సౌమ్య శంకర్ దంపతుల ఏకైకకుమార్తె పసునూటిఅక్షయకు నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారుని ఆశీర్వదించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యేగండ్రసత్యనారాయణరావు. ఎమ్మెల్యే వెంట గణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ నూతనవస్త్రపలాపుష్పలంకరణలో గణపురం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మహిళ లకు నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ సందర్భంగా వారికి నూతన వస్త్రాలను అందించడం జరిగింది.

## సముద్రం లో స్నానానికి దిగి ఇటాలియన్ మృతి



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** విశాఖ యారాడ బీచ్ సందర్శనకు వచ్చిన పదహారు మంది ఇటాలియన్ పౌరులు బీచ్ లొ స్నానం చేస్తుండగా వాళ్లలో ఇద్దరు వ్యక్తులు సముద్ర కెరటాలకు లోనకి వెళ్ళిపోవడంతో అదే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న పోర్టు మెరైన్ పోలీస్ సిబ్బంది హోంగార్డు(1189) సిహెచ్ అప్పారావు మరియు జీవీఎంసీ లైఫ్ గాడ్స్ వెంటనే అప్రమత్తమై సముద్రం లోపలికి వెళ్లి మునిగిపోతున్న విదేశీయులను ఒడ్డుకు తీసుకొని రాగా ఒక వ్యక్తి ఆరోగ్యం పరిస్థితి మెరుగుపడి, మరొక వ్యక్తికి సిపిఆర్ చేసిన స్పందించకపోవడంతో ఆ వ్యక్తి చనిపోయినట్లుగా పోలీసులు నిర్ధారించి హాస్పిటల్ కి తరలించారు,అప్పటికి సముద్రంలో లోనికి వెళ్లరాదని ఈ ప్రాంతం స్నానానికి అణువు కాదని విదేశీయులకు మేరైన్ పోలీసులు, జీవీఎంసీ ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్లు హెచ్చరించినా సముద్రంలోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు, అయితే విదేశీయుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ వాల్లు వివరాలు చెప్పడానికి నిరాకరించడంతో న్యూ పోర్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎన్నిక




**అక్షర విజేత మరిపెడ:** గుండెపూడి కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల,యువనాయకుల వి సమక్షంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గడ్డం దామోదర్ రెడ్డి ను, ఉపాధ్యక్షుడు గా పులుసు మల్లేశం గౌడ్ ను, ప్రచార కార్యదర్శిగా వడ్లకొండ బాబు, కార్యదర్శిగా ఓరా ఉప్పలయ్య, కోశాధికారిగా బింగి లింగస్వామి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడుగా రేఖ నరేష్ గౌడ్ , అధ్యక్షులుగా రేఖ ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సాగాల యాకేష్, ప్రచార కార్యదర్శిగా బాధవత్ నాగరాజును, కమిటీ సభ్యుడిగా రెడ్డబోయిన నాగార్జున్, కోశాధికారిగా మామిడాల శ్రీకాంత్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, రిజర్వేషన్ తనకు అనుకూలం కాకున్నా స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం దామోదర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరబోయిన ఉప్పలయ్య, గడ్డం వెంకట్ రెడ్డి, రెడ్డబోయిన వీరన్న, రేఖ శ్రీను, రేఖ ఉప్పలయ్య, పెద్దపులి శ్రీను, అజ్మీరా రమేష్ , బింగి అశోక్, బోడపట్ల యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, దేవరకొండ :** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన్ నందు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం లోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రశంసా పత్రం అందించి వారికి సన్మానించడం జరిగింది ఈ వేడుకలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని దేశాన్ని చక్కదిద్దే బాధ్యత గురువులపైనే గురుతర బాధ్యత ఉంటుదని,తల్లి,తండ్రి మొదటి గురువు అయితే ప్రపంచాన్ని ఏలే శక్తి, సామర్థ్యాలను, జ్ఞానాన్ని ప్రసాదించే రెండవ గురువు ఉపాధ్యాయుడు అని కొనియాడారు. ఉపాధ్యాయుడు విద్యార్థులకు చరిత్రను మార్చే విధంగా జ్ఞానాన్ని అందిస్తూ పవిత్రమైనటువంటి విద్యను ఉన్నత శిఖరాలకు చేరే విధంగా తయారు చేయాలని కోరారు అందరికీ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లేటి భాస్కరాచారి వరికుప్పల శీను, రంజాన్ బేగ్ లౌడ్య భాషానాయక్ శేరిపల్లి జయలక్ష్మి, రెడ్డి కోటేశ్వరరావు, తోటపల్లి శ్రీను, ఎండి అబ్దుల్ కలాం, పావురాల కొండల్ యాదవ్, శివగౌడ్, లింగయ్య, అంకం చంద్రమౌళి, తాటికొండ నరసింహ, సిగ శీను, మెరుగు శీను, అద్దంకి శీను మరియు వివిధ పాఠశాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలు పాల్గొన్నారు

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

### సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** 42 శాతం బీసీలకు ఇచ్చాం ఆడపడుచులకూ అధికారాలు విస్తృత చర్చల అనంతరం అధిష్టానానికి లక్ష్మారెడ్డి నివేదిక స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అగ్రతాంబూలం పట్టామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. మహేశ్వరం/ కందుకూరు మండల జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక పేర్లు (3) టీపీసీసీకి అందజేశారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,తో కలిసి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కి జెడ్పీటీసీ అభ్యర్థుల పేర్లు, సామాజిక సమీకరణలను వివరించారు. విజయం తథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, స్థానిక నాయకత్వం, సామాజిక సమీకరణలే తమ అభ్యర్థుల గెలుపునకు దోహదపడతాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. టీ.పీసీసీ ఆదేశాల మేరకు మహేశ్వరం / కందుకూరు మండల అభ్యర్థుల మూడు పేర్లను మంత్రి శ్రీధర్ బాబు,కి.జిల్లా నేతలతో కలిసి జాబితా సమర్పించామని కేఎల్ఆర్ తెలిపారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా. ఎన్నికలకు ముందే సమయత్తం కావాలని పిలుపునిచ్చారు.

# సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం..

ఆర్యవైశ్య జిల్లా నాయకులు వనమా సూరి.

మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ ను సన్మానించిన మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం




**అక్షరవిజేత, మధిర :** మధిర మున్సిపాలిటీ పరిధిలో వైరా రోడ్ లోని వనమా సూరి పెట్రోల్ బంక్ వద్ద మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు వనమా సూరి, పట్టణ అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల) అధ్యక్షులు జి వి, గౌరవాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరుణ్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ చారుగుండ్ల నరసింహమూర్తి, బాణాల శంకరాచారి, విజయ్ కుమార్ లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు వనమా సూరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టు పాత్ర ఎంతో కీలకమైనదని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిగా పని చేస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ పురుషోత్తమరావు, నందిగామ తమన్, జగన్మోహన్రావు, ఇరుకుళ్ళ నాగేశ్వరరావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ, జల్లా రాధాకృష్ణమూర్తి తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# శభాష్ మున్నా భాయ్

గొప్ప ఉదారత చాటుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మున్నా భాయ్

200 గజాల స్థలం కంసాన్ పల్లి గ్రామానికి ధారదత్తం

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు




**అక్షర విజేత షాద్నగర్ :** ఇంతింతై వటుడింతై అన్నట్టు చిన్నప్పటి నుండి కష్టపడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ ఆర్థికంగా స్థిరపడి ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రజల దీవెనలు అందుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మున్నా భాయ్ తన పుట్టిన ఊరు కు ఏదో చేయాలనీ సంకల్పించి ఈ రోజు కంసాన్ పల్లి గ్రామం లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కంసాన్ పల్లి గ్రామం చౌరస్తా లో తన పేరు మీద గల 200 గజాల స్థలం సుమారు 50 నుండి 60 లక్షల ప్రాపర్టీ తన తాత పేరుమీద ఊరికి ఇస్తున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా ఆ స్థలం లో బస్టాండ్ నిర్మాణం చేపట్టి ఇస్తానని మాటిచ్చారు. అలాగే గ్రామం లో ఏ సమస్య ఉన్న తనవంతు సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్నా భాయ్ కు అభినందనలు తెలియజేశారు. అలాగే గ్రామస్తులు మున్నా భాయ్ గొప్ప మనుసును పొగుడుతూ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, రఘు నాయక్, శివశంకర్ గౌడ్, వీర్లపల్లి అన్వార్, కృష్ణ, ముబారక్ అలీ ఖాన్, అశోక్, లో కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ మల్లయ్య, శేఖర్, మాజీ సర్పంచ్ యాదయ్య, సాయ్యిద్, అన్వార్, వాహబ్, యాదగిరి, సత్యం, చెన్నయ్య, శ్రీకాంత్, సురేష్, సోక్రబ్ మరియు గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్పునూర్ గ్రామంలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

పొంచి ఉన్న ప్రమాదం, నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి





**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** రేవల్లి మండల పరిధిలోని తలుపునూరు గ్రామాల్లో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారాయి. చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు వాటి నుంచి వచ్చే మిరుగులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తలుపునూరు గ్రామంలోని అంబేద్కర్ భవనం పక్కన ఉన్న మంచినీటి కులాయి దగ్గర రోడ్డు పక్కనే చేతికందే ఎత్తులో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. దీనిపక్క నుంచే విద్యార్థులు నవజీవాలు నిత్యం జనం వెళ్తుంటారు. దానిచుట్టూ కంచె ఏర్పాటుచేయాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని గ్రామస్థులు వాపోయారు. అలాగే గ్రామపంచాయతీ ఎదురుగా నాగర్ కర్నూలు జిల్లా తురుకుర్తి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కనే ట్రాన్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. అలాగే ఉమ్మడి మండలంలో అక్కడక్కడ ఇళ్ల మధ్యలో రక్షణ లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫురాలు ఉన్నాయని ప్రజల ఆరోపణ ముందు ముందు విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# హైడ్రా పేరిట పేదల నివాసాలను కూల్చవద్దు

## - సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ




హైదరాబాద్: హైడ్రా పేరిట పేదల నివాసాలను కూల్చవద్దని, భూకబ్జాల నుంచి చెరువులు, కుంటలను కాపాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర పార్టీ నేతలు డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, నాయకులు కె. గోవర్ధన్, పీఓడబ్ల్యూ కన్వీనర్ సంధ్య, ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షురాలు అనురాధ మాట్లాడారు. హైదరాబాద్ నగరాన్ని కబ్జాల నుంచి రక్షించడానికి రూపొందించిన హైడ్రాను నిరుపేదలు, బస్తీవాసులపై ప్రయోగించి వారికి నివాసాలు, జీవనోపాధి లేకుండా చేసే విధానాలను నిలిపివేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల వరకు వెంటనే రుణమాఫీ చేయాలని, రామగుండం రాడార్ కేంద్రం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ ప్రదాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానంపైన తప్పుడు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆంపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ గురువారం కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ జి.అంజయ్యను కలిసిన ఆయన ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

# వంచించిన చంద్రబాబు.. దగాపడ్డ రైతన్న

కూటమి నేతల అవమానాలు.. ఛీత్కారాలు

హామీలు అటకెక్కించి దారుణంగా వంచించిన చంద్రబాబు

ప్రభుత్వాన్ని నిలదీస్తున్న అన్నదాతలపై నోరు పారేసుకుంటున్న కూటమి నేతలు

కుక్కలకున్న విశ్వాసం రైతులకు లేదని ఎమ్మెల్యే కొలికపూడి వివాదాస్పద వ్యాఖ్యలు

సూపర్ సిక్స్ ఊసేలేదు.. రైతు భరోసాకూ మంగళం

రైతులకు మళ్లీ కష్టాలు.. 'క్యూ' కట్టిన పాస్ పుస్తకాలు

**వైఎస్ జగన్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, సబ్సిడీలు తదితర ప్రభుత్వ సేవలన్నీ అందించగా.. టీడీపీ ప్రభుత్వం రావడంతో రైతుల పరిస్థితి మళ్లీ తలకిందులైంది. గతంలో చంద్రబాబు పాలనలో వారు ఎదుర్కొన్న కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. సబ్సిడీ శనగ విత్తనాల కోసం పేర్లు నమోదు చేసుకునేందుకు గురువారం కర్నూలు జిల్లా మద్దికెరలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతులు బారులుదీరారు. ఎంతసేపు నిరీక్షించినా ఉపయోగం లేకపోవడంతో.. చివరకు పాస్‌పుస్తకాలను క్యూలైన్‌లో పెట్టారు.**

అమరావతి : అన్నదాతలకు మళ్లీ కష్టకాలం దాపురించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు తమ పట్ల కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తుండడం పట్ల రైతుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఐదేళ్లుగా వారికి ఎంతగానో అక్కరకొచ్చిన రైతు సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా చాప చుట్టేస్తుండడంతో వారి భవిష్యత్ అగమ్య గోచరంగా తయారైంది. మరొక వైపు హామీల అమలుపై నిలదీస్తోన్న రైతన్నలపై కూటమి నేతలు ఇష్టానుసారం నోరు పారేసుకుంటున్నారు. 'కుక్కలకున్న విశ్వాసం రైతులకు లేదంటూ హేళనగా మాట్లాడిన తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై రాష్ట్రంలోని రైతులు, రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే పదవి నుంచి ఆయన్ను సస్పెండ్ చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి రైతుల పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. 'రైతులన్నా, వ్యవసాయం అన్నా తనకు గిట్టదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలు సందర్భాల్లో నిరూపించుకున్నారు. విద్యుత్ బకాయిల కోసం రోడ్డెక్కితే అన్నదాతల గుండెల్లో తూటాలు దింపి గుర్రాలతో తొక్కించిన వ్యక్తిలో మార్పు వస్తుందని భావించడం అత్యాశే అవుతుంది' అని నాటి ఘటనను గుర్తు చేసుకుని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రతి రైతుకు రూ.20 వేల సాయమేది?

ఇప్పుడు అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామంటూ సూపర్ సిక్స్ హామీల పేరుతో కూటమి నేతలు రైతులను నమ్మించారు. కానీ పగ్గాలు చేపట్టి నాలుగు నెలలు కావస్తున్నా ఒక్కటంటే ఒక్క హామీ అమలు చేసిన పాపాన పోలేదు. అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో 76 లక్షల మంది రైతులు ఉన్నారు. వారిలో సన్న, చిన్నకారు రైతులే 68 లక్షల మంది. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాల్సి ఉంది. ఈ లెక్కన ఏటా రూ.15,214 కోట్లు జమ చేయాలి. కేంద్ర ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన వారం రోజుల్లోనే పీఎం కిసాన్ కింద తొలి విడతలో 40.91 లక్షల మందికి రూ.824.61 కోట్లు జమ చేసింది. రెండో విడత ఈ నెల 5న జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో మాత్రం కూటమి ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు కనీసం ఒక విడత సాయం కూడా జమ చేయలేదు. పెట్టుబడి కోసం రైతులు రూ.3%-%5 చొప్పున వడ్డీలకు ప్రైవేటు వ్యాపారస్తుల నుంచి అప్పులు చేయాల్సిన అగత్యం వచ్చింది.

### పరిహారం అందక పడరానిపాట్లు

రైతులపై పైసా భారం పడకుండా ఐదేళ్ల పాటు నోటిఫై పంటలకు యూనివర్సల్ కవరేజ్ కల్పిస్తూ ఉచిత పంటల బీమా పథకాన్ని గత జగన్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. ఈ పథకం ద్వారా ఏటా ఏ సీజన్‌లో జరిగిన నష్టానికి సంబంధించిన బీమా పరిహారాన్ని ఆ మరుసటి ఏడాది అదే సీజన్ ప్రారంభంలోనే ఇస్తూ రైతులకు అండగా నిలిచింది. 2019%-%23 మధ్య 54.55 లక్షల మందికి రూ.7,802.05 కోట్ల బీమా పరిహారం చెల్లించింది. 2023%-%24 సీజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. రైతుల వాటాతో సహా రాష్ట్ర ప్రభుత్వ వాటా మొత్తం రూ.1278.80 కోట్ల ప్రీమియం మొత్తాన్ని జమ చేసే సమయంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ బకాయిలు చెల్లించకుండా ఎగనామం పెట్టడంతో ఆ సీజన్‌కు సంబంధించి పంట నష్టపోయిన 15 లక్షల మంది రైతులకు రూ.1,568 కోట్ల బీమా పరిహారం అందకుండా పోయింది. జాతీయ స్థాయిలో ప్రశంసలందుకున్న ఈ పథకాన్ని ప్రస్తుత రబీ సీజన్ నుంచి నిలిపి వేస్తున్నట్టు ప్రభుత్వం చేసిన ప్రకటన రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కంపెనీలు నిర్ధేశించే ప్రీమియం మొత్తం (8 శాతం)లో ఖరీఫ్‌లో 2 శాతం, రబీలో 1.5 శాతం చొప్పున రైతులు చెల్లించాల్సి ఉంటుంది. 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. ఈ లెక్కన ఏటా రూ.800 కోట్ల నుంచి రూ.1,000 కోట్ల వరకు భారం పడనుండడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.

### ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలూ ఎగ్గొట్టారు..

2023 ఖరీఫ్ సీజన్‌లో పంటలు నష్టపోయిన 10.44 లక్షల మందికి రూ.1289.57 కోట్లు జమ చేసేందుకు గత జగన్ ప్రభుత్వం ఏర్పాట్లు చేయగా, కోడ్ సాకుతో కూటమి నేతలు అడ్డుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఈసీ అనుమతితో 8.89 లక్షల మంది రైతులకు రూ.1,126.31 కోట్లు జమ చేశారు. వివిధ రకాల సాంకేతిక కారణాల వల్ల 1.54 లక్షల మందికి రూ.163.12 కోట్లు జమ కాలేదు. ఈ బకాయిల కోసం వ్యవసాయ శాఖ పంపిన ప్రతిపాదనలను కూటమి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసింది. మరో పక్క 2023%-%24 రబీ సీజన్‌లో 6 జిల్లాల్లోని 87 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు గుర్తించారు. పోలింగ్ అనంతరం ఈసీ అనుమతితో పంట నష్టం తుది అంచనాలు తయారు చేశారు. 2.52 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 2.32 లక్షల మంది రైతులకు రూ.164.05 కోట్లు చెల్లించాలని లెక్క తేల్చారు. ఈ మొత్తాన్ని వైఎస్సార్ రైతు భరోసాతో పాటు జూన్‌లో జమ చేసేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం సంకల్పించింది. కాగా ఈ కరువు సాయం కోసం పంపిన ప్రతిపాదనలను సైతం కూటమి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసింది. 2023%-%24 సీజన్‌కు సంబంధించి రూ.327.71 కోట్ల కరువు బకాయిలు 3.91 లక్షల మంది రైతులకు అందకుండా చేసి, వారి నోట్లో మట్టికొట్టింది. దారంగా ఆదుకోవాల్సింది పోయి కోతలు ఒకపక్క వరదలు, మరో పక్క తీవ్ర వర్షాభావ పరిస్థితుల ఉన్న రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ కష్టకాలంలో రైతులను ఊదారంగా ఆదుకోవాల్సింది పోయి అంచనాలను కుదించి అడ్డగోలుగా పరిహారం ఎగవేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కింది. జూలైలో కురిసిన వర్షాలకు తొలుత 16 జిల్లాల్లో 1.65 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా గుర్తించారు. చివరికి దానిని 4 జిల్లాల్లో 54 వేల ఎకరాలకు పరిమితం చేశారు. 29,944 మంది రైతులకు రూ.37.33 కోట్లు పరిహారం చెల్లించాలని లెక్క తేల్చారు. కానీ ఆచరణకు వచ్చేసరికి కేవలం 23 వేల మందికి మాత్రమే రూ.25.75 కోట్లకు కుదించేశారు. సాంకేతిక కారణాల సాకుతో ఐదారు వేల మందికి ఆరు కోట్లకుపైగా జమ కావాల్సిన పరిస్థితి నెలకొంది. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలు, వరదలకు తొలుత 5.93 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయినట్టుగా లెక్క తేల్చారు. పంటలతో పాటు పాడి, ఆక్వా, మత్స్యకారులకు కలిపి రూ.557 కోట్ల పరిహారం ఇవ్వాలని అంచనా వేశారు. ఆచరణకు వచ్చేసరికి 2.15 లక్షల మందికి మాత్రమే రూ.319.59 కోట్లుగా కుదించేశారు. సాంకేతిక కారణాలతో 50 వేల మందికి రూ.100 కోట్లకు పైగా జమ కావాల్సి ఉంది. మరో పక్క వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రాయలసీమ రైతులకు అధిక వర్షాల సాకుతో కరువు సాయం ఊసెత్తడం లేదు.

### వైఎస్ జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే..

ప్రస్తుతం వైఎస్ జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే.. జూన్‌లో తొలి విడత వైఎస్సార్ రైతు భరోసా సాయం అందేది. గత సీజన్ మాదిరిగానే ఈ ఏడాది కూడా 53.58 లక్షల మందికి మే నెలలో రూ.7500, అక్టోబర్‌లో రూ.4000 చొప్పున జమ చేసేవారు. 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన బీమా పరిహారం సైతం తొలి విడత భరోసా సాయంతో కలిపి అందించేవారు. ఈ లెక్కన రెండు విడతల్లో కలిపి రూ.6 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం, 23 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రూ.1,568 కోట్ల బీమా పరిహారం రైతుల ఖాతాలకు జమయ్యేది. ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంబంధించిన కరువు సాయం బకాయిలు రూ.327.71 కోట్లు కూడా జమయ్యేవి. ఇలా దాదాపు రూ.8,058 కోట్లు రైతుల ఖాతాలకు చేరేది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో పరిహారం జమయ్యేది.


### కొలికపూడిని సస్పెండ్ చేయకపోతే ఉద్యమిస్తాం

ఎమ్మెల్యేగా 100 రోజులు కూడా పూర్తి కాకముందే ఆడ వారిని లైంగిక వేధింపులకు గురి చేస్తూ, రైతులను కుక్కలతో పోల్చిన ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును తక్షణమే ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలి. టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలి. అలా చేయని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు, పోరాటాలను ఉధృతం చేస్తాం. పోతిరెడ్డి భాస్కర్, ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్ జిల్లా

### దుర్మార్గపు వ్యాఖ్యలవి

భారతదేశంలో రైతులను అన్నదాతగా అందరూ దైవంలా కొలుస్తుంటారు. అటువంటి రైతులను తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కుక్కలతో పోల్చడం దుర్మార్గం. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ప్రతి రైతు స్పందించాల్సిన అవసరం ఉంది. రైతులకు ఎమ్మెల్యే కొలికపూడి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి. ట బొప్పన సుబ్బారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్, హుకుంపేట, తూర్పుగోదావరి జిల్లా హామీల మాటేమిటి? సూపర్ సిక్స్‌లో ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైంది. ఖరీఫ్ సీజన్ కూడా ముగిసిపోయింది. అయినా ఒక్క విడత పెట్టుబడి సాయం కూడా జమ చేయలేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు పెట్టుబడి కోసం నానా అగచాట్లు పడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, రైతులను అవహేళన చేస్తూ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అవమానకరంగా మాట్లాడడం దుర్మార్గం. రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రైతుల తరపున ఆందోళన చేస్తాం.

# రెడ్ మార్కింగ్‌లో లక్షన్నర ఇండ్లు? కలవరపెడుతున్న మూసీ సుందరీకరణ మ్యాప్!




**రివర్ బెడ్ పరిధిలో ఐదారు వేల లోపు నిర్మాణాలే**

**బఫర్‌జోన్ దాకా విస్తరిస్తే భారీ సంఖ్యలో కూల్చివేతలు**

**ఇప్పటికే రివర్‌బెడ్ పరిధిలో మొదలైన కూల్చివేతల పర్వం**

**సుందరీకరణ ప్రాజెక్టులో కనిపించని భూసేకరణ ప్రక్రియ**

**నేలకూల్చే నిర్మాణాల లెక్కపై స్పష్టత ఇవ్వని యంత్రాంగం**

తెలంగాణలోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణే తమ ధ్యేయమని రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్తున్నది. హైడ్రా ఏర్పాటుకు దీన్ని ఒక కారణంగా కూడా చూపిస్తున్నది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నందునే చెరువులు, మూసీ తీరంలో ఇండ్లను కూల్చివేస్తున్నట్టు అది సమర్థించుకుంటున్నది. అయితే ఒకవైపు ప్రభుత్వ స్థలాలను కాపాడటమే తన లక్ష్యమని చెప్తూ పేదల ఇండ్లను బుల్డోజర్లతో కూలగొడుతున్న ప్రభుత్వం మరోవైపు అత్యంత విలువైన ప్రభుత్వ భూములపై పెద్దలు కన్నేస్తే మిన్నకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కొండొకచో హైదరాబాద్‌లోని వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని బడావ్యాపారులకు, పాలకపార్టీ ముఖ్యులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విమర్శలూ వినవస్తున్నాయి. దేశంలోనే పేరుమోసిన, రాహుల్‌గాంధీ నిత్యం విమర్శించే వ్యాపారవేత్త గౌతమ్ అదానీ బుధవారం హైదరాబాద్‌కు రావడం, రాష్ట్ర రెవెన్యూ మంత్రితో రహస్య సమావేశం జరపడం ఈ విమర్శలకు బలంచేకూరుస్తున్నది. మూసీ సుందరీకరణలో భాగంగా దాదాపు లక్షన్నర ఇండ్లు నేలమట్టం కాబోతున్నాయా? మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) రూపొందించిన గూగుల్ మ్యాప్‌ను పరిశీలిస్తే ఈ సందేహమే కలుగుతున్నది. ఈ మ్యాప్ ప్రకారం.. ఎఫ్ఆర్ఎల్ (ఫుల్ రివర్‌లెవల్) గీతలోపు ఉన్న నిర్మాణాలే పుట్టగొడుగుల్లా కనిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అక్కడి నుంచి బఫర్‌జోన్‌ను లెక్కిస్తే, దాని పరిధిలోకి వచ్చే వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. దీంతో సుందరీకరణ ప్రాజెక్టు తమ పాలిట పిడుగుగా మారుతుందనే ఆందోళన వారిలో వ్యక్తమవుతున్నది. రెవిన్యూ, నీటిపారుదల వంటి పలు శాఖలతో సమన్వయం చేసుకొంటూ ఎంఆర్‌డీసీఎల్ అధికారులు రూపొందించిన మ్యాప్ ప్రకారం.. హిమాయత్‌సాగర్ నుంచి వచ్చే అవుట్‌ఫ్లో, ఉస్మాన్‌సాగర్ (గండిపేట) నుంచి వచ్చే అవుట్‌ఫ్లో వేర్వేరుగా ప్రవాహ మార్గాల్లో వచ్చి లంగర్‌హౌస్ సమీపంలో ఒకే మార్గంగా కలుస్తాయి. అక్కడినుంచి మూసీ నది నల్లగొండ జిల్లాలోనూ ప్రవహించి.. ఆపై కృష్ణా నదిలో కలుస్తుంది. ఉస్మాన్‌సాగర్ నుంచి లంగర్‌హౌస్ సమీపంలోని బాపూఘాట్ వరకు సుమారు 11.7 కిలోమీటర్ల మేర మూసీ ప్రవహిస్తుంది. అదేవిధంగా ఈసా నది హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు దాదాపు తొమ్మిది కిలోమీటర్ల మేర ప్రవహిస్తుంది. ఆపై రెండూ కలిసే ప్రవహించే మార్గంలో సుమారు 45 కిలోమీటర్ల వరకు అంటే గౌరెల్లి వరకు ఎంఆర్‌డీసీఎల్ అధికారులు మ్యాప్‌ను రూపొందించారు.

### భయపెడుతున్న బఫర్‌జోన్

ఎంఆర్‌డీసీఎల్ అధికారులు రూపొందించిన మ్యాప్‌లో రెండు నదుల ప్రవాహ మార్గం అవుటర్ రింగు రోడ్డు వరకు దాదాపు 54 కిలోమీటర్ల మేర ఉన్నది. మూసీ రివర్ బెడ్‌ను అధికారులు రెడ్ మార్క్‌తో గుర్తించారు. అందుకే ఇటీవల కూల్చివేసిన ఇండ్లతోపాటు ఇప్పటికే వేలాది ఇండ్లపై రెడ్ మార్కుగా ఆర్‌బీ-ఎక్స్ (రివర్ బెడ్)ను ముద్రించారు. ఈ రెడ్ మార్కును పరిశీలిస్తే, రంగారెడ్డి-హైదరాబాద్-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో గరిష్ఠంగా ఐదు వేల నిర్మాణాల వరకు వస్తాయని ప్రాథమిక అంచనా. రివర్ బెడ్‌లో ఉన్న ఈ నిర్మాణాల కూల్చివేత ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. మ్యాప్‌లో సూచించిన మరో బ్లూ మార్క్ ఎఫ్ఆర్ఎల్ (ఫుల్ రివర్ లెవల్) అంటే గరిష్ఠ నదీ ప్రవాహాన్ని సూచిస్తుంది. దీని పరిధిలోని నిర్మాణాలను చూస్తుంటే 'అమ్మో%ౌ% ఇన్ని నిర్మాణాలను తొలగించాలా?' అనే భావన కలుగుతుంది. ఎఫ్ఆర్ఎల్ నుంచి నిబంధనల ప్రకారం బఫర్‌జోన్ 30 మీటర్ల మేర ఉంటుంది. ప్రస్తుతానికి అధికారులు మ్యాప్‌లో బఫర్‌జోన్‌ను గుర్తించలేదు. దీనిని కూడా గుర్తిస్తే ఎన్ని వేల నిర్మాణాలను తొలగించాల్సి వస్తుందో అంతుబట్టడం లేదు. సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా నదీ మార్గం వెంట పెద్ద ఎత్తున రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో మార్గాలు, ఆకాశహర్మ్యాలు నిర్మిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. ఈ లెక్కన ముమ్మందు బఫర్‌జోన్‌ను కూడా స్వాధీనం చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే జరిగితే 54 కిలోమీటర్ల మేరలో లక్షన్నర వరకు నిర్మాణాలు ఉండొచ్చని మూసీపై అధ్యయనం చేస్తున్న నిపుణుడు ఒకరు అభిప్రాయపడ్డారు. అధికారులు మాత్రం ప్రస్తుతం రివర్‌బెడ్‌కు మాత్రమే పరిమితం అవుతున్నామని చెప్తున్నారు. ముమ్మందు రేవంత్ సర్కారు అడుగులు ఎలా ఉంటాయనేది ఎవరికీ అంతుబట్టడం లేదు. ఇందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ గతంలో చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. ఎందుకంటే ఆయన గతంలో పలు మీడియా ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ%ౌ% తొలుత కేవలం ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తామని, ఆపై బఫర్‌జోన్‌కు వెళ్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు హైడ్రా చేపట్టిన కూల్చివేతల్లో ఎఫ్‌టీఎల్‌తోపాటు బఫర్‌జోన్ నిర్మాణాలు కూడా ఉన్నాయి. ఒక్కసారి బుల్డోజర్‌కు మార్గం సుగమం అయిందంటే రివర్‌బెడ్, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ అనే తేడా ఉండదనేది హైడ్రా కూల్చివేతలతోనే స్పష్టమైంది. అందుకే అసలు మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో ఎన్ని నిర్మాణాలను సేకరిస్తారు? ఎన్ని మీటర్ల మేర సుందరీకరణ చేపడతారు? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని మూసీపై అధ్యయనం చేస్తున్న నిపుణులు డిమాండు చేస్తున్నారు.

### హుడా అనుమతులున్నా రెడ్ మార్కులోనే!

మూసీ రివర్ బెడ్‌లో ఉన్న నిర్మాణాలు అక్రమమంటూ ప్రభుత్వం వాటిని నేలమట్టం చేస్తున్నది. ఇప్పటివరకు కూల్చివేసిన 150 నిర్మాణాలకు పెద్దగా అనుమతులు లేవని తెలిసింది. దీంతో ప్రభుత్వం వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని, వారిలో కొందరిని ఒప్పించి ఇండ్లను కూల్చివేసింది. కానీ, హైదర్‌షాకోట్, అత్తాపూర్, దిగువన ఉన్న నాగోల్ పరిసర ప్రాంతాల్లోని వేలాది నిర్మాణాలకు నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయి. దశాబ్దాలుగా వారంతా ఆస్తిపన్ను, నీటిబిల్లు, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నారు. అంతేకాదు, లంగర్‌హౌస్ పరిసర ప్రాంతంలో ఏకంగా హుడా లేఅవుట్‌లో దశాబ్దాల క్రితం చేపట్టిన నిర్మాణాలకు సైతం రెడ్‌మార్కు వేశారు. అంటే గతంలో అనుమతులు ఉన్నవే రివర్‌బెడ్‌లో ఉంటే, దాని అవతల ఉండే ఎఫ్ఆర్ఎల్, బఫర్‌జోన్ పరిస్థితి ఏమిటనేది అంతుబట్టడం లేదు.

## మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు

# ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా



వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్దకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

**షుగర్ పూర్తిగా మాయం..**

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

**చర్మ సమస్యలకు..**

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.


**జుట్టు పెరిగేందుకు..**

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

**ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..**

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

# గుండె జబ్బులు రావొద్దంటే ఇవి తినాల్సిందే..! ఇంకా ఎన్ని లాభాలో తెలుసా..?



పిస్తాపప్పులు అనేక పోషకాలను అందించే అద్భుత ఆహారం. వీటి ద్వారా శరీరానికి ఆరోగ్యం, కంటి ఆరోగ్యం, హృదయ ఆరోగ్యం, మెదడు ఆరోగ్యం పెరుగుతాయి. విటమిన్ 6, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు వంటి పోషకాలు ఇందులో అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి, అనేక రుగ్మతల నుండి రక్షిస్తాయి. పిస్తాపప్పులలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. పిస్తాపప్పులలో ఉండే విటమిన్ 6 రక్తంలో హిమోగ్లోబిన్ పెరగడానికి సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ పెరిగితే శరీర కణాలకు ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుంది. ఆక్సిజన్ సరిపడా అందడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. రోగనిరోధక శక్తి బలపడటానికి పిస్తాపప్పులు సహకరిస్తాయి. దీని వల్ల చిన్న చిన్న వైరల్ వ్యాధుల నుంచి శరీరం రక్షించబడుతుంది. ఒక అమెరికన్ విశ్వవిద్యాలయం. చేసిన అధ్యయనం ప్రకారం పిస్తాపప్పులు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తేలింది. పిస్తాపప్పులలో లుటిన్, జియాక్సంతిన్ అనే సూక్ష్మపోషకాలు ఉంటాయి. గుడ్లలో కేవలం లుటిన్ మాత్రమే ఉంటుంది. కానీ పిస్తాపప్పులలో రెండు సూక్ష్మపోషకాలు కలిసి పనిచేస్తాయి. ఇవి కంటి రెటీనా ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైనవి. కంటి చూపు మందగించకుండా చూసుకోవాలంటే పిస్తాపప్పులు సహాయపడతాయి. వయస్సు పెరుగుతున్నప్పుడు వచ్చే మాక్యులర్ డిజనరేషన్ వంటి కంటి సమస్యలు తగ్గడానికి ఇది సహకరిస్తుంది. పిస్తాపప్పులలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మంచి కొవ్వులు అయిన మోనో, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అదనంగా శరీరంలోని శక్తి స్థాయిని పెంచటానికి కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. ఆరోగ్యవంతమైన జీవనవిధానాన్ని అలవర్చుకోవాలంటే పిస్తాపప్పులు ఖచ్చితంగా తినాలి. వృద్ధాప్యంలో దృష్టి మందగించడాన్ని చాలా మంది ఎదుర్కొంటారు. ఈ సమస్యను తగ్గించడంలో పిస్తాపప్పులు సహాయపడతాయి. 57 గ్రాముల పిస్తాపప్పులను 12 వారాల పాటు నిరంతరం తినడం వల్ల రెటీనా ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధనలు వెల్లడించాయి. రెటీనా బలంగా ఉంటే కంటి చూపు క్రమంగా మెరుగవుతుంది. దీని వల్ల వృద్ధులు తమ దైనందిన జీవితంలో తక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పిస్తాపప్పులను ఆహారంలో చేర్చడం మంచిది. పిస్తాపప్పులలో ఉండే మరికొన్ని పోషకాలు మెదడుకు మేలు చేస్తాయి. జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలు తగ్గించడంలో పిస్తాపప్పులు ఉపయోగపడతాయి. మతిమరుపు, అల్జీమర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి ఇవి సహాయపడతాయి. మెదడు ఉత్తమంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలను పిస్తాపప్పులు అందిస్తాయి. రోజూ కొంతమేర పిస్తాపప్పులను తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. విద్యార్థులు, వృద్ధులు సమానంగా దీని ప్రయోజనాలను పొందగలుగుతారు.

# లో బీపీ ఉందా..? అందుకు కారణాలు ఏమిటి, దాని లక్షణాలు, ఏ ఆహారం తినాలో తెలుసుకోండి..!

ప్రస్తుతం చాలా మందికి హైబీపీ వస్తున్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొందరు లో బీపీతో కూడా బాధ పడుతుంటారు. లో బీపీ సమస్య ఉంటే కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. లో బీపీ సమస్య వచ్చేందుకు కూడా కొన్ని కారణాలు ఉంటాయి. అయితే లక్షణాలు లేకుండా లోబీపీ ఉంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదని, కానీ లక్షణాలతో లో బీపీ ఉంటే మాత్రం కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీహైడ్రేషన్ బారిన పడిన వారిలో సహజంగానే లో బీపీ వస్తుంటుంది. శరీరంలోని ద్రవాలు వేడి లేదా పలు ఇతర కారణాల వల్ల త్వరగా ఖర్చవుతాయి. దీంతో ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా డీ హైడ్రేషన్ బారిన పడతారు. ఇలాంటి సమయాల్లో లో బీపీ వస్తే మాత్రం చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కారణాలు ఇవే..**

కొందరు రోజంతా ఎలాంటి పనిచేయకుండా బద్దకంగా ఉంటారు. లేదా నిరంతరం కంప్యూటర్ ఎదుట కూర్చుని పనిచేస్తూ ఎలాంటి వ్యాయామం కూడా చేయరు. అలాగే నిద్ర కూడా ఎక్కువగా పోతుంటారు. అతిగా నిద్రిస్తుంటారు. దీంతో శరీర హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉండదు. ఇది లో బీపీకి దారి తీస్తుంది. గర్భంతో ఉన్న మహిళలు కూడా కొన్ని సార్లు లోబీపీ బారిన పడే అవకాశాలు ఉంటాయి.



గర్భంతో ఉన్న సమయంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత కొన్ని సార్లు ఏర్పడుతుంది. దీంతో రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల బీపీ తగ్గుతుంది. అయితే ఎలాంటి లక్షణాలు లేకుండా లో బీపీ ఉంటే కంగారు పడాల్సిన పనిలేదు. కానీ ఏవైనా లక్షణాలు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

**లక్షణాలు..**

వయస్సు మీద పడడం, గుండె సంబంధిత సమస్యలు ఉండడం, గుండె సాధారణం కన్నా తక్కువ వేగంగా కొట్టుకోవడం, హార్ట్ ఫెయిల్యూర్ అవడం, థైరాయిడ్ సమస్యలు, షుగర్ లెవల్స్ పడిపోవడం, పోషకాహార లోపం వంటి కారణాల వల్ల కూడా లోబీపీ వస్తుంది. లోబీపీ వచ్చిన.ప్పుడు కొందరిలో లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో లక్షణాలు కనిపిస్తాయి. లో బీపీ ఉన్నవారిలో తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి స్పృహ కోల్పోతున్నట్లు అవుతుంది. కంటి చూపు మసకగా మారుతుంది. తీవ్రమైన అలసట, నీరసం వస్తాయి. వికారంగా ఉంటుంది. చేసే పనిమీద ధ్యాస పెట్టడం కష్టంగా మారుతుంది. ఆందోళన, కంగారు ఉంటాయి. శరీరం చల్లగా మారుతుంది. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తూ బీపీ తక్కువగా ఉంటే మాత్రం కచ్చితంగా చికిత్సను తీసుకోవాల్సి ఉంటుంది.

**తీసుకోవాల్సిన ఆహారం..**

లో బీపీ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాలి. అలాగే పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. హైబీపీ మాదిరిగా లోబీపీ మరీ అత్యంత ప్రమాదకరం ఏమీ కాకపోయినా లక్షణాలు తరచూ కనిపిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకూడదు. ఇక లో బీపీ ఉన్నవారు సోడియం ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా కాస్త ఉప్పు వేసి వేయించిన పల్లీలు, బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు వంటివి తినాలి. అలాగే ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సముద్రపు ఉప్పు లేదా హిమాలయన్ సాల్ట్‌ను ఉపయోగించాలి. నీళ్లను ఎక్కువగా తాగుతుండాలి. ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే కొబ్బరి నీళ్లను సేవించాలి. పండ్ల రసాలను తాగుతున్నా ఫలితం ఉంటుంది. మోతాదులో టీ, కాఫీలను తాగవచ్చు. డార్క్ చాకొలెట్‌లను తింటే వాటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ బీపీని కంట్రోల్ చేస్తాయి. ఇలా లో బీపీ ఉన్నవారు పలు జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

# పరిధి దాటని తెలుగు కవిత



నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం. ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, త మిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. 'పద్ధతులను/ధోరణులను' అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం. ఎప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. పాత అంశాలనే వస్తువులుగా స్వీకరించినా శైలిలో గాని, శిల్పంలో గాని ఏదైనా కొత్తదనాన్ని ప్రవేశపెడితే, అది కొంతవరకు నయం. అలా కానిపక్షంలో కొంతకాలం తర్వాత మన కవిత్వంలో మొనాటనీ (ఏకరూపత తాలూకు విసుగు) ఏర్పడుతుంది. శిల్పంలో విశిష్టతను సాధించడం కష్టమైన పని. కానీ, శ్రేష్ఠమైన శిల్పం వల్లనే కవిత్వానికి గరిమ సిద్ధిస్తుంది. ఒక వ్యక్తిని కవిగా చేసేది శిల్పమే. శిల్పశ్రేష్ఠత ప్రతిభకు నిదర్శనం అన్నది వివాదరహితమైన విషయం. మంచి వస్తువును స్వీకరించేందుకు ప్రతిభ అవసరం లేదని కూడా చెప్పవచ్చు. మంచి వస్తువును ఎంచుకుని దాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతిభ ఉంటుంది కానీ, కేవలం వస్తువును ఎంపిక చేసుకోవడంలోనే ఉండదు. కవిత్వం కోసం మంచి వస్తువులను స్వీకరిస్తే అది కవిని 'మంచి వ్యక్తి'గా, లేదా అభ్యుదయ వ్యక్తిగా నిలబెట్టే అవకాశముంది. శిల్పం చాలా ముఖ్యమైనదని చెప్పినంత మాత్రాన వస్తువును చిన్నచూపు చూసే అవసరం లేదు. వస్తువు, శిల్పం రెండూ బాగుండాలి. కానీ, మనం అనుకునేవే మంచి వస్తువులు కానవసరం లేదని గ్రహించాలి. కళ, శిల్పం అనే మాటలు ఇవాళ తిట్టుపదాలైపోయి, వస్తువు, సామాజికతలు అధిక అభిమానాన్ని చూరగొంటున్నాయి. ఒకవేళ సామాజికత అవసరం అని చెప్పినా, అది ఒకే రకమైనదిగా ఎందుకుండాలి? బడుగు జీవుల మీద సహానుభూతితో రాయడం, సంపన్నులనూ దోపిడీదారులనూ విమర్శిస్తూ, నిరసిస్తూ రాయడం, లోకంలోని అన్యాయాలను అపసవ్యతలను చీల్చి చెండాడటం వీటిని మాత్రమే సామాజికతతో కూడిన రచనా విధానాలుగా పరిగణించాలా? సమాజంతో సంబంధం కలిగి ఉన్న మరెన్నో ఇతర విషయాలను కవితా వస్తువులుగా ఎన్నుకుంటే, సామాజికతను చొప్పించడంతో పాటు వైవిధ్యాన్ని చూపినవాళ్లమవుతాం. ఉదాహరణకు, ఏనుగు నరసింహారెడ్డి రాసిన 'గాయపడ్డాకే' అనే కవితను పరిశీలిద్దాం. అందులోని కొన్ని పంక్తులను ఇక్కడ ఇస్తున్నాను.

**చదవండి:** దారిలో నడుస్తుంటే 'చక్కగా నడవరాదా' అంటారొకరువాహనం మీద పోతుంటే డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే నీకు బేరం చేయడం వచ్చా అని దెప్పిపొడుస్తుంది ఆవిడ అన్ని చురకత్తుల్ని తప్పించుకోవాలనుకుంటాను చివరికి గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా? ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్‌గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని %ఋుతీఅవ్ఎం% ని ఆనందించండి. ఫుట్ పాత్ మీదనుండి రోడ్డుమీదికి అడుగు వేస్తూ, పెద్ద వానచినుకులను సామూహిక ఆత్మహత్యల నుండి రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను ఆభిజాత్యం అతిగా వున్న చినుకులు పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి తమను తాము అంతమొందించుకుంటాయి మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ నల్లని గుడ్డమీద పడుతై సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, (లాగా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన! అదేవిధంగా మరి అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలా మంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్‌గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.

# సింధు గంగా.. రెండింటిలో ఏ నది పెద్దది?





పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం నుండి, సింధు నది వార్తల్లో నిలిచింది. దాదాపు 3000 కిలోమీటర్ల పొడవున్న ఈ నదిని పాకిస్తాన్ జీవనాధారంగా పరిగణిస్తారు. గంగా నదిని భారతదేశం జీవనాధారంగా పరిగణిస్తున్నట్లే.. కోట్ల విలువైన వ్యాపారం సింధు నది నీటితోనే నడుస్తుంది. సింధు - గంగా నది రెండింటిలో ఏ నది పెద్దది? ఏ నది నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది? రెండు నదుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

1 / 6

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.

2 / 6

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

3 / 6

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

4 / 6



గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

5 / 6

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

## ఒక ఉద్యోగి వారంలో ఎన్ని గంటలు పనిచేయగలడు

# నిజంగా 90 గంటలు వర్క్ చేస్తే బతుకుతాడా?



ఓ జాతీయ బ్యాంక్‌లో ఉద్యోగం వస్తే ఎంత బాగుంటుంది. పైగా అందులో వెంటవెంటనే పదోన్నతులు వచ్చేస్తే విన్నవాళ్లకి ఈర్ష్య కలిగేంత అదృష్టంగా తోస్తుంది. కానీ పని ఒత్తిడి వల్ల అదే బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకుంటే? ఓ యాభై ఏళ్ల క్రితం వరకట్న హత్యల గురించి వార్తలు వినిపిస్తే, ఇప్పుడు పని ఒత్తిడితో ఇలాంటి మరణాల వార్తలు ఎక్కువవుతున్నాయి. సమాజంలో అంతా సవ్యంగా ఉందని ఎలా అనుకోగలం? చదువుతోనో, మహిళలకు ఉద్యోగ స్వేచ్ఛతోనో మనలో పరిపక్వత వచ్చేసిందని ఎలా సంబరపడగలం? అందుకే మరోసారి వృత్తిగత-వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయం గురించి మాట్లాడుకోవాల్సిందే! లేకపోతే సంస్థలు, వ్యాపారవేత్తల విజయం కోసం పాటుపడే బడుగు జీవులకు ఆ లాభాల్లో వాటా ఎలాగూ దక్కదు సరికదా%ా% సాయంకాలపు షికార్లు, పిల్లల కబుర్లు, ఇష్టమైన పాటలు, అనుబంధాలు, ఆరోగ్యాలూ అన్నీ చేజారిపోతాయి. నష్టాల పేరుతోనో, వ్యవస్థీకరణ అంటూనో అదే సంస్థ చేయి విదిలించిన రోజు తన భవిష్యత్ గడ్డివాములా చిటికెలో కాలిపోవడం కనిపిస్తుంది. 'మీతో ఆదివారాలు కూడా పనిచేయించుకునే అవకాశం లేకపోవడం దురదృష్టం. అయినా ఇంటికి వెళ్లి ఏం చేస్తారు? ఎంతసేపని పెళ్లాం మొహం చూస్తూ కూర్చుంటారు? నేనైతే వారానికి 90 గంటలు పనిచేస్తాను' దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కంపెనీ చైర్మన్ అన్నమాటలివి. 'మన సంస్థను తప్ప నా కుటుంబాన్ని పట్టించుకోను. మీరు కూడా పట్టించుకోవడానికి వీల్లేదు. మీ కుటుంబం ఏమైపోయినా నాకు అనవసరం!' ఓ జూమ్ మీటింగ్‌లో ఉన్నతాధికారి ఇచ్చిన తాఖీదు ఇది. పైకి చెప్పకపోవచ్చు, చెప్పినా అవి బయటికి రాకపోవచ్చు. కానీ, చాలా సందర్భాల్లో ఇలాంటి అభిప్రాయాలే యువతరంతో పనిచేయిస్తున్నాయి. అనే సంస్థ 21-30 ఏళ్ల వయస్కుల్లో ఒత్తిడిని నమోదు చేసే ప్రయత్నం చేసింది. ఇందుకోసం అయిదువేల మందిని ప్రశ్నించగా వారిలో 64 శాతం మంది ఉద్యోగంలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చెప్పుకొన్నారు. విచారించదగ్గ విషయం ఏమిటంటే మగవారితో పోలిస్తే, మహిళలు పని వాతావరణంలో మరింత ఒత్తిడికి లోనుకావడం. ఆఫీసుకు వెళ్లినా కూడా ఇల్లు, పిల్లల బాధ్యత కూడా తనదే అనే తీరు ఇందుకు కారణం కావచ్చు. వ్యక్తిగత జీవితాన్ని మాయం చేసేలా ఈ సమస్య ఎందుకు వస్తున్నది? దాని పర్యవసానాలు, పరిష్కారాలు ఓసారి తెలుసుకోవాల్సిందే!

### సమస్య ఇలా!

ఒకచోట తన పాత్ర, బాధ్యత, ప్రవర్తన%ా% మరో వ్యవస్థను ప్రభావితం చేస్తున్నదంటే కచ్చితంగా వృత్తి-కుటుంబాల మధ్య సమన్వయం లోపించినట్టే. కానీ, అసలు సమస్య ఎందుకు వస్తున్నదీ అంటే కొన్ని స్పష్టమైన కారణాలు కనిపిస్తాయి. ఏ పనికి ఎంత సమయం ఇవ్వవచ్చు అనే విశ్లేషణ సంస్థల్లో లేకపోవడం. పై నుంచి వస్తున్న పనిని వచ్చినట్టుగా కొంతమంది ఉద్యోగులతోనే పూర్తి చేయించే ప్రయత్నం. ఉద్యోగిని ఖాళీగా ఉంచకూడదు అనే దృక్పథం. పనిభారం ఎక్కువైనప్పుడు అది ఎంతైనా తట్టుకోవాల్సిందే అనే ఆలోచన. ముందు యంత్రాలు, తర్వాత కంప్యూటర్, తర్వాత కృత్రిమ మేధ ఒక్కో తరంలో ఒక్కో సాంకేతికత పలకరిస్తున్నది. అది వెల్లువలా ముంచెత్తినప్పుడల్లా ఉద్యోగుల మదింపు ఉంటున్నది. వీటికి తోడు కొవిడ్, ఆర్థిక మాంద్యం, యుద్ధం లాంటి సందర్భాల్లోనూ ఉపాధికి కోత ఉంటున్నది. ఈ అనిశ్చితిలో ఉద్యోగాన్ని స్థిరంగా ఉంచుకునేందుకు మరింత శ్రమిస్తున్నారు. కొవిడ్ ముప్పు ఎప్పుడో తొలగిపోయింది. కానీ, అది అలవాటు చేసిన వర్క్ ఫ్రం హోమ్ మాత్రం అలాగే ఉండిపోయింది. పేరుకే ఇంట్లోంచి పని. కానీ అన్నివేళలా అందుబాటులో ఉండాల్సిందే. ఆఖరికి కంపెనీలు తెరుచుకున్నా సరే ఇంటికి వెళ్లాక కూడా పనిచేసే సౌకర్యాన్ని యజమానులు వీలైనంత మేరకు వినియోగించుకుంటున్నారు. ఒకప్పుడు కార్మిక సంఘాలు ఉండేవి. ఉద్యోగుల తరఫున మాట్లాడేవి. సంస్థలో కూడా ఉద్యోగుల మధ్య స్పష్టమైన పని విభజన ఉండేది.



ఇప్పుడు ఈ రెండు కొరవడటంతో ఎవరితో ఏ పనైనా చేయించవచ్చు, అడిగితే ఊరుకునేది లేదు అనే పరిస్థితి కనిపిస్తున్నది. ఎవరు ఎక్కువ పనిచేస్తే వాళ్లే గొప్ప, వ్యక్తిగత జీవితాన్ని ఎంతలా త్యాగం చేస్తే అంత మంచి ఉద్యోగి, ఆఫీసు పూర్తయినా ఆదివారాలైనా అందుబాటులో ఉండేవాడిదే నిబద్ధత అనే తరహా భావనలు పెరిగిపోవడం. సమయానికి వచ్చి, సమయానికి వెళ్లిపోవడాన్ని బద్ధకంగా చూసే దృక్పథం. రోజుకు పది గంటలపాటు అజమాయిషీ చేయడం, పది గంటలపాటు శ్రమించడం రెండూ ఒకటే అనే అపోహలో ఉండే యజమానులు తాము పనిచేస్తున్నాం కాబట్టి ఉద్యోగులు

కూడా పనిచేయాలని కోరుకోవడం. ఎంతవరకు పనిచేయాలి, చేయడం కుదరదని ఎప్పుడు చెప్పాలి, కుటుంబాన్ని తేలికగా తీసుకోకుండా వారికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలి, ఇంట్లో సమయం గడపడం అంటే కాలక్షేపం కాదు కలిసి ఉండటం లాంటి ఎన్నో అంశాల్లో ఉద్యోగులలో అస్పష్టత, అయోమయం.

### నారాయణ మంత్రం

కొన్ని దశాబ్దాల నుంచి, మరీ ముఖ్యంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంటికీ, ఆఫీసుకీ మధ్య సరిహద్దులు చెరిగిపోయిన పరిస్థితుల నుంచీ వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. పనిగంటల ప్రస్తావనా మోగుతున్నది. కానీ, గత ఏడాది ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తి ఈ పనిగంటల గురించి కొన్ని కఠినమైన అభిప్రాయాలు చెప్పినప్పటి నుంచి వేడి రాజుకుంది. ఓ పాడ్‌కాస్టులో మాట్లాడుతూ మూర్తి 'పేదరికాన్ని తప్పించుకోవాలి అంటే కష్టపడి పనిచేయాల్సిందే అని మా తల్లిదండ్రులు నేర్పారు. ఆ మాటను అనుసరిస్తూ నేను 70 గంటల పనివారాన్ని సూచిస్తాను. ఎన్నో ఏళ్లుగా నేను వారానికి 85-90 గంటలు పనిచేస్తూనే వచ్చాను. పొద్దున 6.20 కల్లా ఆఫీసుకు వెళ్లి, రాత్రి 8:30 తర్వాతే బయటికి వచ్చేవాడిని' అన్నారు. ఈ మాటలు తీవ్రమైన చర్చకు, ట్రోలింగ్‌కి దారితీశాయి. తన కెరీర్‌ను నిర్మించుకునే వ్యక్తికీ, ఇతరుల కోసం చాకిరీ చేసే వ్యక్తికీ మధ్య పనిలో ఉండే ఉత్సాహాన్ని, ఆ పని అందించే ఫలితాలను ఈ సూచన పట్టించుకోలేదన్నది అన్నిటికంటే ముఖ్యమైన విమర్శ. సంస్థల్లో తెలియకుండా పెరుగుతున్న పని ఒత్తిడికీ, యాజమాన్యాల అత్యాశకీ, కరిగిపోతున్న కుటుంబ సమయానికీ ఈ మాటలు ప్రతీక అని చాలామంది భావించారు. కానీ నారాయణమూర్తి మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. తన మాటలకు ఎంతోమంది నుంచి అభినందనలు వెల్లువెత్తాయని మురిసిపోయారు. భర్తకు అండగా నిలిచే సుధామూర్తి ఈ వ్యాఖ్యల విషయంలోనూ భర్తను బలపరిచారు. వారానికి 70 గంటలు పనిచేసే అలవాటు తమ కుటుంబం అంతా ఉందని చెప్పారు. కానీ తమ వ్యాఖ్యల పట్ల మధ్యతరగతి కుటుంబాల్లో, సాధారణ ఉద్యోగులలో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని గ్రహించారో అప్పుడు మూర్తి స్వరం మారింది. అది తన వ్యక్తిగత అభిప్రాయం అనీ, ఎన్ని గంటలు పనిచేయాలీ అన్నది ఒకరి పరిస్థితులు, ఇష్టాయిష్టాలను బట్టి ఉంటాయని వాటిని బలవంతంగా ఆపాదించలేమని చెప్పుకొచ్చారు.

### స్పష్టమైన సిద్ధాంతాలు!

పారిశ్రామిక విప్లవం మొదలయ్యాక ఎంత త్వరగా, ఎంత ఎక్కువసేపు పనిచేస్తే అంత వేతనం అన్న తీరు మొదలైంది. 'ఒక మనిషికి ఓ పని అప్పచెప్పి రోజంతా చెయ్యమన్నా చేస్తాడు, పావుగంటలో చేయమన్నా చేస్తాడు. కాబట్టి వీలైనంత తక్కువ సమయంలోనే చేయించుకునే ప్రయత్నం చేయాలి' అనే నమ్మకం బలపడింది. దాంతో పనిగంటలు పెరిగిపోయాయి. వాటిని నియంత్రించేందుకు కార్మిక చట్టాలు వచ్చినా కూడా, వాటి ప్రభావం స్వల్పం. పైగా ఇంటర్నెట్, వర్క్ ఫ్రం హోం లాంటి పరిస్థితుల్లో ఏ పని ఎక్కడి నుంచైనా చేయించుకునే సౌలభ్యం వచ్చింది. ఆఫీసు కాస్తా నేరుగా పడకగదిలోకి దూరిపోయింది. దాంతో వృత్తి-కుటుంబాల మధ్య సమన్వయం గురించి రకరకాల సిద్ధాంతాలు మొదలయ్యాయి. వాటిలో కొన్ని బోర్డర్ థియరీ: కుటుంబం, ఆఫీసు, స్నేహితులు, చుట్టాలు మనిషి ఇలా వేర్వేరు సామాజిక వ్యవస్థలలో ఉంటాడు. వీటిమధ్య కదులుతుంటాడు. వీటిలో ఏ ఒక్క వ్యవస్థ తనను కట్టడి చేసినా, ఇతర వ్యవస్థల్లోకి చొచ్చుకుపోయినా సమస్య తప్పదు. బౌండరీ థియరీ: బోర్డర్ థియరీ పరిమితుల గురించి మాట్లాడితే బౌండరీ థియరీ పాత్రల గురించి చెబుతుంది. ఓ తండ్రిగా, భర్తగా, ఉద్యోగిగా, యజమానిగా, మిత్రుడిగా, బంధువుగా, వినియోగదారుడిగా వేర్వేరు పాత్రలలో ఉండే మనిషి వాటిమధ్య అయోమయానికి గురైతే బంధాలు బీటలువారతాయి. ఉదా? ఉద్యోగిగా వచ్చిన చిరాకును భర్తగా చూపించడం. కాంపెన్సేషన్ థియరీ: ఒక వ్యవస్థలో తనకు సంతృప్తి కలగకపోతే మరో వ్యవస్థలో దానికి పరిహారం పొందే ప్రయత్నం చేస్తామనే సిద్ధాంతమే ఇది. ఇంట్లో సమస్యలు ఉంటే ఆఫీసులో మరింతగా కష్టపడటం, బాస్ సరిగ్గా లేకపోతే బార్‌లో సేదతీరడం ఈ కోవలోకే వస్తాయి. ఇన్‌స్ట్రుమెంటల్ థియరీ: ఒక వ్యవస్థలో సంతోషం కోసం మరో వ్యవస్థలో మరింత తీవ్రంగా పనిచేస్తామని సూచించే సిద్ధాంతం ఇది. ఉదాహరణకు కుటుంబంతో కలిసి సెలవులకు వెళ్లేందుకు కొన్నాళ్లు ఆఫీసులో పడీపడీ పనిచేయవచ్చు. జీతం పెంచుతారనే ఆశతో ఇంటిని పట్టించుకోకపోవచ్చు. ఇవే కాదు స్పిల్ ఓవర్, సెగ్మెంటేషన్, ఫోర్ బర్నర్, ఫెసిలిటేషన్ వ్యక్తిగత-వృత్తిగత సమన్వయాల గురించి చాలా సిద్ధాంతాలే ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ చెప్పే మాట ఒక్కటే! కారణం ఏదైనా పని, కుటుంబం రెండిటి మధ్య ఉండే విభజన రేఖ చెరిగిపోతే సమస్యలు తప్పవు. కానీ అలా జరిగిందని తెలుసుకునేదెలా? అందుకు పర్యవసానాలేంటి?

### ప్రమాద సూచికలు!

ఉద్యోగపు ఒత్తిడితో ముందు పాడయ్యేది ఆరోగ్యం. రక్తపోటు పెరగడం, కుంగుబాటు, సంతానలేమి, కూర్చుని కూర్చుని మధుమేహం లాంటి సమస్యలు రావడంతో పాటు చిన్నపాటి వైరస్‌ను ఎదుర్కోలేనంతగా రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని తేలింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధనలో వారానికి 55 గంటలకు మించి పనిచేసేవారిలో గుండెపోటు వచ్చే అవకాశం 13 శాతం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. గాలప్ అనే సంస్థ కనీసం 74 శాతం మంది ఉద్యోగులు ఏదో ఒక సమయంలో తట్టుకోలేని ఒత్తిడిని అనుభవిస్తున్నారనీ, ఓ 23 శాతం అయితే ఏకంగా హాస్పిటల్‌లో చేరుతున్నారని తేల్చింది. ఎక్కువ పనిచేయడం వల్ల ఎక్కువ ఉత్పాదకత పెరగడం అనేది భ్రమే అంటున్నారు. విరామం లేకుండా పనిచేయడం వల్ల 'బ్రెయిన్ ఫాగ్' లాంటి సమస్యలతో ఏకాగ్రత లోపిస్తుంది. నిస్సత్తువ, తలనొప్పి, అయోమయం లాంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఒకప్పుడు దశాబ్దాల తరబడి ఒకే సంస్థలో ఉద్యోగాలు చేసేవారు. కానీ, ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. దీనికి ముఖ్య కారణం ఒత్తిడి అని పేర్కొంటున్నారు. ఈ విషయమై 'క్రోనోస్' అనే సంస్థ తలపెట్టిన అభిప్రాయ సేకరణలో 46 శాతం మంది మానవవనరుల అధికారులు ఉద్యోగులు మానేయడానికి ఒత్తిడే ముఖ్య కారణంగా పేర్కొన్నారు. ఈ పరిస్థితి దీర్ఘకాలికంగా అటు యాజమాన్యానికీ, ఇటు ఉద్యోగులకు కూడా నష్టమే కలిగిస్తుంది. గాలప్ సంస్థ చేసిన మరో సర్వేలో కేవలం 21 శాతం మందే తాము చేస్తున్న పనిని ఇష్టపడుతున్నట్టుగా చెప్పారు. మూడోవంతు మంది మాత్రమే వృత్తితోపాటు వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోగలుగుతున్నట్టు ఒప్పుకొన్నారు. చాలామంది ఎక్కువ పని ఒత్తిడితో జీవితమంటేనే విరక్తి చెందుతున్నారు. ఆర్థిక సమస్యలు ఎదురైనా సరే, ఎంత విలువైన ఉద్యోగాన్నయినా సరే తృణప్రాయంగా వదిలేస్తున్నారు. క్వైట్ క్విటింగ్, గ్రేట్ రెజిగ్నేషన్ లాంటి ట్రెండ్స్ ఇందుకు అద్దం పడుతున్నాయి. పనికి మారుపేరుగా నిలిచే జపాన్‌లాంటి దేశాల్లోనే ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తున్నదంటే పనితో జనం ఎంతగా విసిగిపోయారో అర్థం చేసుకోవచ్చు.

### పరిష్కారాలు ఉన్నాయి!

అనుమానం లేదు. కుటుంబం, ఉద్యోగాల మధ్య వైరుధ్యం స్పష్టంగానే ఉంది. కానీ ఇదేమీ పరిష్కారం లేని సమస్య కాదు. పెద్దల దగ్గర నుంచి వ్యక్తిత్వ వికాస నిపుణుల వరకూ చాలామంది చెబుతున్న సూచనల్లో కొన్ని ముఖ్యమైనవి ఇవీ! ఆఫీసు కూడా కుటుంబంలాంటిదే అని చెప్పడం తేలికే. కానీ ఉద్యోగి తన అసలు కుటుంబానికి కూడా కాస్త సమయం కేటాయించేలా సంస్థలే వెసులుబాటు కల్పించాలి. కచ్చితమైన పనివేళలు, నైపుణ్యానికి తగిన పని, శ్రమకు తగిన గుర్తింపు ఇవేవీ అసాధ్యం కాదు. అవసరం కూడా! సంస్థకు ఏం కావాలి, ఉద్యోగి ఏం చేయాలనుకుంటున్నాడు అనే అంశాల మధ్య సమన్వయం సాధిస్తే పని తేలికైనట్టే! మానవవనరుల విభాగం అంటే కేవలం ఉద్యోగులను నియమించే, తొలగించే, సదుపాయాలు కల్పించే వ్యవస్థగానే ఇప్పటికీ ఉంది. అది యజమానికి అనుగుణంగానే పనిచేస్తుందనే అపప్రథ బలపడుతూనే వస్తున్నది. ఉద్యోగులతో వ్యక్తిగతంగా మాట్లాడటం, వారి ఇబ్బందులను తెలుసుకోవడం లాంటి చర్యలు ఉండాలి. అవసరమైతే ఒక మానసిక నిపుణుడు కూడా అందుబాటులో ఉండాలి. సెలవులను వాడుకోవడం ఓ హక్కు. చేస్తున్న పనికి ప్రతిఫలం. కుటుంబంతో గడిపేందుకు, సేదతీరేందుకు అవకాశం. అందుకే చాలా సంస్థలు సెలవులను పూర్తిగా వాడుకోమంటూ ప్రోత్సహిస్తున్నాయి. షిఫ్ట్ డ్యూటీలలో పనిచేసేవారికి ఈ వర్క్-లైఫ్ సమన్వయం మరింత గడ్డుగా మారుతుంది. వీరికి అమలుచేయాలని సూచిస్తున్నారు. వారంలో నాలుగు రోజులు ఎక్కువ గంటలు పనిచేసి, మిగతా మూడు రోజులు సెలవు తీసుకోవడం ఈ విధానానికి ఓ ఉదాహరణ. ఇంట్లో మొబైల్ ఫోన్ల వాడకం శ్రుతిమించడం వల్ల అందులో ఉండే ఆఫీసు పనుల మీద దృష్టి మళ్లుతుందనీ, అలాకాక కాలక్షేపం కోసం ఫోన్ చూసినా కుటుంబంతో గడిపే సమయం మీద ప్రభావం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఇంటి పనిని పంచుకోవడం వల్ల ఆఫీసు ఒత్తిడిని మర్చిపోతారనీ, కుటుంబంతో బంధాన్ని పెంచుకుంటారనీ పరిశోధనలు చెబుతున్నాయి.

వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడం వల్ల ఉద్యోగ భద్రత పెరుగుతుంది. తక్కువ పనివేళలతో ఎక్కువ ప్రభావాన్ని చూపగలుగుతారు. నచ్చిన సంస్థను ఎంపిక చేసుకోగలుగుతారు. ఆఫీసు రాజకీయాలతో పనిలేకుండా రాణించగలుగుతారు. అలాంటివారి వృత్తి-వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయం ఎక్కువగా ఉన్నట్టు తేలింది.

ఇవి కొన్ని సూచనలు మాత్రమే! సమస్య ఉందీ అని గుర్తించడమే కీలకం. అది స్పష్టమయ్యాక అటు యాజమాన్యాలు, ఇటు ఉద్యోగులు ఏదో ఒక పరిష్కారం కోసం ప్రయత్నించినప్పుడు సవాలక్ష మార్గాలు కనిపిస్తాయి. ఇంట్లో వ్యక్తులు కూడా తమ మధ్యే తిరుగుతూ మధనపడుతున్న ఆ వ్యక్తి బాధను గుర్తించే ప్రయత్నం చేయాలి. 'ఏదో ఆఫీసు గొడవ అయి ఉంటుంది' అని సరిపెట్టుకోకుండా తన బాధను తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇంటికి వచ్చాక ఆఫీస్ మెయిల్స్ చూసుకోవడం, అవసరమైనప్పుడు వాటికి జవాబు ఇవ్వడం చాలా చిన్నవిషయంగా తోచవచ్చు. కానీ అలాంటి పనులు కూడా వ్యక్తిగత జీవితంలోకి చొరబాటే అంటున్నది వర్జీనియా టెక్ వెలువరించిన ఓ పరిశోధన పత్రం.

### సైన్స్ చెబుతున్న కబుర్లు

రోజూ కాసేపు వ్యాయామం చేయడం వల్ల మరింత ఆత్మవిశ్వాసంగా, చురుగ్గా పని చేయగలమనీ%ా% తద్వారా ఉద్యోగపు ప్రభావం వ్యక్తిగత జీవితం మీద ఉండదని ఓ 500 మంది మీద జరిగిన పరిశోధనలో తేలింది. వర్క్-లైఫ్ బ్యాలెన్స్ మనుషుల సమస్య మాత్రమే కాదట. పుట్టిన పిల్లల్నీ, వేటనీ చూసుకోవాల్సిన సింహాలుబీ పెద్ద గుంపు మధ్య ఉండే చీమలకు కూడా ఈ ఇబ్బంది ఉన్నదట. డెస్క్ పక్కన ఓ చిన్న మొక్క పెట్టుకోవడం లేదా పనిచేసేవారికి కనిపించేట్టుగా మొక్కలు ఉంచడం వల్ల పని ఒత్తిడి తగ్గి ఇంటికి దగ్గరగా ఉన్న భావన కలుగుతుందని జపాన్‌లోని హ్యోగో విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధన చెబుతున్నది. పని ఒత్తిడి ఎక్కువగా ఉండేవారు తమ పిల్లల పోషక అవసరాలను సరిగా తీర్చలేకపోతున్నారని 'టెంపుల్ యూనివర్సిటీ' పరిశోధన నిరూపించింది. 3,700 మంది తల్లిదండ్రులను పరిశీలించాక తేల్చిన విషయమిది.

### నాణ్యత ముఖ్యం

వారానికి 70 లేదా 90 గంటలు పనిచేయాలన్న మాట పెద్ద చర్చకే దారితీసింది. ఈ సందర్భంగా కొందరు వ్యాపారవేత్తలు చెప్పిన అభిప్రాయాలు కూడా ఆసక్తికరంగానే ఉన్నాయి.

1 ఎంతసేపు పని చేశాం అన్నది కాదు ఎంత నాణ్యంగా పనిచేశామన్నదే ముఖ్యం. అయినా ఇంట్లో గడపకుండా, స్నేహితులతో మాట్లాడకుండా, పుస్తకాలు చదవకుండా, ఆలోచించడానికే సమయం ఇవ్వకుండా మనం సరైన నిర్ణయాలను ఎలా తీసుకోగలం? (ఆనంద్ మహీంద్ర %-% మహీంద్ర గ్రూప్ చైర్మన్)

2 మన దేశంలో పని సంస్కృతి మారాలి. పై స్థాయిలో వ్యక్తులు కేవలం కబుర్లతోనే ఆగిపోకూడదు. ఆ మాటకు వస్తే ఎక్కువ గంటలు పనిచేయాలనే సిద్ధాంతం వారితోనే మొదలైతే బాగుంటుంది. (రాహుల్ బజాజ్ బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్)

3 నేను వారానికి వంద గంటలు పనిచేసిన రోజులు కూడా ఉన్నాయి. దానివల్ల నా ఆరోగ్యం దెబ్బతిన్నది. ఒత్తిడితో ఏడ్చేదాన్ని. కానీ ఎంత ఎక్కువ పనిచేస్తే అంత ఉత్పాదకత అన్న భ్రమలు తొలగిపోయాయి. ఎంత తెలివిగా, సులువుగా పనిచేస్తామో అంత ఉత్పాదకత వస్తుంది. (రాధిక గుప్త %-% ఎడల్‌వెస్ మ్యూచ్యువల్ ఫండ్ సీఈఓ)

4 అతిగా పనిచేయడం విజయానికి కాదు, అనారోగ్యానికి దారితీస్తుంది. వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇవ్వడం అనేది ఓ ఎంపిక కాదు అవసరం. నా దృష్టిలో తెలివిగా పనిచేయడానికీ బానిసలా పనిచేయడానికీ తేడా ఉంది. (హర్ష్ గోయెంకా %-% ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్) పని ఒత్తిడి ఆధునిక జీవితం కోసం చేసిన త్యాగమో, కష్టపడటం వల్ల ఏర్పడే దుష్ప్రభావమో కాదు. దాన్ని ఓ సామాజిక సమస్యగా అందరూ గుర్తించినప్పుడే వ్యక్తికీ, తను చేసే పనికీ, తను భాగస్వామి అయిన సమాజానికి విలువ, సార్థకత!

---

# అది ఎవరు నిద్రాదేవి




'పండుగ అని కూడా లేదు. ఎప్పుడూ నట్టింట్లో నిద్రపోవడమేనా?' మిట్ట మధ్యాహ్నం సోఫాలో పడుకున్న నిశితతో కోపంగా అన్నాడు మిథేశ్. 'నిద్రాదేవి రమ్మన్నప్పుడు రాదు. వచ్చినప్పుడే పడుకోవాలి' అని కసిరింది నిశిత. 'ఈ మధ్య నీ వ్యవహారం ఏమీ బాలేదు' కరుగ్గా అన్నాడు మిథేశ్. 'నేనేం చేశా?' విసుగ్గా అంది నిశిత. 'సాయంత్రం మీ అమ్మవాళ్ల ఇంటికి వెళ్లి.. అక్కడే దీనిపై మాట్లాడదాం' అంటూ రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకొన్నాడు మిథేశ్. గంట గడిచింది మిథేశ్ గదిలోంచి వణుకుతూ బయటికి వచ్చిన వంట మనిషి రాము మెట్లు దిగుతూ.. 'అమ్మగారూ.. మన మిథేశ్ బాబును ఎవరో చంపేశారు' అంటూ కేకేశాడు. దీంతో మిగతా ఇద్దరు పనివాళ్లు పరుగెత్తుకొచ్చారు. రాము అరుపులకు వెంటనే నిద్ర మేల్కొన్న నిశిత.. గదిలోకి పరిగెత్తింది. రక్తపు మడుగులో మిథేశ్ పడి ఉన్నాడు. అది చూసి హతాశురాలైంది నిశిత. అరగంటలో క్రైమ్ స్పాట్‌కు రుద్ర అండ్ టీమ్ చేరుకున్నారు. ఏం జరిగిందంటూ అందర్నీ ప్రశ్నించడం మొదలుపెట్టారు. 'ఇంట్లో మొత్తం ఎంతమంది?' నిశితను ప్రశ్నించాడు రుద్ర. 'మిథేశ్, నేను ఇంకో ముగ్గురు పనివాళ్లు' సమాధానం ఇచ్చింది. 'ఇద్దరికి ముగ్గురు పనివాళ్లా?' ఆశ్చర్యపోయాడు హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి. 'మా ఇల్లు చాలా పెద్దది సార్. ఇద్దరం ఉద్యోగులమే! ఇంటిని చక్కబెట్టేవాళ్లు, వంట చేసేవాళ్లు.. ఇలా ఉండాలిగా' బదులిచ్చింది నిశిత. 'ముందుగా హత్యను ఎవరు చూశారు?' అడిగాడు రుద్ర. రాము వైపు చేయి చూపించింది నిశిత. 'నీ పేరేంటి?' ప్రశ్నించాడు రుద్ర. 'రాము సార్!' అన్నాడు.. 'ఏం చేస్తావ్?' మళ్లీ ప్రశ్నించాడు రుద్ర. 'వంటవాణ్ని సార్' అన్నాడు. 'హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావ్?' అని ప్రశ్నించాడు. 'సార్‌కు బ్రేక్‌ఫాస్ట్ రెడీ చేసి గదిలోకి తీసుకెళ్లా సార్.. ఇంతలో ఆయన రక్తపు మడుగులో ఉండటం చూసి భయపడిపోయా. వెంటనే కిందికి వచ్చి అమ్మగారికి చెప్పా' వణికిపోతూనే చెబుతూ ఒక్కసారిగా స్పృహకోల్పోయాడు రాము. వెంటనే అతణ్ని పక్కకు తీసుకెళ్లిన సిబ్బంది.. కాస్త మజ్జిగ అందించారు. మిథేశ్ సిటీలో ఓ పాపులర్ ఆంత్రప్రెన్యూర్ కావడంతో హత్య విషయం దుమారం రేపింది. మిథేశ్ ఇంటి చుట్టూ మీడియా ప్రతినిధులు గుమిగూడారు. అక్కడ అంతా గందరగోళంగా ఉంది. ఇదే సమయంలో అక్కడే ఉన్న పనివాళ్లు రుద్ర దగ్గరికి వచ్చారు. 'సార్.. మేం ఇంటికి వెళ్తాం' అన్నారు. 'ఎందుకు.. అంత అర్జెంట్??' ప్రశ్నించాడు రుద్ర. ఇద్దరూ మిన్నకుండిపోయారు. ఇంటికి వెళ్తామన్న ఇద్దరు పనివాళ్లు దంపతులు. భర్త సుబ్బయ్య తోటమాలిగా పనిచేస్తే.. భార్య శాంతమ్మ ఇంటిని చక్కబెడుతుంది. 'మేడమ్.. మీ భర్త హత్య జరిగిన సమయం సుమారు ఒంటిగంట. అప్పుడు మీరు ఏం చేస్తున్నారు?' నిశితను అడిగాడు రుద్ర. 'మధ్యాహ్నం నాకు నిద్రపోవడం అలవాటు. దీంతో నేను హాల్‌లో పడుకొన్నాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికొచ్చిన మిథేశ్.. నాతో ఇదే విషయమై చిన్న గొడవపడ్డాడు. తర్వాత రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకొన్నాడు. ఇలాంటి గొడవలు మాకు ఎప్పుడూ ఉండేవే. దీంతో నేనూ పడుకొన్నాను. గంట-గంటన్నర తర్వాత రాము పరుగెత్తుకొంటూ వచ్చి నన్ను నిద్రలేపాడు. అయ్యగారు చనిపోయారంటూ బోరుమన్నాడ'ని చెప్పూపోయింది నిశిత. 'మీకు ఎవరైనా శత్రువులు ఉన్నారా?' అని రుద్ర అడిగిన ప్రశ్నకు లేరంటూ తలూపింది నిశిత. 'పనివాళ్లు ఎంతకాలంగా ఇక్కడ పనిచేస్తున్నారు?' అడిగాడు. సుమారు ఐదేండ్లుగా అంటూ బదులిచ్చింది. వాళ్లను కూడా ఇంటరాగేషన్ చేయడానికి రుద్ర వెళ్తుండగా.. 'సార్.. వాళ్ల మీద నాకు ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే ఒంటిగంట సమయంలో శాంతమ్మ స్టోర్ రూమ్‌లో పాత సామాను సర్దుతున్నది. సుబ్బయ్య మొక్కల పని చూస్తున్నాడు' చెప్పింది నిశిత. 'మరి.. రాము?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'వాడు.. వంట వండుతున్నాడు' బదులిచ్చింది. నిశిత చెప్పింది నిజమేనన్నట్టు పనివాళ్లు ఇద్దరు తలూపారు. ఇంతలో రాముకు మెలకువ వచ్చింది. హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావంటూ అప్పుడే లేచిన రామును రుద్ర ప్రశ్నించాడు. వంట చేస్తున్నట్టు బదులిచ్చాడు. గదిలో ఎలాంటి క్లూస్ దొరకలేదని ఫోరెన్సిక్ టీమ్ చెప్పింది. 'సార్.. ఇది హై ప్రొఫైల్ కేసు. త్వరగా సాల్వ్ చేయాలి' అంటూ రామస్వామి అంటుండగానే.. 'ఇది హైప్రొఫైల్ కేసు.. నిజమే బాబాయ్.. అయితే, లో ఐక్యూతో నేరస్తులు ఇంత త్వరగా దొరుకుతారని అనుకోలేదు' అంటూ రుద్ర నవ్వాడు. ఏమీ అర్థం కాలేదన్నట్టు రామస్వామి విస్తుపోయాడు. ఇంతలో లేడీ కానిస్టేబుల్ నిశితను తమదైన శైలితో విచారించడంతో అసలు విషయాన్ని మొత్తం చెప్పేసింది. అంతకుముందే రాముకు కూడా ఇదే ట్రీట్‌మెంట్ ఇవ్వడంతో.. నిశిత, తాను కలిసే మిథేశ్‌ను హత్య చేసినట్టు ఒప్పేసుకొన్నాడు. ఇంతకీ, మిథేశ్‌ను నిశిత-రాము కలిసి హత్య చేశారని రుద్ర ఎలా కనిపెట్టినట్టు?

### అది ఎవరు?

మిథేశ్ హత్య జరిగిన సమయం మధ్యాహ్నం ఒంటిగంట. ఆ సమయంలో ఎవరైనా లంచ్ చేస్తారు. అయితే, మిథేశ్‌కు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వడానికి వెళ్లానని రాము అబద్ధం చెప్పి రుద్రకు అనుమానం కలిగించాడు. మరోవైపు, మిథేశ్ హత్య జరిగిన సమయంలో తాను పడుకొన్నానని, రాము వచ్చి పిలిస్తేనే తనకు మెలకువ వచ్చిందన్న నిశిత.. హత్య సమయంలో పనిమనుషులు ఎవరేం చేస్తున్నారో కరెక్ట్‌గా చెప్పింది. అంటే, ఆమె నిద్రపోవడం అబద్ధమని తేలింది. కాగా, భార్య-భర్తలైన పనివాళ్లు సుబ్బయ్యకు, శాంతమ్మకు అనుమానం రాకుండా రాము, నిశిత కలిసే ఈ హత్య చేశారని, రాముతో తనకున్న అక్రమ సంబంధాన్ని కనిపెట్టిన మిథేశ్ ఎక్కడ దాన్ని బయటపెడతాడోనన్న భయంతో నిశిత ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు విచారణలో తేలింది.

---

## ఈ రెండు ఇన్ఫెక్షన్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణం కావచ్చు



క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన, తీవ్రమైన వ్యాధి, ఇది శరీరంలోని ఏ భాగంలోనైనా సంభవించవచ్చు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే, అది మరణానికి కూడా దారితీయవచ్చు. దీని కారణంగా, రోగులు ప్రాణాలు కూడా కోల్పోవచ్చు. అటువంటి ప్రమాదాలను తగ్గించడానికి, మీరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ మొదటి దశలో ఉన్నప్పుడు, దాని ప్రారంభ పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు. ఈ రోజు మనం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అటువంటి ఇన్ఫెక్షన్ల గురించి తెలుసుకుందాం..

### హెపటైటిస్ బి, సి వైరస్లు

హెపటైటిస్ బి, సి వైరస్‌లు కాలేయ క్యాన్సర్‌కు కారణమయ్యే దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌లు. ఈ వైరస్‌లు రక్తం, లైంగిక సంబంధం ద్వారా లేదా తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తాయి. హెపటైటిస్ నివారించడానికి మొదటి క్యాన్సర్ వ్యాక్సిన్ 1985 లో ప్రవేశపెట్టారు. హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఈ వైరస్ గర్భాశయ క్యాన్సర్‌తో ముడిపడి ఉంది. ఈ బ్యాక్టీరియా కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

### గర్భాశయ సంక్రమణ

గర్భాశయ ఇన్ఫెక్షన్ విషయంలో సరైన చికిత్స చాలా ముఖ్యం. ఇది వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన రూపాన్ని తీసుకోకుండా సమయానికి ఆపడం చాలా ముఖ్యం. గర్భాశయ సంక్రమణకు సకాలంలో చికిత్స చేయకపోతే, మహిళలు సంతానోత్పత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటారు. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

### మానవ పాపిల్లోమావైరస్


హ్యూమన్ పాపిల్లోమా వైరస్ అనేది ఒక రకమైన ఇన్ఫెక్షన్, ఇది తరచుగా లైంగిక సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ కణాలలో మార్పులకు కారణమవుతుంది. దీనివల్ల ఈ క్యాన్సర్ కణాలు అదుపు లేకుండా పెరుగుతాయి. ఒక వ్యక్తి శరీరంలో రోగనిరోధక శక్తి బలహీనమైనప్పుడు ఇది జరుగుతుంది. ఆపై శరీరం ఇకపై వైరస్‌తో పోరాడలేకపోతుంది. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఆంధ్రజ్యోతి బాధ్యత వహించదు.)

విజేత



# 15 నుంచి హ్యుండయ్ మెగా ఐపీఓ

**విలువ రూ.27,870 కోట్లు.. ఒక్కో షేరు ధర రూ.1,865-1,960**




న్యూఢిల్లీ: దేశీయ ఈక్విటీ మార్కెట్ చరిత్రలో నే అతి పెద్ద ఐపీఓ వచ్చేవారం మార్కెట్‌కు వస్తోంది. దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం హ్యుండయ్ మోటార్ కంపెనీ భారత అనుబంధ సంస్థ హుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) రూ.27,870 కోట్ల సమీకరణ కోసం ఈ నెల 15న ఐపీఓ జారీ చేస్తోంది. ఇందుకోసం ఒక్కో వాటాను రూ.1,865–1,960 ధరల శ్రేణితో జారీ చేస్తోంది. 2022 మే నెలలో ఎల్ఐసీ జారీ చేసిన రూ.21,000 కోట్ల ఐపీఓనే ఇప్పటి వరకు భారత చరిత్రలో అతి పెద్ద ఇష్యూ. హెచ్ఎంఐఎల్ ఐపీఓ ఆ రికార్డును తిరగరాయనుంది. కంపెనీ అభివృద్ధిలో వాటాదారులు, ఇన్వెస్టర్లకు కూడా భాగస్వామ్యం కల్పించాలనే యోచనతో ఈ ఐపీఓ తలపెట్టినట్టు హెచ్ఎంఐఎల్ ఎండీ, సీఈఓ ఉన్సూ కిమ్ చెప్పారు. ఈ ఐపీఓ ఈ నెల 17న ముగుస్తుంది. భారత ఆటోమొబైల్ చరిత్రలోనూ ఇదే అతి పెద్ద ఐపీఓ అని భావిస్తున్నారు.

## అదానీ ఎంటర్‌ప్రైజెస్ రూ.16,600 కోట్ల క్యూఐపీ

అదానీ గ్రూప్ మరోసారి క్యూఐపీ ద్వారా పెద్ద మొత్తం లో నిధులు సమీకరిస్తోంది. గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్) బుధవారం రూ.16,600 కోట్ల క్యూఐపీని జారీ చేసింది. ఈ క్యూఐపీ ఇష్యూ ధరను రూ.3,117.4750గా నిర్ణయించారు. ఈ ఇష్యూ ఫ్లోర్ ప్రైస్‌పై మదుపరులకు ఐదు శాతం డిస్కౌంట్ కూడా ఇచ్చే అవకాశం ఉంది. బుధవారం జరిగిన కంపెనీ ఫండ్ రైజింగ్ కమిటీ ఈ క్యూఐపీకి ఆమోద ముద్ర వేసింది. లిస్టెడ్ కంపెనీలు క్యూఐపీ ద్వారా సెబీ అనుమతి లేకుండానే నిధులు సమీకరించవచ్చు.

## వరుణ్ బెవరేజెస్ క్యూఐపీ ఇష్యూ

క్యూఐపీ ద్వారా షేర్లు విక్రయించి రూ.7,500 కోట్లు సమీకరించాలని వరుణ్ బేవరేజెస్ భావిస్తోంది. బుధవారం జరిగిన కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. అయితే ఈ నిధుల సమీకరణ వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది. ఈ నిధులను కంపెనీ వ్యాపార విస్తరణ, ఇప్పటికే ఉన్న రుణాల చెల్లింపుల కోసం వినియోగించనుంది. పెప్సికో కంపెనీ శీతల పానియాల్లో 90 శాతం వరుణ్ బేవరేజెసలోనే ఉత్పత్తి అవుతాయి.

## ఫోర్టిస్ హెల్త్‌కేర్ రూ.1,500 కోట్ల ఎన్‌సీడీ ఇష్యూ

ఫోర్టిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్ (ఎఫ్‌హెచ్ఎల్) మరోసారి నిధుల సమీకరణకు సిద్ధమైంది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు (ఎన్‌సీడీలు) జారీ చేయ డం ద్వారా రూ.1,500 కోట్లు సమీకరించాలని నిర్ణయించిం ది. బుధవారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశం ఇందు కు ఆమోదం తెలిపింది. ఐదేళ్ల కాల పరిమితి ఉండే ఈ ఎన్‌సీడీలను కంపెనీ బీఎసఈలో లిస్ట్ చేస్తుంది.ఐ

# మళ్లీ నష్టాల్లోకి స్టాక్ మార్కెట్లు



ముంబై, అక్టోబర్ 9: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకే జారుకున్నాయి. ఉదయం ఆరంభంలో సూచీలు లాభాల్లో కదలాడినా.. చివరి గంటలో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యారు. దీంతో వరుస నష్టాల నుంచి మంగళవారం తేరుకున్నాయనిపించినా.. తిరిగి పాత బాటనే పట్టాయి.బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 167.71 పాయింట్లు లేదా 0.21 శాతం పడిపోయి 81,467.10 వద్ద ముగిసింది. అయితే ఒకానొక దశలో 684.40 పాయింట్లు పుంజుకున్నది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 31.20 పాయింట్లు లేదా 0.12 శాతం కోల్పోయి 24,981.95 వద్ద స్థిరపడింది. ఇంట్రా–డేలో మాత్రం 220.90 పాయింట్లు ఎగిసింది.

# రూ.7.51 లక్షల కోట్ల లాభం

**భారీగా పెరిగిన మార్కెట్ సంపద**

**సెన్సెక్స్ 585 పాయింట్లు అప్**

**6 రోజుల తర్వాత సూచీలకు లాభాలు**

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఆరు రోజుల వరుస నష్టాలకు అడ్డుకట్ట పడింది. వేల్యూ బైయింగ్‌తో ప్రామాణిక సూచీలు మంగళవారం మెరుగైన లాభాలు నమోదు చేశాయి. సెన్సెక్స్ ఒక దశలో 713.28 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 584.81 పాయింట్ల వృద్ధితో 81,634.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 217.40 పాయింట్లు పెరిగి 25,013.15 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 18 లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్ 4.76 శాతం రాణించి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం 3.42 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.01, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.95 శాతం బలపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ మాత్రం రెండు శాతానికి పైగా క్షీణించాయి. కాగా, బీఎస్ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 1.86 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.44 శాతం పుంజుకున్నాయి.రంగాలవారీ సూచీల్లో మెటల్ మినహా అన్నీ పెరిగాయి. సర్వీసెస్ 3.25 శాతం ఎగబాకగా.. క్యాపిటల్ గూడ్స్, ఇండస్ట్రియల్స్, పవర్, టెలికాం రెండు శాతానికి పైగా పుంజుకున్నాయి. కొనుగోళ్ల జోరుతో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.51 లక్షల కోట్ల పెరుగు దలతో రూ.459.50 లక్షల కోట్లకు (5.47 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది.ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 3 పైసలు పెరిగి 83.97 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో పాటు ఈక్విటీ మార్కెట్లో లాభాలు రూపాయి బలోపేతానికి దోహదపడ్డాయి.ఇంటర్నేషనల్ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు ధర ఒక దశలో 1.84 శాతం తగ్గి 79.44 డాలర్ల వద్ద ట్రేడైంది.ఢిల్లీ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.400 తగ్గి రూ.78,300కు దిగివచ్చింది. కిలో వెండి ఏ మార్పు లేకుండా రూ.94,000 ధర పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒక దశలో 2,655.80 డాలర్లు, సిల్వర్ 31.43 డాలర్ల వద్ద ట్రేడైంది.

## హ్యుండయ్ ఐపీఓ ధరల శ్రేణి రూ.1,865–1,960 !?

దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుండయ్‌కి భారత అనుబంధ విభాగమైన హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ రూ.25,000 కోట్ల మెగా ఐపీఓ ధరల శ్రేణిని రూ.1,865–1,960 శ్రేణిలో నిర్ణయించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పబ్లిక్ ఇష్యూ 14 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ నెల 22న కంపెనీ షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేయనుందని రాయిటర్స్ కథనం పేర్కొంది.

## ఎన్ఎసడీఎల్ ఐపీఓకు సెబీ ఆమోదం


ప్రముఖ డిపాజిటరీ సేవల సంస్థ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎసడీఎల్) తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ ఆమోదం తెలిపింది. ఎన్ఎసడీఎల్‌తో పాటు తెలంగాణకు చెందిన స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ, జింకా లాజిస్టిక్స్ ఐపీఓలకూ పచ్చజెండా ఊపింది. సెబీకి సమర్పించిన డీఆర్‌హెచ్‌పీ ప్రకారం.. ఐపీఓలో భాగంగా ఎన్ఎసడీఎల్ తన వాటాదారులైన ఎస్‌బీఐ, ఎన్ఎసఈ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వాటాకు చెందిన 5.72 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనుంది.

## పడి లేచిన ఓలా షేరు

ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేరు మంగళవారం భారీగా ఊగిసలాడింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ ప్రాధికార సంస్థ సీసీపీఏ షోకాజ్ నోటీసు జారీ చేసిన నేపథ్యంలో కంపెనీ షేరు ఉదయం ట్రేడింగ్‌లో 6.17 శాతం వరకు క్షీణించి రూ.85.21 వద్దకు జారుకుంది.

# టాటా గ్రూపు ఓనరైన రతన్ టాటా

# ఆస్తులు ఎంత.. కంపెనీ ప్రాపర్టీ ఎంత



దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పారిశ్రామిక సంస్థ టాటా గ్రూప్ ఈ సంస్థ అధినేత రతన్ టాటా ఇకపై లేరు. అయితే ఎన్నో కంపెనీలుగా విస్తరించిన టాటా గ్రూప్ ఆస్తులు ఎంత, ఎన్ని లక్షల కోట్లు ఉన్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. తరుచుగా వార్తల్లో కనిపించే ధనవంతుల జాబితాను పరిశీలిస్తే కొత్త వ్యాపారవేత్తల సొంత మూలధనం లక్షల కోట్లలో ఉన్నట్లు తెలుస్తుంది. కానీ అదే తరహాలో దేశంలోని ప్రముఖ పారిశ్రామిక గ్రూపు అధినేత రతన్ టాటాకు గురించి మాట్లాడితే లక్షల కోట్ల రూపాయల ఆస్తులు ఉండాలి. మీరు నవ ్వమేలేరు కానీ ఆయన ఆస్తుల గురించి తెలిస్తే షాక్ అవుతారు.

## టాటా గ్రూప్ క్యాప్ ఎంత?

ప్రస్తుతం టాటా గ్రూప్ కింద 29 లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. అవును మీరు విన్నది నిజమే. స్టాక్ మార్కెట్‌లో జాబితా చేయబడిన లిస్టెడ్ కంపెనీలు, వాటి మొత్తం డేటా సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ 29 కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్‌ను పరిశీలిస్తే ఆగస్టు 20, 2024 నాటికి దాదాపు 403 బిలియన్ డాలర్లుగా (దాదాపు రూ. 33.7 లక్షల కోట్లు) ఉంది.

## రతన్ టాటా నికర విలువ ఎంత?

ఇక రతన్ టాటా సంపద గురించి మాట్లాడినట్లయితే ఆయన కంపెనీలు, ఆదాయాల పరంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు సంపాదించినప్పటికీ ఆయన మాత్రం స్వయంగా నిరాడంబరమైన వ్యక్తి. %××ఖీ% వెల్త్ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2022 ప్రకారం ఆయన మొత్తం నికర విలువ కేవలం రూ. 3,800 కోట్లు. ఏడాది క్రితం అంటే 2021లో ఆయన మొత్తం సంపద రూ.3,500 కోట్లు మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన మొత్తం ఆస్తులు కంపెనీ మొత్తం ఆస్తుల్లో 0.50 శాతం కూడా లేకపోవడం విశేషం.

## రతన్ టాటా సంపద ఎందుకు తక్కువ?

టాటా గ్రూప్ మార్కెట్ క్యాప్ ప్రకారం చూస్తే రతన్ టాటా సంపద ఏమీ లేదు. అయితే సంస్థ ఆదాయం మొత్తం ఎక్కడికి వెళుతుందనే ప్రశ్న అనేక మందికి తలెత్తుతుంది?. టాటా గ్రూప్‌లోని అన్ని కంపెనీలు టాటా ట్రస్ట్ కిందకు వస్తాయి, దీని హెూల్డింగ్ కంపెనీ టాటా సన్స్. ఈ సంస్థ తన అన్ని సంస్థల మొత్తం ఆదాయంలో 66 శాతాన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తుంది. సహజంగానే రతన్ టాటా తన కంపెనీల ఆదాయాలను స్వయంగా తీసుకోకుండా ట్రస్ట్ ద్వారా దేశం, తన ప్రజల కోసం ఖర్చు చేస్తారు.

# త్వరలో భారత్ మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ లాంచింగ్.. ఇవీ డిటెయిల్స్..!



దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ తన మిడ్ రేంజ్ శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఇటీవలే గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ బ్లూ బ్లాక్, గోల్డ్, లైట్ గ్రీన్ రంగుల్లో లభిస్తుందని తెలుస్తోంది. ఆరేండ్ల పాటు సెక్యూరిటీ, ఆరేండ్ల పాటు ఓఎస్ అప్ డేట్స్ అందిస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.23 వేలు (249 యూరోలు) పలుకుతుంది.శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 సూపర్ అమోలెడ్ స్క్రీన్, ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ విత్ ఆల్ట్రా వైడ్ లెన్స్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ ఎక్స్ నోస్ 1330 ఎస్వోసీ చిప్ సెట్ తో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించారు. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.5 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2340 పిక్సెల్స్) సూపర్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్ట్ వన్ యూఐ 6.1 ఓఎస్ పై పని చేస్తుంది.శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 5–మెగా పిక్సెల్ సెన్సర్ విత్ ఆల్ట్రావైడ్ లెన్స్ కెమెరా, 2–మెగా పిక్సెల్ మాక్రో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.

# పదో 'సారీ' అవే రేట్లు!

రెపో రేట్లు మళ్లీ యథాతథం.. భవిష్యత్‌పై తటస్థ వైఖరి


వచ్చేసారి తగ్గించే చాన్స్.. ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష

ముంబై: వడ్డీ భారం నుంచి ఊరట కోరుకుంటున్న రుణగ్రహీతలకు మరోసారి నిరాశే ఎదురైంది. గృహ, వాహన, వ్యక్తిగత రుణాల వడ్డీరేట్లు మరికొంత కాలం గరిష్ఠ స్థాయిలోనే కొనసాగనున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) బుధవారం ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో కీలక రెపోరేట్లను యథాతథంగా కొనసాగించింది. రెపో రేటును 6.5 శాతం వద్ద యథాతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. ఫలితంగా బ్యాంక్‌లు రెపో అనుసంధానిత రుణాల వడ్డీరేట్లను మరికొంత కాలం ప్రస్తుత స్థాయిలోనే కొనసాగించనున్నాయి. అయితే ఆర్‌బీఐ ఇప్పటివరకు అనుసరిస్తూ వస్తున్న కఠిన పరపతి విధాన వైఖరిని మాత్రం 'తటస్థ' స్థాయికి సడలించింది. తద్వారా తదుపరి సమీక్షల్లో రెపోరేటును తగ్గించేందుకు ఆర్‌బీఐ ద్వారాలు తెరిచిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఆర్‌బీఐ తదుపరి ద్రవ్యపరపతి విధాన సమీక్ష డిసెంబరు 4–6 తేదీల్లో జరుగనుంది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన ద్రవ్య విధాన కమిటీలోని (ఎంపీసీ) ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపోరేటును యథాతథంగా కొనసాగించాలని ఓటేయగా.. ఒకరు మాత్రం తగ్గింపునకు మొగ్గుచూపారు.పరపతి విధాన వైఖరిని తటస్థ స్థాయికి తగ్గించాలని మాత్రం ఏకగ్రీవంగా నిర్ణయించారు. పరపతి విధాన వైఖరిని సడలించినప్పటికీ, వృద్ధికి మద్దతిస్తూనే ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వ నిర్దేశిత స్థాయికి కట్టడి చేయడంపై నిస్సందేహంగా తమ దృష్టి కొనసాగుతుందని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. వడ్డీరేట్లపై ఆర్‌బీఐ వైఖరిని మార్చుకోవడం 2019 జూన్ తర్వాత ఇదే తొలిసారి. ఆర్‌బీఐ చివరిసారిగా 2023 ఫిబ్రవరిలో రెపోరేటును 6.25 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది. కాగా, వినియోగదారుల ధరల ఆధారిత ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి కట్టడి చేయాలని ఆర్‌బీఐకి కేంద్రం లక్ష్యాన్ని నిర్దేశించింది.

## జీడీపీ వృ అంచనా 7.2 శాతం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధిరేటు అంచనాను ఆర్‌బీఐ గతంలో ప్రకటించిన 7.2 శాతంగానే కొనసాగించింది. భారత్ వృద్ధి పథంలో నిలకడగా ముందుకు సాగుతోందని, ప్రైవేట్ వినియోగం, పెట్టుబడులు సమిష్టిగా వృద్ధి చెందుతున్నాయని ఆర్‌బీఐ పేర్కొంది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో వృద్ధిరేటు 15 త్రైమాసికాల కనిష్ఠ స్థాయి 6.7 శాతానికి పరిమితం కాగా.. రెండో త్రైమాసికంలో 7 శాతం, క్యూ3, క్యూ4లో 7.4 శాతం చొప్పున నమోదు కావచ్చని ఆర్‌బీఐ భావిస్తోంది. కాగా, ఈసారి జీడీపీ వృద్ధి 6.5–7 శాతం స్థాయిలో ఉండవచ్చని పలు ఆర్థిక సంస్థలు అంచనా వేశాయి.

## ద్రవ్యోల్బణం అంచనా 4.5 శాతం




ఈ ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం సగటు అంచనాను సైతం ఆర్‌బీఐ గతంలో ప్రకటించిన 4.5 శాతంగానే కొనసాగించింది. వరుసగా రెండు నెలలు 4 శాతం దిగువనే నమోదైన ద్రవ్యోల్బణం మళ్లీ ఈనెలలో కాస్త ఎగబాకే అవకాశం ఉన్నప్పటికీ ముున్ముందు ఆహార ధరలు తగ్గుముఖం పట్టవచ్చని దాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సారి వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడి మెరుగుపడనుందని, రిజర్వాయర్లు కళకళలాడుతుండటంతో రబీ సీజన్ దిగుబడి కూడా ఆశాజనకంగానే ఉంటుందని ఆర్‌బీఐ భావిస్తోంది. కాగా, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురుతో పాటు ఇతర కమోడిటీ ధరలు గణనీయంగా పెరిగే ప్రమాదం మాత్రం పొంచి ఉందని ఆర్‌బీఐ హెచ్చరించింది.

## ఎన్‌బీఎఫ‌సీలకు వార్నింగ్

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపె నీల (ఎన్‌బీఎఫ్‌సీ) విభాగం దూకుడు తగ్గించాలని ఆర్‌బీఐ గవర్నర్ హెచ్చరించారు. కొన్ని ఎన్‌బీఎఫ‌సీల పెట్టుబడిదారులు వ్యాపారాన్ని దూకుడుగా పెంచే దిశగా సంస్థలను ఒత్తిడి చేస్తున్నాయని.. ఇది వ్యాపారంలో అనుచిత పద్ధతులకు దారితీస్తోందన్నారు. అలాంటి కంపెనీలపై క్రమశిక్షణ చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని దాస్ స్పష్టమైన సంకేతాలిచ్చారు. ఎన్‌బీఎఫ‌సీలకు చెందిన కొన్ని విభాగాలు, సూక్ష్మ రుణాల రంగం దూకుడుగా వృద్ధి చెందుతుండటం భవిష్యత్‌లో దేశ ఆర్థిక స్థిరత్వానికి ముప్పుగా పరిణమించవచ్చన్నారు. వినియోగ అవసరాల కోసమిచ్చే రుణాలు, మైక్రోఫైనాన్స్, క్రెడిట్ కార్డుల విభాగంలో మొండిబాకీల ఒత్తిడి పెరిగే అవకాశాలున్నందున ఈ విభాగాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు దాస్ చెప్పారు.

## యూపీఐ లైట్ పరిమితి రూ.5,000కు పెంపు

దేశంలో డిజిటల్ చెల్లింపులను మరింతగా ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. యూపీఐ లైట్ వ్యాలెట్‌లో గరిష్ఠంగా జమ చేయగలిగే సొమ్ము పరిమితిని రూ.2,000 నుంచి రూ.5,000కు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. అంతేకాదు, యూపీఐ ద్వారా నెరిపే లావాదేవీ గరిష్ఠ పరిమితిని సైతం రూ.500 నుంచి రూ.1,000కి పెంచింది. యూపీఐ లైట్ వ్యాలెట్‌లో సొమ్ము జమ చేసుకోవడం ద్వారా వినియోగదారులు యూపీఐ పిన్ ఎంటర్ చేయనవసరం లేకుండానే చెల్లింపులు జరుపవచ్చు.

యూపీఐ123పే పరిమితి 10,000కు పెంపు

యూపీఐ123పే ద్వారా లావాదేవీ గరిష్ఠ పరిమితిని కూడా రూ.5,000 నుంచి రూ.10,000కు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఫీచర్ ఫోన్లలో యూపీఐ సేవలు వినియోగించుకునేందుకు వీలుగా 2022 మార్చిలో యూపీఐ123పేని అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇది తెలుగు సహా 12 భాషల్లో అందుబాటులో ఉంది.

**తాజా ద్వైమాసిక ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం**

**ముున్ముందు వడ్డీరేట్ల తగ్గింపునకు సంకేతాలు**

**వరుసగా 10వసారి రెపోరేటు యథాతథం**

# ఇకపై న్యూట్రల్ పాలసీనే..

# కఠిన ద్రవ్య విధానానికి ఆర్బీఐ స్వస్తి..

ముంబై, : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇన్నాళ్లూ అవలంబించిన కఠిన ద్రవ్య విధానానికి స్వస్తి పలికింది. ఈ మేరకు బుధవారం ముగిసిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో నిర్ణయం తీసుకున్నది. ఇకపై 'న్యూట్రల్' పాలసీని అనుసరిస్తామని స్పష్టం చేసింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను ఇచ్చింది.కాగా, ద్రవ్య విధానంపై ఆర్బీఐ వైఖరిని కఠినం నుంచి తటస్థానికి మార్చేందుకు కొత్త సభ్యులతో కొలువుదీరిన మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ)లోని అందరూ అంగీకరించారు. 2019 జూన్ నుంచి చూసినైట్లైతే ఆర్బీఐ తటస్థ ద్రవ్య విధాన వైఖరిని తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ విధానంలో ద్రవ్యోల్బణం, జీడీపీ డాటాల ఆధారంగా వడ్డీరేట్లను ఆర్బీఐ పెంచడం లేదా తగ్గించడం చేస్తుంది.ఆర్బీఐ ప్రధానంగా మూడు ద్రవ్య విధాన వైఖరిలను ప్రదర్శిస్తుంది. అందులో హాకిష్ పాలసీ ఒకటైతే, మరొకటి డోవిష్ పాలసీ. ఇంకొకటే న్యూట్రల్ పాలసీ. హాకిష్ పాలసీలో ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా వడ్డీరేట్లను అధిక స్థాయిల్లోనే ఉంచుతుంది. వడ్డీరేట్లను పెంచడం తప్ప తగ్గించదు. ఇక డోవిష్ పాలసీలో జీడీపీ వృద్ధికి పెద్దపీట వేస్తుంది. మార్కెట్‌లో ద్రవ్య సరఫరా పెరిగేలా, రుణ లభ్యతను పెంచేలా వడ్డీరేట్లను తగ్గిస్తూ ఉంటుంది. కాగా, తదుపరి ద్రవ్యసమీక్ష డిసెంబర్ 4–6.

## 6.5 శాతం వద్దే రెపోరేటు

రెపోరేటును ఈసారి ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే ఉంచుతూ ఆర్బీఐ నిర్ణయం తీసుకున్నది. ఆరుగురు సభ్యులున్న ఎంపీసీలో ఐదుగురు దీన్ని సమర్థించారు. ఇది 10వసారి కావడం గమనార్హం. గత ఏడాది ఫిబ్రవరిలో 6.25 శాతం నుంచి 6.5 శాతానికి మార్చింది. ఆ తర్వాతి నుంచి ఇది అక్కడే ఉన్నది. దీంతో ఆటో, గృహ, కార్పొరేట్, వ్యక్తిగత, ఇతరత్రా రుణాలపై వడ్డీరేట్లూ తగ్గడం లేదు. రెపోరేటు ఆధారంగానే బ్యాంకులు తమ రుణాలపై వడ్డీరేట్లను సవరిస్తాయి.దీంతో ఆర్బీఐ ఆ రేటును తగ్గిస్తే ఆయా రుణాలపై వడ్డీరేట్లూ తగ్గేందుకు ఆస్కారం ఉంటుంది. కరోనాతో పడకేసిన దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించిన ఆర్బీఐ.. ఆ తర్వాత విజృంభించిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెంచింది. అయితే రాబోయే రోజుల్లో ఆహార ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుందన్న ఆశలు, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలు ద్రవ్య విధానం మారేందుకు దోహదం చేశాయి.

## ఎన్‌బీఎఫ్‌సీలకు హెచ్చరిక



కొన్ని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లోని ప్రమోటర్లు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని, మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ సందర్భంగా హెచ్చరించారు. తమ సంస్థలను వేగంగా విస్తరించాలని, అభివృద్ధిపర్చాలని తప్పుడు దారుల్లో వెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేయడం వల్ల రిస్క్ పెరుగుతుందని సూచించారు.

## రేట్ల తగ్గింపుపై ఇప్పుడే మాట్లాడలేం: దాస్

అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ద్రవ్యోల్బణాన్ని ఎగదోసేలా ఉన్నాయని, కాబట్టి రాబోయే ద్రవ్యసమీక్షల్లో తప్పకుండా కీలక వడ్డీరేట్లు తగ్గుతాయని ఇప్పుడే చెప్పలేని పరిస్థితి అని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. సుదీర్ఘకాలంపాటు కఠిన ద్రవ్యవిధానాన్ని అవలంభించిన ఆర్బీఐ.. తాజా ద్వైమాసిక ద్రవ్యసమీక్షలో దాన్ని వీడుతున్నట్టు ప్రకటించింది.వడ్డీరేట్లపై నిర్ణయంలో ఇకపై 'న్యూట్రల్' పాలసీని అనుసరిస్తామని స్పష్టం చేసింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న ఊహాగానాలు, అంచనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే దాస్ పైవిధంగా స్పందించారు. పరిస్థితులనుబట్టి వడ్డీరేట్ల యథాతథ స్థితి, తగ్గింపులపై నిర్ణయాలుంటాయని తేల్చిచెప్పారు.అయితే ద్రవ్యోల్బణంపై పోరులో ఇప్పటిదాకా ఆర్బీఐ వైఖరి ఏనుగులా సాగిందని, ఇక నుంచి గుర్రం మాదిరి దూకుడుగా ఉంటుందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదిలావుంటే అధిక వడ్డీరేట్లతో వృద్ధిరేటుకు వచ్చే ముప్పేమీ లేదని దాస్ అన్నారు. గత ఏడాదిన్నర కాలంగా దేశ ఆర్థిక వ్యవస్థలో కార్యకలాపాలు బాగానే సాగుతున్నాయని గుర్తుచేశారు. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్–మార్చిలో అంచనాలను మించి వృద్ధిరేటు నమోదవుతుందన్న ఆశాభావాన్ని కనబర్చారు.డిజిటల్ లావాదేవీలకు కిక్కుయూపీఐ లైట్ వ్యాలెట్, యూపీఐ123పే ట్రాన్జాక్షన్స్ పరిమితి పెంపుఆర్టీజీఎస్, నెఫ్ట్ సిస్టమ్స్‌ల్లో కొత్త ఫీచర్‌దేశంలో డిజిటల్ చెల్లింపులను వీలైనంత ఎక్కువగా పెంచాలని చూస్తున్న ఆర్బీఐ.. తాజా ద్రవ్యసమీక్షలో ఆ మేరకు మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకున్నది. ఇందులో భాగంగానే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లైట్ వ్యాలెట్‌కున్న పరిమితిని రూ.5,000కు పెంచింది. ప్రస్తుతం ఇది రూ.2,000గానే ఉన్నది. అలాగే ఒక్కో లావాదేవీకున్న పరిమితిని కూడా రూ.1,000కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పుడిది రూ.500లు మాత్రమే.ఇక యూపీఐ123పేలోనూ ఒక్కో లావాదేవీ పరిమితిని ప్రస్తుతమున్న రూ.5,000ల నుంచి రూ.10,000 పెంచుతున్నట్టు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలియజేశారు. స్మార్ట్‌ఫోన్లను వినియోగించని ఫీచర్ ఫోన్ యూజర్ల కోసం 2022 మార్చిలో యూపీఐ123ని అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడీ సౌకర్యం 12 భాషల్లో అందుబాటులో ఉన్నది. ఇదిలావుంటే రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ సిస్టమ్ (ఆర్టీజీఎస్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్) సిస్టమ్స్‌ల్లో బెనిఫీషియరీ అకౌంట్ పేరు కనిపించే వెసులుబాటును తెస్తున్నట్టు దాస్ వెల్లడించారు. వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న విజ్ఞప్తుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈసారి వడ్డీరేట్లను తగ్గిస్తే ఈ పండుగ సీజన్‌లో హౌజింగ్ డిమాండ్ పుంజుకొనేది. అటు రియల్ ఎస్టేట్ రంగంలో, ఇటు యావత్తు ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటును పరుగులు పెట్టించే ఓ మంచి అవకాశాన్ని ఆర్బీఐ చేజార్చుకున్నది.

**–బొమన్ ఇరానీ, క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు**

వృద్ధిరేటు పెరుగుదలను, ద్రవ్యోల్బణం తగ్గుదలను ఆర్బీఐ పాలసీ నిర్ణయాలు ప్రతిబింబిస్తున్నాయి. ద్రవ్య విధాన వైఖరిని ఆర్బీఐ 'న్యూట్రల్'కు మార్చడం వల్ల రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు తగ్గేందుకున్న అవకాశాలు పెరిగాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com